RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 29 సెప్టెంబర్ 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:104

# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం

**అసోం దినపత్రిక 'ప్రతిదిన్' మీడియా నెట్‌వర్క్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన 'ది కాంక్లేవ్ 2026' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

ఓటర్ల జాబితా సవరణ SIR ప్రక్రియలో అర్హులైన ఓటర్ల హక్కులు పరిరక్షించబడేలా చూడాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరు పరిపాలించాలన్నది ప్రజలే నిర్ణయిస్తారని, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని అన్నారు.

దేశంలో జనాభా పెరుగుతున్న సమయంలో ఓటర్ల సంఖ్యలో తగ్గుదల ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు, అర్హతల నిర్ధారణ వంటి ప్రక్రియలు స్పష్టంగా, ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలన్నారు. ఓటు హక్కు విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా చర్యలు ఉండాలని పేర్కొన్నారు.

అసోం దినపత్రిక 'ప్రతిదిన్' మీడియా నెట్‌వర్క్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన 'ది కాంక్లేవ్ 2026' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. »Indiaµs Next Chapterµ అంశంపై జరిగిన చర్చలో దేశ భవిష్యత్ దిశ, విద్య, నైపుణ్యాభివృద్ధి, తెలంగాణ అభివృద్ధి ప్రణాళికలు, మెట్రో రైలు విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన SIR తదితర అంశాలపై ముఖ్యమంత్రి విస్తృతంగా మాట్లాడారు.

దేశ అభివృద్ధిలో అన్ని రాష్ట్రాలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఒక రాష్ట్రంలో ఉన్న సామర్థ్యాన్ని అక్కడి స్థానిక వనరులు, మానవ వనరులతోనే అభివృద్ధి చేసే విధంగా కేంద్రం



ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టులకు కేంద్రం నుంచి తగిన మద్దతు లభిస్తే రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారులు వంటి కేంద్రం వద్ద సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టుల విషయాన్ని ప్రస్తావించారు.

నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని ప్రస్తావిస్తూ, జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు భవిష్యత్తులో రాజకీయంగా నష్టం కలగకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. 1976లో నియోజకవర్గాల సంఖ్యను స్థిరీకరించిన నిర్ణయం, ఆ తర్వాత జరిగిన పరిణామాలను ప్రస్తావించారు. జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే పరిస్థితి రాకూడదని అన్నారు.దేశ రాజకీయాల్లో సంఖ్యాబలం కీలకమని, లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గితే జాతీయ విధానాల రూపకల్పనలో దక్షిణాది రాష్ట్రాల వాదన బలహీనపడుతుందని విశ్లేషించారు.

తెలంగాణను.. విద్య, నైపుణ్యాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల ఆధారంగా అభివృద్ధి చేసి, దేశ ప్రగతిలో రాష్ట్రాన్ని కీలక భాగస్వామిగా నిలపాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. యువతకు విద్యతో పాటు అవసరమైన నైపుణ్యాలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం, నర్సరీ విద్య వంటి అంశాలపై ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని విద్యా రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. ప్రాంతీయ భాషతో పాటు ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించేలా విద్యా విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యతో పాటు భాష, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని, 12వ తరగతి తర్వాత విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు.

# భూసమస్య పరిష్కారానికి రీసర్వే ఏకైక మార్గం

**ప్రతి జిల్లాలో70 రెవెన్యూ గ్రామాలతో తొలి దశ సర్వే**
**నక్షాలు లేని మరో 413 గ్రామాల్లోనూ సమగ్ర భూసర్వే**
**దశాబ్దాల భూ సమస్యలకు**
**శాశ్వత పరిష్కారమే భూ భారతి లక్ష్యం**
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

వనపర్తి / హైదరాబాద్:– రాష్ట్రంలో భూసమస్యల శాశ్వత పరిష్కారానికి భూసర్వే ఏకైక పరిష్కారమార్గమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి మార్గనిర్దేశం ప్రకారం భూసమస్యలకు సంబంధించి దీర్ఘకాలిక సమస్యల్లో కొన్నింటిని ఇప్పటికే పరిష్కరించడం జరిగిందని త్వరలో మరికొన్నింటికి పరిష్కారం చూపిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా నాలుగు గోడల మధ్య ఆలోచన చేయకుండా ప్రజల కోణంలో ఆలోచన చేసి సమస్యను పరిష్కరిస్తున్నామని అన్నారు.

భూ భారతి చట్టంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి భూ పార్శిల్‌కు ప్రత్యేక గుర్తింపు, జియో కోఆర్డినేట్స్‌తో కూడిన మ్యాప్, ఎల్‌పీఎం నంబర్ అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి గారు వివరించారు



మిగతా 2 లో

# బీసీ సంక్షేమానికి ప్రాధాన్యం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**రూ. 60 కోట్లతో 50 వేల మందికి కాటమయ్య రక్షణ కవచాలు**
**రూ. 450 కోట్లతో 1.30 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు జమ**
**నవంబర్ నుంచి 'రాజీవ్ యువ వికాసం' ప్రారంభం**
**ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తుల గడువు అక్టోబర్ 15 వరకు పెంపు**

రాష్ట్రంలో బీసీ సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం ప్రజాభవన్‌లో బీసీ సంక్షేమ శాఖపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బాలామాయదేవి, ఎంజేపీ సెక్రటరీ సైదులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్, పద్మ, ఇందిరా, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం మాట్లాడుతూ.. ప్రీ–మెట్రిక్, పోస్ట్–మెట్రిక్ స్కాలర్‌షిప్ నిధులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లోకే (ఐడీ పద్ధతి ద్వారా) జమ చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఈ నూతన విధానం ద్వారా ఇప్పటివరకు 1,30,000 మంది విద్యార్థులకు ?450 కోట్ల నిధులను నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అలాగే హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలను సైతం ఏ నెలకు ఆ నెల ఖచ్చితంగా విద్యార్థుల ఖాతాల్లోనే జమ చేయాలని అధికారులను ఆదేశించారు.



మిగతా3 లో

# హైదరాబాద్ బీఆర్కే భవన్ ఎదుట నిరసన పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి



హైదరాబాద్‌దేశంలో పౌరుల ఓటు హక్కును కాలరాస్తూ 'ఓట్ల చోరీ' జరుగుతోందని మా నేత రాహుల్ గాంధీ చేసిన హెచ్చరికలు నేడు అక్షరాలా నిజమని తేలాయని ఉప ముఖ్యమంత్రి భత్తి విక్రమార్క అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో లక్షలాది ఓట్లను అక్రమంగా తొలగించిన తీరును స్వయంగా ఎన్నికల కమిషనర్లే అంగీకరించడం దేశ ప్రజాస్వామ్యానికే పెను ముప్పని అన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు, టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ బీఆర్కే భవన్ ఎదుట నిరసన చేపట్టడం జరిగిందని అయన అన్నారు.

తరువాత పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ ,మహమ్మద్ అజారుద్దీన్ , ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఎన్నికల కమిషనర్కు వినతిపత్రం అందజేశామని అన్నారు.

ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువైన ఓటు హక్కును కాపాడుకోవడానికి రాజ్యాంగాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ విభేదాలు పక్కనపెట్టి కలిసిరావాలి. ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించే వరకు కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని భట్టి అన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

వార్తా 2 లో

# తెలంగాణ ముద్దుబిడ్డ ఈషా సింగ్ కు వెండి పతకం





జపాన్‌లో జరుగుతున్న 2026 ఆసియా క్రీడల్లో మహిళల 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో భారత స్టార్ షూటర్, తెలంగాణ ముద్దుబిడ్డ హైదరాబాద్ నగరానికి చెందిన ఈషా సింగ్ వెండి పతకం సాధించడం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

ఐదుసార్లు షూట్‌ఆఫ్స్‌లో ఒత్తిడిని ధైర్యంగా ఎదుర్కొని, స్వల్ప తేడాతో బంగారు పతకాన్ని కోల్పోయినా ఆమె ప్రదర్శన అద్భుతమని ప్రశంసించారు. ఈషా సింగ్ పోరాట స్ఫూర్తి క్రీడాలోకానికి ఆదర్శమని పేర్కొన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపై మరెన్నో గొప్ప విజయాలు అందుకొని దేశ ప్రతిష్ఠను, తెలంగాణ ఖ్యాతిని చాటాలని ఆకాంక్షించారు.

ప్రజాబలం

29 సెప్టెంబర్ 2026 మంగళవారం

# విద్యాసంస్థల్లో రాజకీయ కాలుష్యం

“విద్య ప్రాథమిక లక్ష్యం విజ్ఞానాన్ని అందించడం మాత్రమే కాదు; జీవితంలో ఎదురయ్యే సవాళ్లను, ఒత్తిళ్లను స్థిరచిత్తంతో ఎదుర్కొనే మానసిక దృఢత్వాన్ని, శీల నిర్మాణాన్ని పెంపొందించడం.స్వామి వివేకానంద చెప్పిన మాటలు విద్యా వ్యవస్థకు మూల స్తంభం లాంటివి. అయితే భారతీయ విద్యావ్యవస్థ నేడు ఒక విచిత్రమైన, విచారకరమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఒకవైపు అంతర్జాతీయ వేదికలపై భారతీయ మేధోసంపత్తి, ఐఐటీ , ఐఐఎమ్ గ్రాడ్యుయేట్లు ప్రపంచ మార్కెట్ ను శాసిస్తుంటే.. మరోవైపు అవే దేశీయ విద్యా సంస్థలు రాజకీయ స్వార్థానికి, మానసిక సున్నితత్వానికి , సిద్ధాంతపరమైన కుట్రలకు బలైపోతున్నాయి. విద్యాలయాలు అంటే కేవలం జ్ఞానాన్ని పంచే దేవాలయాలు మాత్రమే కాదు, విద్యార్థి భవిష్యత్తుకు అవసరమైన క్రమశిక్షణను నూరిపోసే కేంద్రాలు. కానీ, దురదృష్టవశాత్తు నేడు ప్రతి చిన్న చేదు అనుభవాన్ని, తప్పు చేసినప్పుడు పట్టుబడిన క్షణాన్ని ‘కులం’ కోణంలోనో, వ్యవస్థీకృత వేధింపుల రూపంలోనో రంగు పూసి రాజకీయ రొంపిలోకి లాగడం సర్వసాధారణమైపోయింది. ఐఐటీ బాంబేలో ఇటీవల చోటుచేసుకున్న ఒక విషాదకర సంఘటన ఈ రుగ్మతకు అద్దం పడుతోంది.దేశంలోనే అత్యున్నత సాంకేతిక విద్యాసంస్థగా, జేఈఈ అడ్వాన్స్డ్ రాసే ప్రతి ప్రతిభావంతుడైన విద్యార్థి మొదటి కలగా భావించే ఐఐటీ బాంబే లో ఇటీవల సాహిల్ అనే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడడంగ్రాభ్రాంతిని కలిగించింది. అయితే, ఈ ఆత్మహత్య వెనుక ఉన్న ప్రాథమిక కారణాలను నిష్పాక్షికంగా విశ్లేషిస్తే అసలు నిజం బయటపడుతుంది. పరీక్షా హాలులో మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ ఇన్విజిలేటర్‌కు దొరికిపోవడంతో, దానికి భయపడి , ఆ క్షణంలో వచ్చిన తీవ్ర ఒత్తిడిని, అవమానాన్ని తట్టుకోలేక ఆ విద్యార్థి ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నాడు. నిబంధనల ప్రకారం మొబైల్ స్వాధీనం చేసుకుని ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేయడం మినహా ఇన్విజిలేటర్ చేసింది ఏమీ లేదు. విధి నిర్వహణలో భాగమైన ఒక సాధారణ క్రమశిక్షణా చర్యను తప్పుగా అర్థం చేసుకుని విద్యార్థి తీసుకున్న తొందరపాటు నిర్ణయం విచారకరమే అయినప్పటికీ, దానికి ఇన్విజిలేటర్‌ను , సంస్థను బాధ్యులను చేయడం ఎంతమాత్రం సమర్థనీయం కాదు. కానీ, దురదృష్టవశాత్తు ఇక్కడే మన రాజకీయ రాబందులు రంగ ప్రవేశం చేశాయి. సదరు విద్యార్థి దళిత నేపథ్యం కలిగినవాడు కావడమే ఆలస్యంగా, దాన్ని ఆసరాగా చేసుకుని తప్పు చేసిన విద్యార్థిని వెనుకేసుకురావడం మాత్రమే కాకుండా.. నేరుగా కుల రాజకీయాన్ని తోడేశారు. తప్పును దిద్దాల్సిన చోట విక్టిమ్ కార్డ్ ఉపయోగిస్తూ, నిబంధనల ప్రకారం వ్యవహరించిన ఇన్విజిలేటర్లు, ప్రొఫెసర్లపై ఏకంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ వేధింపుల కేసులు నమోదు చేసేంతవరకు వ్యవహారాన్ని దిగజార్చారు. తప్పు చేసినప్పుడు పట్టుబడటాన్ని ఒక సాధారణ క్రమశిక్షణా అంశంగా చూడకుండా, దానికి కులాన్ని రుద్ది రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం విద్యా వ్యవస్థకే అతిపెద్ద విపత్తుగా మారింది. ఒకప్పుడు పాఠశాలల్లో ఉపాధ్యాయుల చేతుల్లో చింతబరికెలు, బెత్తాలు కనిపించేవి. అవి విద్యార్థులపై కక్ష సాధించడానికో, శారీరకంగా హింసించడానికో ఉపయోగించినవి కావు; కేవలం వారి భవిష్యత్తును దిద్ది తీర్చడానికి, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా నిలబెట్టడానికి వేసిన క్రమశిక్షణా అడుగులు. నాడు ఉపాధ్యాయుల చేతిలో దెబ్బలు తిన్న ఏ ఒక్కరూ ఈనాడు దాన్ని వేధింపులుగానో, ఆత్మాభిమానానికి జరిగిన భంగంగానో భావించరు. ఆ రోజు నా మాస్టారు నన్ను సరిదిద్దకపోయి ఉంటే, నాలుగు దెబ్బలు వేసి దారిలో పెట్టకపోయి ఉంటే నేను ఈ రోజు ఈ ఉన్నత స్థాయిలో ఉండేవాడిని కాదు అని నేటి సమాజంలో ఉన్నత పదవుల్లో ఉన్నవారు సగర్వంగా చెప్పుకోవడమే ఆనాటి విద్యావిధానం సాధించిన విజయానికి సాక్ష్యం. కానీ, నేడు పాఠశాలల్లో ఆనాటి విద్యా వాతావరణం పూర్తిగా రూపుమాసిపోయింది. ఉపాధ్యాయుడి చేతిలో బెత్తం ఉండటం దేవుడెరుగు, కనీసం చేతిలో ఉన్న చాక్‌పీస్‌ను కూడా గట్టిగా విసిరి కొట్టలేని, హెచ్చరించలేని పరిస్థితులు నెలకొన్నాయి. పిల్లాడిని కొట్టకూడదు, తిట్టకూడదు, చివరికి గట్టిగా అరవకూడదు అంటూ కార్పొరేట్ సంస్కృతి తెచ్చిన కఠినమైన నిబంధనలు ఉపాధ్యాయుల చేతులను, నోళ్లను కట్టేశాయి. టీచర్ తరగతి గదిలో విద్యార్థిని చిన్నగా మందలించినా సరే, మరుసటి రోజే తల్లిదండ్రులు బడిపైకి దండయాత్రకు వస్తూ రచ్చ చేస్తున్నారు. యూనివర్సిటీల్లో చోటుచేసుకునే ప్రతీ విచారకర సంఘటనను, విద్యార్థుల వ్యక్తిగత మానసిక ఒత్తిళ్లను , నైతిక లోపాలను విస్మరించి, దాని వెనుక కుల వివక్ష ఉందనే నెరేటివ్‌ను రుద్దడం నేడు రాజకీయ పక్షాలకు ఒక లాభదాయకమైన ట్రెండ్‌గా మారింది. గతంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నప్పుడు జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష నేతలు వచ్చి చేసిన రాజకీయ రచ్చ, ఆ తదనంతర పరిణామాలు దేశంలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను ఏ రీతిలో అస్థిరపరిచాయో మనమందరం చూశాం. ఈ రాజకీయ జోక్యం వల్ల విద్యాలయాల అంతర్గత వాతావరణం, విద్యా ప్రమాణాలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. మన దేశానికి చెందిన అత్యున్నత విద్యా సంస్థలపై నిరంతరం ఇటువంటి రాజకీయ బురదజల్లే ప్రచారాలు సాగడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో భారతీయ విద్యా ప్రమాణాల పట్ల ప్రతికూల సంకేతాలు వెళ్తున్నాయి. గ్లోబల్ ర్యాంకింగ్స్‌లో మన సంస్థలు పోటీపడుతున్న తరుణంలో, క్యాంపస్‌ల నిరంతర రాజకీయ అశాంతి వల్ల విదేశీ పరిశోధనలు, పెట్టుబడులు, అంతర్జాతీయ విద్యార్థుల ఆగమనం దెబ్బతింటాయి. రాజకీయ నేతలు తమ స్వల్పకాలిక ఓటు బ్యాంక్ ప్రయోజనాల కోసం స్వతంత్ర విద్యావ్యవస్థలను బలిపశువులను చేయడం తక్షణమే ఆపకపోతే, దేశీయ మేధో రంగానికి పూడ్చలేని నష్టం వాటిల్లుతుంది. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా ? సిలికాన్ వ్యాలీ నుంచి గ్లోబల్ హెల్త్‌కేర్ నెట్‌వర్క్‌ల వరకు ? ఉన్నత స్థానాల్లో ఉన్న భారతీయులు ఇదే భారతీయ విద్యా వ్యవస్థలో చదువుకుని పైకి వచ్చినవారే! మన విద్యావ్యవస్థలో ఎన్నో ప్లస్ పాయింట్లు ఉన్నాయి. అయితే, కాలానికి తగినట్లుగా విద్యార్థులకు కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా జీవితంలో ఎదురయ్యే క్లిష్ట పరిస్థితులను, పరాజయాలను, విమర్శలను ఎదుర్కొనే రెసిలియెన్స్, మానసిక పరిణతిని నేర్పేలా విద్యావిధానం మారాలి. అంతేకాకుండా, రాజకీయ నాయకులు తమ ఓటు బ్యాంకు ప్రయోజనాల కోసం విద్యాసంస్థలను వాడుకోవడం తక్షణమే ఆపాలి. రాజకీయ నాయకులు ఈ దేశానికి అంతగా ఏం మేలు చేశారో తెలియదు కానీ, క్యాంపస్‌లలో కుల, మత, సిద్ధాంత విషబీజాలు నాటి పూడ్చలేనంత నష్టం మాత్రం చేస్తున్నారు. మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే బడులను, కళాశాలలను, ఐఐటీలను ఆ రాజకీయ కాలుష్యం నుంచి విముక్తి చేస్తే చాలు.. మన విద్యావ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన మానవ వనరులను తయారు చేసి దేశానికి అంతకంటే గొప్ప సేవ చేస్తుంది!

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**ముషీరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**ఇందిరా మహిళా శక్తి ద్వారా నిర్వహించే స్ట్రీట్ వెండర్స్ కి సంబంధించిన ఎగ్స్ షాప్ ప్రారంభించారు

మహిళా సంఘాలకు 1.20 కోట్ల రూపాయల సున్నా వడ్డీ రుణాలు చెక్కు అందించారు

విద్యార్థులకు స్కూల్ యూనిఫారం అందించారు

ముషీరాబాద్ లోని బాగ్ లింగంపల్లి వార్డ్ 163 వద్ద 1.5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వాటెణ డ్రెయిన్ సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు

కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, జిహెచ్ఎంసీ మున్సిపల్ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ,ఇతర ముఖ్య నేతలు అధికారులు

మంత్రి పొన్నం ప్రభాకర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ క్యాంటీన్లను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోంది.

హైదరాబాద్ నగరంలో ప్రతిరోజూ కష్టపడి పనిచేసుకుంటూ జీవనం సాగించే పేద, సామాన్య ప్రజలకు కేవలం రూ.5కే నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నాం.

మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం మహిళలకు ఆర్థిక వృద్ధి సాధించడానికి వారి చేత ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ఏర్పాటు చేస్తుంది

ప్రభుత్వం తరఫున అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ శాశ్వత నిర్మాణాలతో, అన్ని సౌకర్యాలతో క్యాంటీన్లను అభివృద్ధి చేస్తున్నాం.

ఈరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రం సమీపంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించడం సంతోషంగా ఉంది.

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నదే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం.

గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోని మహిళలు కూడా పెద్ద సంఖ్యలో స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరాలని కోరుతున్నాను.

ప్రభుత్వం మహిళా సంఘాలకు గతంలో రూ.5 లక్షల వరకు అందించిన వడ్డీలేని రుణ పరిమితిని రూ.10 లక్షల వరకు పెంచింది.

గత మూడు సంవత్సరాలుగా వడ్డీలేని రుణాలపై వడ్డీని కూడా ప్రభుత్వమే చెల్లిస్తోంది.

మహిళా సంఘాల ద్వారా ఇందిరమ్మ క్యాంటీన్లు నిర్వహించడంతో పాటు, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు, ఇతర ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాం.

గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులను కూడా అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటికే 600 బస్సులకు మహిళలను యజమానులను చేసింది

పట్టణ ప్రాంతాల్లోనూ మహిళా సంఘాలకు ఈ అవకాశాలను విస్తరించాలనే ఆలోచన ఉంది.

హైదరాబాద్ నగరంలోని మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పించేందుకు అర్హత ఉన్న సంఘాలను గుర్తించి, 100 శాతం రీపేమెంట్ సామర్థ్యం ఉన్న మహిళా సంఘాలకు అవకాశం కల్పించే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ గారిని కోరుతున్నాను.

అదేవిధంగా బీసీ, మైనారిటీ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కుట్టు మిషన్లను అందించే కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపడుతోంది.

ప్రతి నియోజకవర్గంలో మహిళలకు కుట్టు మిషన్లతో పాటు అవసరమైన శిక్షణ అందించేలా చర్యలు తీసుకుంటున్నాం.

మంచి సాంకేతికత కలిగిన నాణ్యమైన కుట్టు మిషన్లను అందించేలా నిర్ణయం తీసుకున్నాం.

అర్హత ఉన్న మహిళలు సెప్టెంబర్ 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నాను.

మహిళలు కేవలం కుటుంబానికి పరిమితం కాకుండా ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగాలి.

కుటుంబాన్ని ఆర్థికంగా నడిపించే శక్తి, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం మహిళలకు రావాలి.



మహిళల ఆర్థిక సాధికారతే కుటుంబ సాధికారతకు, తద్వారా సమాజ అభివృద్ధికి పునాది. అందుకే మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడంతో పాటు వారికి వడ్డీలేని రుణాలు, ఉపాధి అవకాశాలు, శిక్షణ, కుట్టు మిషన్లు, క్యాంటీన్లు, బస్సులు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోంది.తెలంగాణలోని ప్రతి అక్కచెల్లెమ్మ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని, స్వయం సమృద్ధి సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# భూసమస్య పరిష్కారానికి రీసర్వే ఏకైక మార్గం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మొదటి పేజీ తరువాయి

వనపర్తిలో సోమవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ , హౌసింగ్ అంశాలపై సమీక్ష అనంతరం మంత్రి పొంగులేటి తన సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు.

రాష్ట్రంలో ధరణి చట్టం వలన ప్రజలకు కలిగిన అసౌర్యాలు,అవస్థలను రూపుమాపుతూ భూభారతి పోర్టల్ లో పేర్కొన్నవిధంగా భూధార్ కార్డులను అందించడమే ధ్యేయంగా ఈ ప్రజా ప్రభుత్వం సర్వే కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు.

భూ భారతి కింద 70 రెవెన్యూ గ్రామాలను తొలి దశలో సర్వేకు ఎంపిక చేయగా, రాష్ట్రంలో నక్షాలు అందుబాటులో లేని సుమారు 413 రెవెన్యూ గ్రామాలను కూడా దశలవారీగా సర్వే చేసే కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు.

భూ సర్వేను వేగవంతం చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరికరాలను ప్రభుత్వం పెద్ద ఎత్తునసమకూర్చిందని మంత్రి తెలిపారు. తొలి దశలో కొనుగోలు చేసిన రోవర్లతో పాటు రెండో దశలోనూ అదనపు రోవర్లను సమకూర్చి, జిల్లాల వారీగా అవసరానికి అనుగుణంగా అందిస్తున్నామని చెప్పారు.

అలాగే వేలాది మంది సర్వేయర్లకు లైసెన్సులు మంజూరు చేసి క్షేత్రస్థాయిలో సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. సర్వేయర్లు ఎలాంటి రాజకీయ ప్రచారాన్ని పట్టించుకోకుండా ప్రభుత్వ కార్యక్రమంలో భాగస్వాములై రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూర్చాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

దశాబ్దాలుగా సాగులో ఉన్నప్పటికీ సరైన టైటిల్ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాల సమస్యలను కూడా గుర్తించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

సాదాబైనామాలు, భూ హద్దుల వివాదాలు, పాత రికార్డుల్లోని లోపాలు, అబాది ఆస్తుల వివరాలు వంటి గ్రామీణ ప్రాంత సమస్యలకు సమగ్ర సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం చూపవచ్చన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రికార్డులు, మ్యాపులను ఆధునీకరించడం భూ భారతి లక్ష్యమన్నారు.

గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, నివాస ప్రాంతాలు, అబాది ఆస్తులపై గతంలో విస్తీర్ణానికి సంబంధించిన స్పష్టమైన మ్యాపింగ్ లేకపోయిన సందర్భాలు ఉన్నాయని మంత్రి చెప్పారు. ఇకపై సర్వే ద్వారా ఆ ఆస్తి ఎన్ని గజాల్లో ఉంది, దాని హద్దులు ఎక్కడున్నాయి అనే వివరాలను మ్యాప్‌తో సహా రికార్డుల్లో పొందుపరుస్తామని తెలిపారు. భూ భారతి చట్టం అబాది, వ్యవసాయేతర భూములకు ప్రత్యేక రికార్డులు నిర్వహించడం, వాటి మూలలను జియో-కోఆర్డినేట్లతో మ్యాప్ చేయడం కోసం నిబంధనలు కలిగి ఉందని వివరించారు.

ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయాలకు తావులేదు

భూ సమస్యల పరిష్కారంతో పాటు పేదల సొంతింటి కలను సాకారం చేయడంలోనూ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి తెలిపారు. తొలి విడతలో మంజూరైన 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లలో ఇప్పటికే రెండు లక్షలకు పైగా ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్లను కూడా లక్ష్యబద్ధంగా పూర్తి చేస్తామని చెప్పారు. రెండో విడతలో నిర్మాణం ప్రారంభించే ఇళ్లలో గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పేదల ఇళ్లకు కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. “ఊరు గుడిసె లేని రాష్ట్రం” చేయాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

రెండో విడతలో అవకాశం రాని అర్హులైన పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆర్థిక పరిస్థితులు ఎన్ని సవాళ్లు ఎదురైనా మూడో విడత, నాలుగో విడతల ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

# జగ్గన్నపేటలో సౌర విద్యుత్ ప్లాంట్ల ప్రారంభించిన మంత్రి సీతక్క



ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో ప్రధానమంత్రి సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకం కింద రెండు గృహాలపై ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ ప్లాంట్లను రాష్ట్ర మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు.ఒక్కో గృహంపై 2 కిలోవాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ ప్లాంట్లను ప్రారంభించిన అనంతరం మంత్రి సీతక్క లబ్ధిదారులతో మాట్లాడారు.అనంతరం ఉపాధి హామీ పథకం 2026-27 నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన శ్రీ సీతారాముల గ్రామ సమాఖ్య భవనాన్ని మంత్రి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు ప్రజలకు మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోందని అధికారులు తెలిపారు.

## చంద్రబాబు మహిళలకు ఇచ్చిన 1500 హామీ ఏమైంది

రంప చోడవరం ఎన్నికల సమయంలో మహిళల ఓట్ల కోసం చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలలో కీలకమైన ఆడబిడ్డ నిధి పథకం అటకెక్కింది. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు ?1500, ఏడాదికి ?18,000 ఇస్తామని గొప్పగా ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచినా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.ఎన్నికల ముందు ప్రతి ఇంటికి తిరిగి ?1500 ఇస్తామని నమ్మించిన చంద్రబాబు, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక మాట మార్చారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ




కేంద్ర ఎన్నికల కమిషనర్ ఏకపక్ష విధానాలపై కందుకూరులో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ.

ఏఐసీసీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో ఓటర్ల జాబితా సవరణ పేరిట కాంగ్రెస్ పార్టీ అనుకూల ఓట్లను తొలగిస్తున్న కేంద్ర ఏకపక్ష విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సామ నర్సింహారెడ్డి గార్డెన్స్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ఈ నిరసన ర్యాలీకి ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ కోఆర్డినేటర్ సచిన్ సావంత్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ నిరసన కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జీ కిచెన్నగారి లక్ష్మారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ భీమ్ భరత్, కాంగ్రెస్ మీడియా కమిటీ మాజీ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణ రెడ్డి, ఎల్బీ నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాంమోహన్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, నాయకులు రాచమల్ల సిద్దేశ్వర్, తీగల అనిత హరినాథ్ రెడ్డి, శేఖర్ గౌడ్, ఏనుగు జంగా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పలువురు మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మాజీ కార్పొరేటర్లు మరియు యూత్ కాంగ్రెస్, చీూఖ×, మహిళా కాంగ్రెస్ కమిటి సభ్యులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత సృజనాత్మకతకు బతుకమ్మ ఛాలెంజ్ వేదిక.. ఇన్ఫ్లుయెన్సర్లకు ప్రత్యేక పిలుపు

**యువ ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యం.. ప్రభుత్వ పథకాలు, తెలంగాణ సంస్కృతిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఇన్ఫ్లుయెన్సర్లదే కీలక పాత్ర**

హైదరాబాద్:బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్--2026లో భాగంగా ఇన్ఫ్లుయెన్సర్ల సమావేశం సోమవారం ఎఫ్‌డీసీ కార్యాలయంలో విజయవంతంగా జరిగింది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) చైర్మన్ దిల్ రాజు, ఎఫ్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. ముకుంద రెడ్డి, ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ కొండా రాజు ఆధ్వర్యంలో, ఇన్ఫ్లుయెన్సర్ జీలా అనిల్ సమన్వయంతో ఈ సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ లక్ష్యాలు, పోటీ విధివిధానాలు, వివిధ విభాగాలు, పాల్గొనే విధానం తదితర అంశాలను ఇన్ఫ్లుయెన్సర్లకు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం యువ కళాకారులు, కంటెంట్ క్రియేటర్లు, ఫిల్మ్ మేకర్లను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఇన్ఫ్లుయెన్సర్లు విస్తృతంగా భాగస్వాములు కావాలని సూచించారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, బతుకమ్మ పండుగ విశిష్టతతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా పాలనకు సంబంధించిన సమాచారాన్ని సృజనాత్మక డిజిటల్ కంటెంట్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఇన్ఫ్లుయెన్సర్లు కీలక పాత్ర పోషించగలరని సమావేశంలో పేర్కొన్నారు.

ఇన్ఫ్లుయెన్సర్ల విభాగంలో తెలంగాణ ప్రభుత్వ పథకాలు, ప్రజా పాలనపై రీల్స్, డిజిటల్ స్టోరీటెల్లింగ్ ద్వారా కంటెంట్ రూపొందించేందుకు అవకాశం కల్పించారు. యువ ఫిల్మ్ మేకర్లు, ఇన్ఫ్లుయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా. మామిడి హరికృష్ణ, సినీ నటుడు రచ్చ రవి, అనిల్, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల పార్టీ కార్యదర్శిగా కొండా జయరాజు ట్రెజరర్‌గా నీలాల నరసింహారావు నియామకం





**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 28:** కాంగ్రెస్ పార్టీ మండల కమిటీలో రామానగరం గ్రామానికి చెందిన కొండా జయరాజుకు మండల పార్టీ కార్యదర్శిగా, అదే గ్రామానికి చెందిన నీలాల నరసింహారావుకు ట్రెజరర్‌గా నియామకం లభించింది.

అధిష్ఠానం, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వారికి నియామక పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కొండా జయరాజు, నీలాల నరసింహారావు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, దయానంద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరువ చేస్తామని తెలిపారు. ఎలాంటి స్వార్థం లేకుండా పార్టీ కోసం పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

## అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా

## సిఎంఓ అధికారులతో కలెక్టర్, సిపి సమీక్ష







కరీంనగర్ నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో అధికారులు తప్పిదాలకు ఆస్కారం లేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ఈ నెల 30న ముఖ్యమంత్రి కరీంనగర్ జిల్లా పర్యటన నేపథ్యంలో ముఖ్యమంత్రి కార్యాలయ సెక్యూరిటీ అధికారులు, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి హెలిప్యాడ్, నూతన కలెక్టరేట్ భవనం, కలెక్టరేట్ పరిసరాలను తనిఖీ చేశారు. సిపి,సీఎమ్ఓ అధికారులతో పర్యటనకు సంబంధించిన పలు విషయాలను చర్చించారు.అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. వివిధ శాఖల అధికారులు తమ కేటాయించిన విధులను సమన్వయంతో తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించారు.నిర్దిష్ట సమయంలో పనులు పూర్తి చేయాలని,ఎలాంటి తప్పిదాలకు తావు ఇవ్వరాదని తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ముఖ్యంగా రోడ్లు భవనాలు, అటవీ శాఖ, ఎలక్ట్రిసిటీ, ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అన్నారు.వారికి కేటాయించిన విధులను పూర్తి చేసి సర్టిఫై చేయాలని ఆదేశించారు. సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు: పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం:సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ సీఎం పర్యటన నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఉంటుందని తెలిపారు. హెలిపాడ్, సీఎం కాన్వాయ్, గౌరవ వందనం, సెక్యూరిటీ తదితర అంశాలపై పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రికి స్వాగతం మొదలుకొని తిరిగి హెలికాప్టర్ బయలుదేరే వరకు ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అధికారులంతా తమకు కేటాయించిన విధులు నిర్వహించాలని, పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి పర్యటన కోసం విధులు కేటాయించిన రోప్ సిబ్బంది, రూట్ ఆఫీసర్లు ప్రముత్తంగా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అవసరమైన చోట భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు.సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, సీఎంఓ ఇంటలిజెన్స్ సెక్యూరిటీ అధికారులు ఎస్పీ రామచందర్ రావు, డిఎస్పి శ్యామ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమానికి ప్రాధాన్యం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మొదటి పేజీ తరువాయి

**60 కోట్లతో 'కాటమయ్య రక్షణ కవచాలు'**

గీత కార్మికుల సంక్షేమానికి ఉద్దేశించిన 'కాటమయ్య రక్షణ కవచాలు' పథకం కింద ఇప్పటివరకు 50 వేల మందికి కిట్స్ మంజూరు కాగా, ఇప్పటికే 40 వేల కిట్లను అందించినట్లు వివరించారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న మరో 10 వేల మందికి కూడా శిక్షణ పూర్తయ్యాక కాటమయ్య రక్షణ కవచం కిట్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ పథకం కోసం మొత్తం ?60 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

నవంబర్‌లో 'రాజీవ్ యువ వికాసం'

రాష్ట్రంలోని బీసీ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉన్నతి కల్పించే లక్ష్యంతో రూపొందించిన 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని నవంబర్ నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ పథకానికి సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ల సమక్షంలో పారదర్శకంగా పరిశీలించి అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అధికారులను సూచించారు. ఎంజేపీ (మహాత్మా జ్యోతిబా పూలే) గురుకులాల్లో ఉన్న పెండింగ్ బిల్లులను త్వరలోనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. గురుకుల విద్యాలయాలకు స్వంత భవనాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేయగా, ఆ అంశాన్ని పరిశీలిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ఏడాది ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద మొదటి, రెండవ విడతల (ఇన్‌స్టాల్‌మెంట్స్) రూపంలో 180 మంది విద్యార్థులకు ?18 కోట్ల 40 లక్షల నిధులను విడుదల చేశామని చెప్పారు. అర్హులైన విద్యార్థులందరికీ అవకాశం కల్పించేందుకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువును అక్టోబర్ 15 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా, బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి కూడా త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

# రేబిస్ మరణాలను నివారించాలి




రాయచోటి, ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రూపొందించిన ప్రచార సామాగ్రిని సోమవారం పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ తో పాటు చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఎంహెచ్ఓ డాక్టర్ వై. శ్రీనివాసులు, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ గుణశేఖర్ పిళ్లై, ఇతర శాఖల అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 28న ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రేబిస్ అత్యంత ప్రాణాంతకమైన జూనోటిక్ వ్యాధి అని, వ్యాధి నివారణలో అవగాహన, సకాలంలో టీకాలు వేయించుకోవడం అత్యంత కీలకమన్నారు. ఈ ఏడాది "కలిసికట్టుగా... మరింత బలంగా" అనే నినాదంతో రేబిస్‌పై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.కుక్క కాటు వల్లే మానవుల్లో అత్యధిక రేబిస్ కేసులు నమోదవుతున్నాయని, కుక్కలు, పిల్లులు తదితర జంతువులకు కూడా రేబిస్ టీకాలు వేయించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని నియంత్రించవచ్చన్నారు. 2030 నాటికి కుక్కల ద్వారా సంభవించే రేబిస్ మరణాలను నిర్మూలించాలనే "జీరో బై 30" లక్ష్య సాధనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.కుక్క కరిస్తే వెంటనే గాయాన్ని శుభ్రం చేయాలి.కుక్క లేదా ఇతర జంతువు కరిచిన వెంటనే గాయాన్ని ప్రవహించే నీరు, సబ్బుతో కనీసం 10?15 నిమిషాల పాటు శుభ్రంగా కడగాలని సూచించారు. గాయంపై కారం, పసుపు, సున్నం, కాఫీ పొడి, ఆకుల పసర్లు వంటి వాటిని ఉపయోగించరాదన్నారు. వైద్యుల సూచన లేకుండా గాయాన్ని గట్టిగా కట్టడం లేదా కుట్లు వేయడం చేయకూడదని తెలిపారు.ప్రథమ చికిత్స అనంతరం ఆలస్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యుల సూచన మేరకు రేబిస్ నిరోధక టీకాలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రేబిస్ నిరోధక టీకాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.పెంపుడు జంతువులకు తప్పనిసరిగా టీకాలుపెంపుడు కుక్కలు, పిల్లులకు యజమానులు తప్పనిసరిగా రేబిస్ నిరోధక టీకాలు వేయించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. మూడు నెలల వయసులో మొదటి టీకా వేయించి, అనంతరం వైద్యుల సూచన మేరకు ప్రతి సంవత్సరం బూస్టర్ డోస్ ఇప్పించి రికార్డులను భద్రపరచాలన్నారు.వీధి కుక్కల నియంత్రణకు స్థానిక సంస్థలు యానిమల్ బర్త్ కంట్రోల్ సామూహిక రేబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. వీధి కుక్కలను రెచ్చగొట్టడం, రాళ్లతో కొట్టడం, నిద్రిస్తున్నప్పుడు భయపెట్టడం వంటివి చేయకూడదని, ముఖ్యంగా పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు.రేబిస్ నియంత్రణ ఒక్క వైద్య, ఆరోగ్య శాఖతోనే సాధ్యం కాదని, పశుసంవర్ధక శాఖ, స్థానిక సంస్థలు, పెంపుడు జంతువుల యజమానులు, జంతు సంక్షేమ సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మానవ ఆరోగ్యం, జంతు ఆరోగ్యం పరస్పరం ముడిపడి ఉన్న 'వన్ హెల్త్' విధానంతోనే రేబిస్‌ను సమర్థవంతంగా నియంత్రించగలమన్నారు.ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న పెంపుడు కుక్కల టీకా కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఓ డాక్టర్ శ్రీధర్, డిప్యూటీ హెచ్ఈఓ మహమ్మద్ రఫీ, ఎపిడెమియాలజిస్ట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ ట్రాప్ లో లోకేశ్...

రాజమండ్రి, సెప్టెంబర్ 28, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ చుట్టూ జరుగుతున్న రాజకీయ పోరు తీవ్ర స్థాయికి చేరింది. ఈ అంశం వెనుక వైసీపీ రాజకీయ అస్త్రాలు, వ్యూహాలు ఉన్నాయనే విశ్లేషణలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేశ్ లక్ష్యంగా మరియు మిత్రపక్షాలైన టీడీపీ–బీజేపీ–జనసేన మధ్య సమతుల్యతను దెబ్బతీసే విధంగా ఈ వివాదాన్ని సజీవంగా ఉంచేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నారా లోకేశ్ లక్ష్యంగా వ్యూహంకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి నియామక ప్రక్రియను వేగవంతం చేసింది. అయితే, నియామకాలు పూర్తయిన తర్వాత ఈ ప్రక్రియలో, ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా, పేపర్ లీకేజీ మరియు టెట్ అర్హతలలో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ ఆరోపిస్తోంది. గవర్నర్ కు కూడా ఫిర్యాదు చేశారు. ఎన్ని కేసులు పెట్టినా యుద్ధం ఆగదని జగన్ స్పష్టం చేయడంతో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎదుట టీడీపీని పలుచన చేయాలని భావిస్తున్నట్లుంది.. విద్యా శాఖకు మంత్రిగా ఉన్న నారా లోకేశ్ ను నేరుగా టార్గెట్ చేయడం ద్వారా ఆయన రాజకీయ ప్రతిష్టను దెబ్బతీయడం వైసీపీ ప్రధాన వ్యూహంగా కనిపిస్తోంది. ఈ వ్యవహారంపై లోకేష్ రాజీనామా చేయాలని, సీబీఐ దర్యాప్తు జరిపించాలని జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. బీజేపీ ఎదుట టీడీపీని పలుచన చేసే వ్యూహమా?రాజకీయ విశ్లేషకుల ప్రకారం, వైసీపీ ఈ అంశాన్ని ఇంత పెద్ద ఎత్తున లేవనెత్తడం వెనుక కేంద్రంలో ఉన్న బీజేపీ పెద్దల దృష్టిని ఆకర్షించే వ్యూహం కూడా ఉండవచ్చు. పరిపాలనా లోపాలను ఎత్తిచూపడంతో అవినీతి రహిత, పారదర్శక పాలన అందిస్తామని కేంద్రానికి హామీ టీడీపీ ఇచ్చింది. రాష్ట్రంలో మొదటి పెద్ద రిక్రూట్‌మెంట్‌లోనే అక్రమాలకు పాల్పడిందనే ఇంప్రెషన్‌ను బీజేపీ హైకమాండ్ ముందు ఉంచాలని వైసీపీ భావిస్తుండవచ్చు.అందుకే మెగా డీఎస్సీని వదలకుండా పట్టుకుని బీజేపీ దృష్టిలో లోకేశ్ ను పలుచన చేస్తే ఆ ప్రభావం కూటమిపై పడుతుందని వైసీపీ అంచనా వేస్తున్నట్లు అనిపిస్తుంది. రాష్ట్ర దర్యాప్తు సంస్థలపై నమ్మకం లేదని, కేవలం సీబీఐ విచారణ ద్వారానే నిజాలు బయటపడతాయని జగన్ పదే పదే ట్వీట్లు మరియు ప్రెస్ మీట్ల ద్వారా ఒత్తిడి పెంచుతున్నారు. దీని ద్వారా కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య, ముఖ్యంగా టీడీపీ–బీజేపీ బంధంలో ఒక రకమైన ఇబ్బందికర వాతావరణాన్ని సృష్టించవచ్చనేది విపక్షాల అంతర్గత అంచనాగా కనిపిస్తోంది. గత వైసీపీ హయాంలో సరైన ఉద్యోగ నోటిఫికేషన్లు రాలేదనే అసంతృప్తి నిరుద్యోగుల్లో ఉందనే విమర్శలను కౌంటర్ చేయడానికి ఈ అంశం ఉపయోగపడుతుందని వైసీపీ భావిస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం సాధించిన అతిపెద్ద విజయాల్లో ఒకటైన మెగా డీఎస్సీపై 'అక్రమాల మరక' వేయడం ద్వారా మైలేజ్ పొందాలని ప్రతిపక్షం భావిస్తోంది. నిరుద్యోగ యువతలో కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్ని సడలించేలా ప్రచారం చేయడం కూడా ఇందులో భాగమే. వైసీపీ చేస్తున్న ఆరోపణలను అధికార టీడీపీ తీవ్రంగా ఖండిస్తోంది. ఇదంతా కేవలం "దుష్ప్రచార వ్యూహం" అని కొట్టిపారేస్తోంది. మరి బీజేపీ దృష్టిలో టీడీపీని పలుచన చేయాలన్న వైసీపీ వ్యూహం ఎంత మేరకు పలుచన చేస్తుందన్నది చూడాలి.

# గ్రామకంఠం భూములపై సీఆర్డీఏ క్లారిటీ..
## మినహాయింపులకు కటాఫ్ తేదీ ఇదే

విజయవాడ, సెప్టెంబర్ 28, ఏపీ రాజధాని అమరావతి పరిధిలోని గ్రామకంఠం మినహాయింపులపై సీఆర్డీఏ శనివారం స్పష్టత ఇచ్చింది. 08-12-2014ను కటాఫ్ తేదీగా నిర్ణయించి.. ఆ తేదీకి ముందే నిర్మాణాలు ఉన్న భూములు, చదరపు గజాల ప్రాతిపదికన రిజిస్ట్రేషన్లు చేసుకున్న ప్లాట్లను నిబంధనల ప్రకారం మినహాయింపునకు పరిశీలన చేసినట్లు తెలిపింది. గ్రామ నివాస ప్రాంతానికి దూరంగా ఉన్న ఖాళీ వ్యవసాయ భూములు, కటాఫ్ తర్వాత రిజిస్ట్రేషన్లు జరిగిన భూములకు మినహాయింపు వర్తించదని సీఆర్డీఏ తెలిపింది. ఇప్పటికే 6,473.72 ఎకరాలను ఎల్‌పీఎస్ నుంచి మినహాయించినట్లు సీఆర్డీఏ తెలిపింది. కమిటీకి వచ్చిన 685 దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లు పేర్కొంది. రికార్డులు, శాటిలైట్ చిత్రాలు, రిజిస్ట్రేషన్ ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. తాజా అప్లికేషన్లు, అభ్యంతరాలను జేసీ ఆధ్వర్యంలోని కమిటీ పరిశీలించి ఖరారు చేస్తుందని సీఆర్డీఏ ఓ ప్రకటనలో తెలిపింది. అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం అన్ని ప్రయోజనాలు అందిస్తామని తెలిపింది. విజయవాడలో దశాబ్దాల నాటి ఇళ్ల పట్టాల సమస్యకు ఏపీ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించింది. పేదల సొంతింటి కలకు భరోసా కల్పించేందుకు రెడీ అయింది. విశాఖలో 28,445 కుటుంబాలకు పట్టాలిచ్చిన తరహాలో ఈనెల 30న విజయవాడలో మరో భారీ కార్యక్రమం చేపట్టనుంది. 24,057 కుటుంబాలకు రూ.9,800 కోట్ల విలువైన భూమిపై క్రమబద్ధీకరణ పట్టాలను సీఎం చంద్రబాబు అందించనున్నారు. ఎన్టీఆర్ హయాంలో ఇచ్చిన పట్టాలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ పేదల సొంతింటి కలను నెరవేర్చనున్నారు. ఇళ్ల పట్టాల పంపిణీతో ఒక్కో కుటుంబానికి సుమారు రూ.40 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు ప్రయోజనం చేకూరనుంది. తమ ఇళ్లకు శాశ్వత హక్కులు కల్పించాలని ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు కోరుతున్నారు. వారి కల సాకారం నేడు సాకారం కానుంది. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలో ఇళ్ల పట్టాల పంపిణీ జరగనుంది. మొత్తం 15 మండలాల్లోని 617 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 29.86 లక్షల చదరపు గజాల స్థలాలపై లబ్ధిదారులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయనుంది.

# ఎన్ఆర్ఐల భూములే టార్గెట్

విజయవాడ, సెప్టెంబర్ 28, కృష్ణా జిల్లా పెనమలూరులో మోసం బయటపడింది. ఎన్ఆర్ఐల భూములే టార్గెట్ చేస్తూ వాటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్న గ్యాంగ్‌ని పోలీసులు అరెస్ట్ చేశారు. మొత్తం ఐదుగురుని అదుపులోకి తీసుకున్నారు. రీసెంట్‌గా విజయవాడ కేదారేశ్వరపేటకు చెందిన బిక్కిన సుబ్బారావుకు సంబంధించిన 800 గజాల భూమిని కొట్టేయడానికి ప్లాన్ చేసుకున్నారు. అయితే ఈ విషయం తెలుసుకున్న సుబ్బారావు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు దర్యాప్తు చేసి ముఠాను అరెస్ట్ చేశారు. ఈ గ్యాంగ్‌లో ఇంకొందరు పరారీలో ఉన్నారని, వారిని అరెస్టు చేసే అవకాశం ఉందని పోలీసులు వెల్లడించారు. కృష్ణా జిల్లా పెనమలూరులో ఘరానా మోసగాళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఔఖీఎల పొలాలను, భూములను టార్గెట్ చేస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. బతికి ఉన్నవారు మరణించినట్టు సర్టిఫికెట్లను సృష్టించి, వారికి నకిలీ వారసులను కూడా సిద్ధం చేసి భూములను కొట్టేయడం వీరి పని. అరెస్టైన వారిలో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలకు చెందిన ఎం.ఆదిరెడ్డి, ఎం.వెంకట రమణ ఫణి కుమార్, సాంబశివ ఉదయ భాస్కర్, శివ ఆంజనేయులు, అమలేశ్వర రావు ఉన్నారని గన్నవరం డీఎస్పీ ధర్మేంద్ర తెలిపారు. విజయవాడ కేదారేశ్వరపేటకు చెందిన బిక్కిన సుబ్బారావు దంపతులకు కానూరులో స్థలం ఉంది. వారి కుమార్తె హిమబిందు అమెరికాలో ఉంటున్నారు. ఈ ఫ్యామిలీ విషయం తెలుసుకున్న నిందితులు వారి 833 గజాల స్థలాన్ని స్వాహా చేసేందుకు ప్లాన్ చేశారు. ఇందులోభాగంగా నిందితులు బాధితుడి డాక్యుమెంట్ జెరాక్స్ కాపీని సంపాదించి బతికున్న సుబ్బారావు దంపతులు చనిపోయినట్టు ఫేక్ డెత్ సర్టిఫికెట్‌ను క్రియేట్ చేశారు. అమెరికాలో ఉన్న అసలు కుమార్తె స్థానంలో ప్రకాశం జిల్లాకు చెందిన మరో మహిళను తీసుకొచ్చి ఆమె పేరుతోనే నకిలీ కుటుంబ సభ్యుల సర్టిఫికెట్‌ను క్రియేట్ చేశారు. దాంతో ఆదిరెడ్డి పేరుతో జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ చేయించారు. అనంతరం ఆదిరెడ్డి తన గ్యాంగ్‌లోని మరో వ్యక్తికి ఈ స్థలాన్ని రిజిస్టర్ చేశారు. అయితే ఇక్కడే నిందితులకు ఊహించని ట్విస్ట్ ఎదురైంది. ఆ స్థలాన్ని ఓ వ్యక్తికి అమ్మేందుకు ప్రయత్నించగా అతను స్థలం పూర్వాపరాలను తెలుసుకున్నారు. దీంతో ఆ భూమి అసలు యజమాని బతికే ఉన్నట్టు తెలిసిపోయింది. తన భూమిపై అక్రమ లావాదేవీలు జరుగుతున్న తెలుసుకున్న అసలు ఓనర్ సుబ్బారావు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ఈ దొంగ వ్యవహారాన్ని మొత్తం బయటకు తీశారుఈ గ్యాంగ్‌లో ఇంకొందరు పరారీలో ఉన్నారని, వారిని అరెస్టు చేసే అవకాశం ఉందని పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా విదేశాల్లో ఉన్నవాళ్లు తమ భూముల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వాటికి సంబంధించిన ధ్రువపత్రాలను ఎవరికీ ఇవ్వొద్దని సూచించారు. దూరంగా ఉన్న తమ భూములను పర్యవేక్షించాలని సలహా ఇచ్చారు.

### బసిరెడ్డిపల్లిలో చిరుత పులి కలకలం!

వికారాబాద్ జిల్లా పరిగి మండలం బసిరెడ్డిపల్లిలో శ్రీ శ్రీ మహారాజ యోగి సద్గురు కృష్ణానంద స్వామి వారి 'రాధాకృష్ణ గోవర్ధన గోశాల'పై చిరుతపులి దాడి చేసింది. ఈ గోశాలలో 300లకు పైగా ఆవులు ఉండగా.. మేత కోసం అడవికి వెళ్లిన క్రమంలో చిరుత ఒక ఆవును హతమార్చింది. మరుసటి రోజు కూడా మరో ఆవుపై దాడికి పాల్పడటంతో నిర్వాహకులు, స్థానికులు భయాందోళనలో ఉన్నారు. ఇక దామకొండ అడవుల్లో 'నేవీ రాడార్ స్టేషన్' ఏర్పాట్ల కోసం చెట్లను నరికి వేయడం వల్లే.. వన్యప్రాణులు ఆవాసాలు కోల్పోయి గ్రామాల వైపు వస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.మూగజీవాల రక్షణ కోసం ఫారెస్ట్ అధికారులు తక్షణమే స్పందించి, చిరుతను బంధించి గోశాలలకు రక్షణ కల్పించాలని నిర్వాహకులు డిమాండ్ చేస్తున్నారు."

# వైసీపీకి గడ్డుకాలం - రాజీనామాల పర్వం

విజయనగరం, సెప్టెంబర్ 28, స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట వైసీపీకి వరస దెబ్బలు తగులుతున్నాయి. ఆ పార్టీలో రాజీనామాల పర్వం కొనసాగుతోంది. తాజాగా వైసీపీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సొంత నియోజకవర్గమైన చీపురుపల్లిలో మెరకముడిదాం వైసీపీ మండల అధ్యక్షుడుతో పాటు.. 13 గ్రామాలకు చెందిన పలువురు మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ముఖ్య నేతలు పార్టీని వీడారు. పైగా వీరంతా చిన్న శ్రీను అడుగుజాడల్లోనే నడుస్తామని చెప్పారు. త్వరలోనే వారంతా తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఈ మధ్య కాలంలో చాలామంది నేతలు ఆ పార్టీ నుంచి దూరమవుతున్నారు. ఇదే విధంగా వైసీపీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సొంత నియోజకవర్గమైన చీపురుపల్లిలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. మెరకముడిదాం మండలంలో పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. దీంతో అక్కడి స్థానిక రాజకీయాలు ఒక్కసారిగా హీట్ ఎక్కాయి. మెరకముడిదాం వైసీపీ మండల అధ్యక్షుడు కోట్ల వెంకట్రావుతో పాటు 13 గ్రామాలకు చెందిన పలువురు మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ముఖ్య నేతలు పార్టీని వీడారు. ఈ సందర్భంగా తమ రాజీనామా లెటర్లను వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పంపుతున్నట్టు వారు వెల్లడించారు. కాగా ఇటీవలె బొత్స సత్యనారాయణ 229 అసెంబ్లీ ఎన్నికల్లో తాను చీపురుపల్లినుంచే పోటీ చేస్తానని ప్రకటించారు.ఇదే సమయంలో ఇంతమంది రాజీనామాలు చేయడం వైసీపీకి తీవ్ర ఇబ్బందికర పరిణామంగా మారిందనే చెప్పుకోవాలి.రీసెంట్‌గా బొత్స మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) వైసీపీని వీడీ టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ కూడా భావోద్వేగానికి గురయ్యారు. అయితే ఇప్పుడు మెరకముడిదాం మండలంలో రాజీనామా చేసినవారంతా కూడా చిన్న శ్రీను అడుగుజాడల్లోనే నడుస్తామని చెప్పారు. త్వరలోనే వారంతా తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది.ఏపీలో వైసీపీలో రాజీనామాల పర్వం సాగుతుంది. ఈ మధ్యకాలంలో వరసగా పలువురు కార్యకర్తలతో పాటు కీలక నేతలు సైతం పార్టీని వదిలి వెళ్లిపోయారు. కాకినాడ జిల్లా తునికి చెందిన యనమల కృష్ణుడు వైసీపీకి రిజైన్ చేసి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.ఇక బుక్కపట్నం నవీన్ నిశ్చల్ కూడా ఇదే బాటలో నడిచారు. హిందూపురం వైసీపీ మాజీ అధ్యక్షుడు బుక్కపట్నం నవీన్ నిశ్చల్ పార్టీకి రాజీనామా చేసి ఆ లేఖను అధిష్ఠానానికి పంపించారు. ఇక నంద్యాలలో మాజీ సర్పంచ్‌తోపాటు దాదాపు 200 మంది నేతలు, కార్యకర్తలు వైసీపీని వదిలి తెలుగు దేశం పార్టీలో చేరారు. అలాగే గతంలో చీపురుపల్లికి చెందిన ఓ మాజీ జడ్పీటీసీ దంపతులు కూడా పార్టీకి రాజీనామా చేశారు.

సజ్జలే టార్గెట్ గా సీనియర్లు

ఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత అసంతృప్తి దావానంలా వ్యాపిస్తోంది. 2024 ఎన్నికల్లో ఘోర పరాభవం తర్వాత పార్టీని పునర్నిర్మించాల్సిన తరుణంలో.. తాడేపల్లి కేంద్రంగా నడుస్తున్న కోటరీ పెత్తనం పై సీనియర్ నేతల సహనం నశించిపోతోంది. స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి వైఖరిపై సొంత పార్టీ అగ్రనేతలే రగిలిపోతున్నారు. ప్రజల్లో బలమైన నేతలుగా ఎదిగి, దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో గెలిచిన సీనియర్లు సైతం తమ సమస్యలు, నియోజకవర్గ పరిస్థితులను నేరుగా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చెప్పుకునే వీలు లేకుండా పోయింది. జగన్ చుట్టూ సజ్జల నిర్మించిన అభేద్యమైన ప్రహరీ ని దాటి ఏ ఫైల్ కానీ, ఏ సమాచారం కానీ అధినేత వద్దకు చేరకపోవడంతో పార్టీలో ముసలం తారస్థాయికి చేరింది.పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలోనూ, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా.. జగన్‌కు, క్షేత్రస్థాయి నాయకత్వానికి మధ్య సజ్జల ఒక సూపర్ పవర్‌లా వ్యవహరిస్తున్నారన్నది బహిరంగ రహస్యం. రాయలసీమలో బలమైన నేతగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉత్తరాంధ్రలో సీనియర్ నాయకుడైన బొత్స సత్యనారాయణ వంటి హేమాహేమీలు సైతం నేరుగా జగన్‌ను కలవలేక, సజ్జలకే రిపోర్ట్ చేయాల్సి రావడం వారిని ఇబ్బందుల్లోకి నెట్టింది. తమ రాజకీయ అనుభవం ముందు సజ్జల ఎక్కడా సరితూగరని, కనీసం ఒక పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా కూడా పోటీ చేసి గెలవలేని వ్యక్తి ముందు తాము చేతులు కట్టుకుని నిలబడాల్సి రావడంపై సీనియర్లు తీవ్ర అవమానంగా భావిస్తున్నారు. ప్రజాబలం ఉన్న తమపై, కేవలం జగన్ అండ చూసుకుని సజ్జల పెత్తనం చెలాయించడాన్ని పార్టీలోని పెద్ద తలకాయలు ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు.క్షేత్రస్థాయిలో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. నియోజకవర్గాల్లో కూటమి ప్రభుత్వం దూకుడు, స్థానిక నాయకుల వలసలతో కేడర్ చెదిరిపోతుంటే.. తాడేపల్లి నుంచి ఎలాంటి మార్గదర్శకత్వం లభించడం లేదు. ఏ చిన్న విషయమైనా సజ్జలను బతిమాలుకోవాల్సి రావడం, ఆయన ఇచ్చే అసంబద్ధమైన సలహాలు, తీసుకునే ఏకపక్ష నిర్ణయాలతో మాజీ ఎమ్మెల్యేల్లో సింహభాగం సజ్జల ముఖం చూడటానికే ఇష్టపడటం లేదు. ఈ పరిణామాలు చూస్తుంటే.. సజ్జల విధానాల వల్లనే పార్టీ 11 సీట్లకు పరిమితమైందన్న ఆగ్రహం నేతల్లో ఏ స్థాయిలో పేరుకుపోయిందో స్పష్టమవుతోంది.సజ్జల రామకృష్ణారెడ్డి నాయకత్వం, ఆయన పెత్తనంపై తిరుగుబాటు చేయడానికి పార్టీలోని సీనియర్లంతా వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. ఒకవేళ ఏ ఒక్క సీనియర్ నేత అయినా ధైర్యం చేసి సజ్జలపై బహిరంగంగా తిరుగుబాటు బావుటా ఎగరేస్తే.. ఆయనకు మద్దతు పలికేందుకు మెజారిటీ మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు క్యూ కట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఎందుకంటే వైసీపీలో ప్రస్తుతం సజ్జలకు సొంత కేడర్ గానీ, ప్రజాబలం గానీ లేదు. ఆయనకు అండగా నిలబడే నేతలు పార్టీలో వేళ్లమీద లెక్కపెట్టే సంఖ్యలోనే ఉంటారని వైసీపీ వర్గాలకే స్పష్టంగా తెలుసు. ప్రజాక్షేత్రంలో తిరిగే నాయకులకు, తాడేపల్లి ఏసీ గదుల్లో ప్రెస్ మీట్లు పెట్టే నేతలకు మధ్య ఉన్న ఈ అంతరం ఇప్పుడు పార్టీని నిట్టనిలువునా చీల్చే స్థాయికి చేరింది.స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ క్లిష్ట సమయంలో కూడా జగన్ తన పాత వైఖరిని మార్చుకోకపోతే పార్టీకి మరిన్ని గడ్డు పరిస్థితులు తప్పవు. కనీసం ఇప్పటికైనా సజ్జల పెత్తనానికి కళ్లెం వేసి, నేరుగా నాయకులకు అపాయింట్‌మెంట్లు ఇవ్వకపోతే.. అసంతృప్త నేతలంతా మూకుమ్మడిగా తిరుగుబాటు చేయడం లేదా ఇతర పార్టీల వైపు వలస వెళ్లడం ఖాయం. ఒక అనామక వ్యవస్థ చేతిలో పార్టీని బందీగా మార్చి, ప్రజానేతలను అవమానించే సంస్కృతిని కొనసాగిస్తే.. రేపు తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్, సజ్జల తప్ప మిగిలే వారెవరూ ఉండరనే చేదు నిజాన్ని వైసీపీ శ్రేణులే బహిరంగంగా చర్చించుకుంటున్నాయి.

# బాలినేని తగ్గని ప్రయారిటీ

ఒంగోలు, సెప్టెంబర్ 28, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి పవన్ కీలక బాధ్యతలు అప్పగించారు. ఇది జనసేనలో చర్చనీయాంశమైంది. నిన్నమొన్నటి వరకూ బాలినేని శ్రీనివాసరెడ్డికి ప్రయారిటీ లేదని భావించిన వారి నోళ్లను పవన్ ఒక్క చర్యతో మూయించగలిగారు. స్థానిక సంస్థల ఎన్నికలు, డీ లిమిటేషన్ ప్రక్రియపై త్రీ మెన్ కమిటీలో స్థానం కల్పించారు. నిజానికి ఇటీవల పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయి కేరళలో ఆయుర్వేద చికిత్స చేయించుకోవడానికి వెళ్లిన సమయంలో ముఖ్యమైన సమావేశాలకు బాలినేని శ్రీనివాసరెడ్డి కి ఆహ్వానం అందలేదు.

దీంతో జనసేనలో బాలినేని శ్రీనివాసరెడ్డికి ప్రయారిటీ తగ్గిందని అందరూ అనుకున్నారు. కొందరు ఆయన వ్యతిరేకులు గేలిచేశారు. మరికొందరు బాలినేని వైసీపీ కోవర్టు అంటూ ప్రచారాన్ని కూడా నిర్వహించారు. కానీ బాలినేని శ్రీనివాసరెడ్డి నిబద్ధత తెలిసిన పవన్ కల్యాణ్ ఆయనకు కీలక బాధ్యతలను అప్పగించడంతో ఆ ప్రచారానికి ఫుల్ స్టాప్ పడినట్లయింది. బాలినేని శ్రీనివాసరెడ్డిని ఉమ్మడి రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జల్లాల బాధ్యతలను అప్పగించారు. సామినేని ఉదయ భానుకు, నాదెండ్ల మనోహర్ కు కృష్ణా, గుంటూరు జిల్లాల బాధ్యతను అప్పగించారు. దీంతో బాలినేని శ్రీనివాసరెడ్డికి ఏ మాత్రం ప్రాధాన్యత తగ్గలేదని చాటి చెప్పారు. బాలినేని శ్రీనివాసరెడ్డి వల్ల చేరికలు కూడా ఊపందుకుంటాయని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. రాయలసీమ ప్రాంతంలోనూ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోనూ బలమైన నేతలను జనసేన పార్టీలోకి తీసుకు వచ్చేందుకు బాలినేని శ్రీనివాసరెడ్డి ఇప్పటికే కొందరితో టచ్ లో ఉన్నారు. రాయలసీమకు చెందిన ఒక వైసీపీ ముఖ్య నేత కూడా త్వరలో వస్తారని చెబుతున్నారు. అయితే ఆ నేత పేరు ఎవరన్నది బయటపెట్టకపోయినా త్వరలోనే ఆ నేత జనసేన తీర్థం పుచ్చుకుంటారని చెబుతున్నారు. పవన్ కల్యాణ్ అందుకే బాలినేనికి కీలక బాధ్యతలను అప్పగించారు. ఇప్పటి వరకూ తన చుట్టూ ఉన్న నేతలు ఎవరూ ఒక్క నేతను కూడా పార్టీలోకి తీసుకు వచ్చే ప్రయత్నంచేయలేదని పవన్ కల్యాణ్ గుర్తించినట్లు కనిపిస్తుంది. జనసేన ఎప్పుడూ ఇలాగే ఉంటే ఇక ఎదిగే అవకాశం లేదని భావించిన పవన్ కల్యాణ్ కొంత పార్టీలో దిద్దుబాటు చర్యలకు దిగారనిపిస్తోంది. వైసీపీ నుంచి వచ్చిన నేతలయినా అక్కున చేర్చుకుంటే వారు నమ్మకంగా ఉండటమే కాకుండా ఇతర నేతలను కూడా తీసుకు వస్తారని, కానీ తొలి నుంచి తన వెంటే నడుస్తున్నా, మరొక నేతను పార్టీలోకి తీసుకు రాకపోవడంపై పవన్ కు అనుమానం కలిగినట్లుంది. అందుకే కొన్ని కీలక బాధ్యతలు బాలినేని శ్రీనివాసరెడ్డికి, సామినేని ఉదయభానుకు అప్పగించారు. ఇప్పటికే బాలినేని కొందరిని, సామినేని ఉదయభాను మరికొందరిని పార్టీలోకి తీసుకు వచ్చారు. దీంతో పవన్ కు మరింత నమ్మకం పెరిగింది. పార్టీ ఇంకా బలోపేతం కావాలంటే చేరికలు అవసరమని భావిస్తున్న పవన్ కల్యాణ్ తన ప్రయారిటీ ఇదీ అని ఇటు నేతలకు చెప్పకనే చెప్పారనిపిస్తుంది. మరి పవన్ కల్యాణ్ ఈ రకమైన చర్యలతోనైనా పార్టీ బలోపేతం అవుతుందా? లేదా? అన్నది చూడాలి.

### రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం
### పలువురికి గాయాలు

అన్నమయ్య పీలేరులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం లో ఒకరు దుర్మరణం పాలయ్యారు. ఘటనలో పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వేపులబైలు – జంగంపల్లి నగరి వద్ద కారు, ఆటో ఎదురెదురుగా ఢీ కొన్నాయి. పోలీసులు స్థానికులు సాయంతో క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మెగా బ్యాక్ స్టెప్...

కడప, సెప్టెంబర్ 28, ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అన్నమయ్య జిల్లా కొమ్మూరు సమీపంలో ప్రముఖ మౌలిక వసతుల కల్పన సంస్థ మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్‌కు కేటాయించిన భారీ 2,000 మెగావాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్‌ను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణపరమైన, భౌగోళికపరమైన అడ్డంకుల దృష్ట్యా ఈ ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో చేపట్టడం సాధ్యం కాదని, అందువల్ల ప్రాజెక్ట్ కేటాయింపును రద్దు చేయాలని స్వయంగా మేఘా సంస్థే ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేయడంతో కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో 2022-2023 కాలంలో రాష్ట్రంలో భారీ ఎత్తున పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేశారు. పర్యావరణహిత హరిత ఇంధన నిల్వ విధానంలో భాగంగా అన్నమయ్య జిల్లా సంబేపల్లి పరిసర ప్రాంతాల్లోని కొమ్మూరు వద్ద 2 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ను న్యూ , రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ద్వారా మేఘా సంస్థకు కేటాయించారు. భారీ ఎత్తున పెట్టుబడులు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయనే ప్రచారంతో నాడు అనుమతులు వేగంగా మంజూరైనప్పటికీ.. ప్రాథమిక సర్వే దశలోనే అసలైన పర్యావరణ చిక్కులు తెరపైకి వచ్చాయి.ప్రాజెక్టు రద్దుకు గల ప్రధాన సాంకేతిక, పర్యావరణ కారణాలను పరిశీలిస్తే.. ప్రతిపాదిత కొమ్మూరు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ అత్యంత సున్నితమైన పర్యావరణ పరిధిలోకి వస్తోంది. ఈ ప్రాజెక్ట్ కోసం గుర్తించిన ఎగువ, దిగువ జలాశయాలు , ప్రసార మార్గాలు నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ విస్తరణ ప్రాంతాలు, పరిసర అటవీ శ్రేణులు, శ్రీ లంకమల్లేశ్వర వన్యప్రాణి అభయారణ్యం పరిధిలోకి వస్తున్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం పులుల సంరక్షణ కేంద్రాలు, రక్షిత అటవీ ప్రాంతాల్లో ఇంతటి భారీ తవ్వకాలు, సొరంగాల నిర్మాణం, జల నిల్వలకు అనుమతులు లభించడం దాదాపు అసాధ్యం. తీవ్రమైన అటవీ, వన్యప్రాణి ఆంక్షల వల్ల ప్రాజెక్ట్ సాధ్యపడదని మేఘా సంస్థ నిర్ధారించుకుంది.జాతీయ వన్యప్రాణి బోర్డు నుంచి క్లియరెన్సులు సాధించడం సాధ్యం కాకపోవడం, చట్టపరమైన వివాదాలు తలెత్తే ముప్పు ఉండటంతో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లలేమని మేఘా సంస్థ చేతులెత్తేసింది. ఈ మేరకు సంస్థ చేసిన అభ్యర్థనను క్షుణ్ణంగా పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం.. కేటాయింపులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. కాగితాలపై ఎలాంటి క్షేత్రస్థాయి పర్యావరణ అధ్యయనాలు చేయకుండా గత ప్రభుత్వ హయాంలో గుడ్డిగా అనుమతులు ఇవ్వడం వల్లే ఇప్పుడు ప్రాజెక్టులు అర్ధాంతరంగా రద్దవుతున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

దాల్మియాకు భూ కేటాయింపులు

రాయలసీమ పారిశ్రామిక హబ్‌గా మారుతున్న వైఎస్సార్ కడప జిల్లాలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం, కడప జిల్లాలో ప్రముఖ సిమెంట్ తయారీ సంస్థ 'దాల్మియా సిమెంట్స్' భారీ విస్తరణ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా పరిశ్రమ విస్తరణకు అవసరమైన 250 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.మైలవరం మండలం చిన్నకొమ్మర్ల గ్రామ పరిధిలో ఉన్న దాల్మియా సిమెంట్స్ ప్లాంట్ విస్తరణకు ఈ భూమిని కేటాయించారు. అయితే ఈ కేటాయింపుల్లో ప్రభుత్వం అత్యంత పారదర్శక విధానాన్ని అవలంబించింది. సాధారణంగా పరిశ్రమలకు ఇచ్చే రాయితీలు కాకుండా, వాస్తవ ఖరీదు ప్రాతిపదికన మాత్రమే ఈ 250 ఎకరాల భూమిని సంస్థకు బదిలీ చేయడం విశేషం. పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తూనే, ప్రభుత్వ ప్రయోజనాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ భూ కేటాయింపు మరియు కొత్త యూనిట్ స్థాపనతో దాల్మియా సిమెంట్స్ తన వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుకోనుంది. ప్రస్తుతం ఉన్న 7.23మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యం) నుండి ఏకంగా 9.60 కు ఉత్పత్తిని పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. దీంతో ఈ ప్లాంట్ దక్షిణ భారతదేశంలోనే దాల్మియా గ్రూప్‌నకు చెందిన అత్యంత పెద్ద ఇంటిగ్రేటెడ్ ప్యాక్టరీగా రూపాంతరం చెందబోతోంది.

# జాతీయ రాజకీయాల్లో జగన్ దారెటు...

హైదరాబాద్, సెప్టెంబర్ 28, కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకం, సవరణ చట్టంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సోషల్ మీడియాలో చేసిన ప్రకటన జాతీయ స్థాయిలో పెద్ద దుమారాన్నే రేపింది. పరీక్ష రాసే విద్యార్థే ఎగ్జామినర్‌ను నియమించుకున్నట్లుగా ప్రభుత్వమే సీఈసీని ఎంచుకోవడం ఏంటి " అని జగన్ లేవనెత్తిన ప్రశ్న సహేతుకమైనదే అయినప్పటికీ, దానికి ఆయన ఎంచుకున్న సమయం, గతంలో ఆయన పార్టీ తీసుకున్న పార్లమెంటరీ నిర్ణయాలు ఆయన రాజకీయ విధానాలను ప్రశ్నించేలా చేస్తున్నాయి. నిన్నటివరకు కేంద్ర చట్టాలకు సభలో మద్దతు పలికి, ఇప్పుడు విమర్శలకు దిగడంపై జాతీయ విపక్షాలు జగన్ మోహన్ రెడ్డిని ద్వంద్వ నీతి ప్రదర్శిస్తున్నారన్న విమర్శలకు కారణం అవుతున్నాయి.

ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ ఫైర్‌బ్రాండ్ ఎంపీ మహువా మొయిత్రా సోషల్ మీడియా వేదికగా జగన్‌కు నేరుగానే ఘాటు కౌంటర్ ఇచ్చారు. వ్యవస్థలను ధ్వంసం చేసే వారికి ముందు పార్లమెంట్‌లో మద్దతు ఇవ్వడం ఆపండి.. ఆ తర్వాత గ్యాలరీ సమాధానాల కోసం మాట్లాడండి అంటూ ఆమె నేరుగా విమర్శలు గుప్పించారు. ఎన్నికల కమిషనర్ల నియామక ప్యానెల్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి ని తప్పిస్తూ కేంద్రం తీసుకువచ్చిన బిల్లుకు పార్లమెంట్‌లో వైఎస్సార్‌సీపీ మద్దతు పలికిన విషయాన్ని, కనీసం వాకౌట్ కూడా చేయకపోవడాన్ని ఈ సందర్భంగా జాతీయ నేతలు గుర్తు చేస్తున్నారు.వైఎస్ జగన్ రాజకీయ విధానంలో అనుసరిస్తున్న అంశాల వారీ మద్దతు వ్యూహమే ఆయనను డిఫెన్స్‌లో పడేస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు కేంద్రంలోని బీజేపీకి దాదాపు ప్రతి కీలక బిల్లు ఆర్టికల్ 370 రద్దు, త్రిపుల్ తలాక్, ఢిల్లీ సర్వీసెస్ బిల్లు, ఈసీ నియామక బిల్లు ముందస్తుగా మద్దతు పలికి, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక అవే నిర్ణయాలను తప్పుపట్టడం వల్ల ఆయన రాజకీయ విశ్వసనీయత దెబ్బతింటోంది. జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలు కూటమిగా ఏర్పడి బీజేపీ విధానాలను మొదటి నుంచీ సైద్ధాంతికంగా వ్యతిరేకిస్తుంటే, జగన్ మాత్రం సొంత రాష్ట్రాభివృద్ధి లేదా ఇతర సమీకరణాల పేరుతో కేంద్రానికి సహకరించారు. అయితే ఇప్పుడు ఏపీలో అధికారం కోల్పోయిన తర్వాత, ఎన్నికల కమిషన్ తీరుపై సొంతంగా అనుమానాలు వచ్చినప్పుడు మాత్రమే గళం విప్పడం వల్ల, జాతీయ విపక్షాలు ఆయనను సులభమైన రాజకీయ అవకాశవాది గా చూసే పరిస్థితి ఏర్పడింది. ఒక నిర్దిష్టమైన సిద్ధాంతం లేదా పొలిటికల్ ఐడియాలజీ లేకపోవడం వల్లనే ఆయన తీరుపై ఇలాంటి విమర్శలు వస్తున్నాయి.ప్రస్తుత పరిస్థితుల్లో జాతీయ స్థాయిలో కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ వంటివి జగన్ వైఖరిని ఎండగడుతున్నాయి. ముందు పాలసీ ప్రకారం రాజకీయాలు చేయండి.. బీజేపీ తెచ్చే ప్రజాస్వామ్య వ్యతిరేక బిల్లులను పార్లమెంట్‌లో ఓడించకుండా మద్దతు ఇచ్చి, తీరా నష్టం జరిగిన తర్వాత రోడ్డెక్కి మాట్లాడటం వల్ల ఉపయోగం లేదు అని ఆయా పార్టీలు హెచ్చరిస్తున్నాయి. కేంద్రంతో వైఎస్సార్‌సీపీకి ఉన్న లోపాయికారీ అవగాహన వల్లే వారు ఇలా సగం దూరంలో ఆగిపోతున్నారనే ప్రచారం వ్యాపిస్తోంది. ఈ పరిణామాలు జగన్ మోహన్ రెడ్డి రాజకీయ భవిష్యత్తుకు , జాతీయ ఇమేజ్‌కు పెద్ద పరీక్షగా మారాయి. మారుతున్న రాజకీయాల్లో మధ్యస్థ వైఖరి, అవకాశవాద మద్దతు పనిచేయదని, ఏదో ఒక వైపు స్పష్టమైన స్టాండ్ తీసుకోవాల్సిందేనని ఈ వివాదం స్పష్టం చేస్తోంది. మరి ఇప్పటికైనా జగన్ తన జాతీయ రాజకీయ విధానంపై స్పష్టత తెచ్చుకుంటారో లేదా ఇలాగే డబుల్ గేమ్ విమర్శలను ఎదుర్కొంటూ సాగుతారో వేచి చూడాలి.

# మేడారం జాతర తేదీల ఖరారు

వరంగల్, సెప్టెంబర్ 27, వన దేవతలు మేడారం సమ్మక్క సారక్క భక్తులకు వడ్డెర పూజారుల సంఘం శుభవార్త అందించింది. మినీ మేడారం జాతర నిర్వహణ తేదీలు అధికారికంగా ఖరారయ్యాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మేడారంలో జరిగే శ్రీ సమ్మక్క-సారలమ్మ మినీ జాతర ఫిబ్రవరి 17న ప్రారంభం కానుందని "మేడారంలోని పూజారుల (వడ్డెలు) సంఘం తెలిపింది. ప్రతినిధులు, నాయకులు మేడారం మినీ జాతర తేదీలను నిర్ణయించి అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు 4 రోజులపాటు జరగనున్న మినీ జాతర ఏర్పాట్లు, నిర్వహణ వివరాలను తెలియజేస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు లేఖ ద్వారా సమాచారాన్ని అందించారు.

మినీ జాతర తేదీలు (ఫిబ్రవరి 2027) ఖరారు

17.02.2027 (బుధవారం): మేడారం మినీ జాతర ప్రారంభం, ప్రత్యేక పూజలు.

18.02.2027 (గురువారం): అమ్మవార్ల ఉత్సవాలు, భక్తులకు దర్శనాలు.

19.02.2027 (శుక్రవారం): భక్తుల రద్దీ, జాతరలో ప్రధాన పూజా కార్యక్రమాలు.

20.02.2027 (శనివారం): మినీ జాతర ముగింపు వేడుకలు నిర్వహించున్నారు

ఈ 4 రోజుల పాటు మేడారంలో వనదేవతలైన సమ్మక్క-సారలమ్మల ఉత్సవాలు, వైదిక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. జాతరకు తరలి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు పూజారుల సంఘం ప్రతినిధులు, వడ్డెరలు ఈ వివరాలను లేఖపై సంతకాలు చేసి ప్రభుత్వానికి పంపించారు. దాంతో మేడారం మినీ జాతర షెడ్యూల్ ఖరారు చేసినట్లు అయింది.

# రీ చార్జీలకు 30 రోజుల వ్యాలిడిటీ

## ఏడాదికి 13 నుంచి 12 రీఛార్జ్‌లకు తగ్గింపు

హైదరాబాద్, సెప్టెంబర్ 28, మొబైల్ ప్రీపెయిడ్ వినియోగదారులకు ట్రాయ్ గుడ్ న్యూస్ చెప్పింది. 30 రోజుల వ్యాలిడిటీతో రీఛార్జ్ ప్లాన్లు, అలాగే వాయిస్, మెసేజ్ ? మాత్రమే ఉండే ప్లాన్లు అందుబాటులోకి తీసుకురావాలని టెలికాం కంపెనీలను ట్రాయ్ ఆదేశించింది. టెలికాం వినియోగదారుల సెక్యూరిటీ (13వ సవరణ) నిబంధనలు, 2026ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎంపీ రాఘవ్ చద్దా వెల్లడించారు. ఈ కొత్త నిబంధనల ద్వారా వినియోగదారులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు.గతంలో నెలవారీ రీఛార్జ్ పేరుతో వినియోగదారులు ఏడాదికి 13 సార్లు రీఛార్జ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదని, ఇకపై ఆ సమస్య ఉండదని రాఘవ్ చద్దా తెలిపారు. ట్రాయ్ కొత్త నిబంధనలతో 30 రోజుల రీఛార్జ్ ప్లాన్‌లు అందుబాటులోకి రావడంతో, ఇకపై వినియోగదారులు సంవత్సరానికి 13 సార్లు కాకుండా కేవలం 12 సార్లు మాత్రమే రీఛార్జ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు.ఇంటర్నెట్ లేదా డేటా అవసరం లేకుండా కేవలం కాల్స్ మాత్రమే కోరుకునే కస్టమర్ల కోసం ప్రత్యేకంగా వాయిస్ ఓన్లీ ప్లాన్‌లను ప్రవేశపెట్టాలని ట్రాయ్‌ని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ ప్లాన్లలో ఇన్‌కమింగ్ అవుట్‌గోయింగ్ సేవలు రెండూ అందుబాటులో ఉంటాయని, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు, బడ్జెట్‌లో ఉండే మొబైల్ యూజర్లకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.పరిమితమైన రీఛార్జ్ ఎంపికలపై ప్రజల నుంచి వచ్చిన ఆందోళనలను తాను మార్చి 11న పార్లమెంట్‌లో లేవనెత్తానని రాఘవ్ చద్దా తెలిపారు. ప్రజల డిమాండ్లను నెరవేర్చిన కేంద్ర ప్రభుత్వానికి, ట్రాయ్‌కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్మాణాత్మక రాజకీయాలకు ఇదొక గొప్ప నిదర్శనమని ఆయన అన్నారు.

# అక్టోబరు 12 నుంచి బ్రహ్మోత్సవాలు

తిరుమల,సెప్టెంబర్ 28, తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు సమయం ఆసన్నమైంది. వచ్చే నెల 12 నుండి 20వ తేదీ వరకు అత్యంత వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. చాంద్ర మానం ప్రకారం ప్రతి మూడేళ్లకోసారి వచ్చే అధికమాసం సందర్భంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. కన్యామాసం లో వార్షిక బ్రహ్మోత్సవాలు జరిపితే, దసరా నవరాత్రుల్లో ఈ నవరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. అయితే, వార్షిక ఉత్సవాలకు భిన్నంగా ఈ నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, పెద్దరథం, ధ్వజావరోహణం వంటి కార్యక్రమాలు ఉండవు.ఈ బ్రహ్మోత్సవాల సమయంలో ప్రతిరోజూ ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. విశేషమైన గరుడ వాహనసేవ మాత్రం రాత్రి 6.30 నుండి 11.30 గంటల వరకు కన్నులపండువగా జరగనుంది. అయితే తాజాగా ఈ బ్రహ్మోత్సవాల నేపథ్యంలో రోజువారి వాహన సేవల వివరాలను టీటీడీ తాజాగా విడుదల చేసింది. కాబట్టి బ్రహ్మోత్సవాల 9 రోజుల పాటు జరిగే వాహన సేవలు కింది విధంగా ఉన్నాయి.

రోజువారీ వాహన సేవల వివరాలు

అక్టోబరు 11న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణం జరగనుంది. రాత్రి 7 నుండి 9 గంటల వరకు శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని అర్చకులు నిర్వహిస్తారు. ఇక

అక్టోబరు 12: ఉదయం 9 గంటలకు బంగారు తిరుచ్చి ఉత్సవం, రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనంపై మలయప్ప స్వామి దర్శనం ఉంటుంది.

అక్టోబరు 13: ఉదయం 8 గంటలకు చిన్నశేష వాహనం, రాత్రి 7 గంటలకు హంస వాహనంపై శ్రీదేవి భూదేవి సమేతంగా దర్శనం ఇవ్వనున్నారు.

అక్టోబరు 14: ఉదయం 8 గంటలకు సింహ వాహనం, రాత్రి 7 గంటలకు ముత్యపుపందిరి వాహనంపై ఊరేగింపు ఉంటుంది.

అక్టోబరు 15: ఉదయం 8 గంటలకు కల్పవృక్ష వాహనం, రాత్రి 7 గంటలకు సర్వభూపాలవాహనంపై స్వామివారు దర్శనమిస్తారు.

అక్టోబరు 16: ఉదయం 8 గంటలకు మోహినీ అవతారంలో శ్రీవారు, సాయంత్రం 6.30 గంటలకు గరుడ వాహనంపై భక్తులకు అభయమిస్తారు.

అక్టోబరు 17: ఉదయం 8 గంటలకు హనుమంత వాహనం, సాయంత్రం 4 గంటలకు పుష్పక విమానం, రాత్రి 7 గంటలకు గజ వాహనంపై దర్శనమిస్తారు.

అక్టోబరు 18: ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనం, రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనంపై ఊరేగింపు ఉంటుంది.

అక్టోబరు 19: ఉదయం 7 గంటలకు స్వర్ణరథోత్సవం (దీనిని మహిళా భక్తులు మాత్రమే లాగుతారు), రాత్రి 7 గంటలకు అశ్వ వాహనంపై దర్శనమిస్తారు.

అక్టోబరు 20: ఉదయం 6 గంటలకు చక్రస్నానం. ఈ వేడుకతో శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగుస్తాయి.

# డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు శ్రీలంక..

## సంప్రదాయ నృత్యాలతో సాంస్కృతిక వైభవం

డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు ఆకర్షణీయమైన వేదికగా శ్రీలంకను ప్రమోట్ చేసేందుకు శ్రీలంక టూరిజం ప్రమోషన్ బ్యూరో ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్ రోడ్ నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని లీలా హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో 'ది హెరిటేజ్ ఆఫ్ కండియన్' పేరిట నిర్వహించిన శ్రీలంక సంప్రదాయ నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారతదేశం తమకు కీలకమైన పర్యాటక మార్కెట్ అని శ్రీలంక టూరిజం ప్రమోషన్ బ్యూరో చైర్మన్ బుద్ధిక హెవవాసం, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ చమిల జయరత్నే తెలిపారు. కొలంబో, క్యాండీ, నువరా ఎలియా వంటి ప్రాంతాల్లో వివాహాలతో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి విహారయాత్ర చేసే అవకాశం ఉందని వివరించారు.

# గెలుపు గుర్రాల కోసం వేట

హైదరాబాద్, సెప్టెంబర్ 28, ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక ఖాయమయింది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. అయితే ఈ ఉప ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు పోటీ పడనున్నాయి. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్యనే పోరు ఉండనుంది. త్రిముఖ పోరులో గెలుపు ఎవరిదన్న లెక్కల్లో ఇప్పుడు రాజకీయ పార్టీలు ఉన్నాయి. అభ్యర్థుల ఎంపిక కీలకం కానుంది. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో 2023 శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన దానం నాగేందర్ విజయం సాధించారు. ఆయన తన సమీప ప్రత్యర్థిపై గెలుపొందారు.అయితే, ఇటీవల దానం నాగేందర్ అనర్హత వేటుకు గురికావడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఉప ఎన్నికకు సంబంధించి ఎన్నికల సంఘం ఇంకా షెడ్యూల్ విడుదల చేయాల్సి ఉంది. ప్రస్తుతం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలలో అభ్యర్థుల ఎంపికపై చర్చలు జరుగుతున్నాయి.. ఖైరతాబాద్ నియోజకవర్గంలో దానం నాగేందర్ కు గట్టి పట్టుంది. కాంగ్రెస్ నుంచి ఒకసారి, బీఆర్ఎస్ నుంచి రెండుసార్లు ఇక్కడి నుంచి గెలిచారు. ఆయన వ్యక్తిగత బలం కొంత తోడయ్యే అవకాశముంది. అధికార కాంగ్రెస్ నుంచి దానం నాగేందర్ పోటీ చేసే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో ఒకింత కొంత అడ్వాంటేజీ అని అంటున్నారు. హైదరాబాద్ నగరంలో జరిగిన రెండు ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలిచింది. కంటోన్మెంట్, జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందడంతో ఖైరతాబాద్ లోనూ తమదే గెలుపు అన్న ధీమాలో ఉంది. మరొకవైపు బీఆర్ఎస్ రెండుసార్లు వరసగా ఖైరతాబాద్ లో గెలిచింది. అభ్యర్థి దానం నాగేందర్ అయినా 2018, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవడంతో కారు పార్టీ గెలుపుపై ధీమా కనపరుస్తుంది. మరొకవైపు 2014లో ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి చింతల రామచంద్రారెడ్డి గెలవడంతో తాము కూడా రేసులో ఉన్నామని భావిస్తున్నారు. ఇలా మూడు పార్టీలూ ఎవరికి వారే ధీమాలో ఉన్నారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు సంబంధించి ఎన్నికల సంఘం ఇంకా షెడ్యూల్ విడుదల చేయనందున మరియు ఎన్నికలు జరగనందున, గెలుపు ఎవరిదనేది ప్రస్తుతం చెప్పలేక పోయినా ఎడ్జ్ మాత్రం కాంగ్రెస్ కే ఉంటుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. . దానం నాగేందర్ అనర్హత వేటును సమర్థించడంతో ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక మాత్రం అనివార్య మైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు రాజకీయ పార్టీల నేతలు గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఖైరతాబాద్ ఉప ఎన్నికలో బీజేపీ విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు తమ పార్టీ వైపే మొగ్గు చూపుతారని పేర్కొన్నారు సుప్రీంకోర్టు తీర్పు తర్వాత దానం నాగేందర్ స్పందిస్తూ, ఖైరతాబాద్ తనకు వ్యక్తిగతంగా బలమైన ప్రాంతమని, రాబోయే ఎన్నికల్లోనూ గెలుపు తనదేనని విశ్వాసం వ్యక్తం చేశారు. . ఈ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కూడా ప్రత్యేక వ్యూహాలతో సన్నాహాలు ప్రారంభిస్తున్నాయి. మరి చివరకు ఖైరతాబాద్ ప్రజలు ఎటువైపు నిలుస్తారన్నది చూడాలి. ఎన్నికల షెడ్యూల్ వెలువడి, అభ్యర్థులు ఖరారైన తర్వాతే అసలైన పోటీ మరియు గెలుపు సమీకరణాలు స్పష్టమవుతాయి.

## విద్యార్థులకు ట్యాబ్‌లు, వికలాంగులకు వీల్‌చైర్ల పంపిణీ

**మహబూబాబాద్ ప్రజాబలం ప్రతినిధి**మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లు, వికలాంగులకు వీల్‌చైర్లను ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సూచించారు. వికలాంగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి, వారు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.విద్యార్థులు, వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, వికలాంగులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ మాజీ ఎమ్మెల్యేపై చీటింగ్ కేసు..

**వైసీపీ మాజీ ఎమ్మెల్యే అన్నబత్తుని శివకుమార్‌పై చీటింగ్ కేసు నమోదు**
**రూ.3 కోట్ల రుణం కోసం అమ్మేసిన భూమిని తనఖా పెట్టారని ఆరోపణ**
**ఫైనాన్స్ కంపెనీ ఫిర్యాదుతో శివకుమార్, ఆయన భార్యపై ఎఫ్ఐఆర్**
**వడ్డీలతో కలిపి బకాయి రూ.5 కోట్లు దాటినట్లు వెల్లడి**
**నాటి ఎమ్మెల్యే హోదాను దుర్వినియోగం చేశారని ఫిర్యాదులో ఆరోపణ**



గుంటూరు జిల్లా తెనాలికి చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌పై చీటింగ్ కేసు నమోదైంది. ఓ ఫైనాన్స్ కంపెనీని మోసం చేశారనే ఆరోపణలతో ఆయనతో పాటు ఆయన భార్య, మరో వ్యక్తిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అప్పటికే అమ్మేసిన భూమిని రుణం కోసం తనఖా పెట్టి మోసానికి పాల్పడ్డారని ఫైనాన్స్ సంస్థ ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే, శివకుమార్ 2019లో తెనాలి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ఘటన జరిగింది. ఏపీజే ఇంఫ్లెక్స్ కంపెనీ డైరెక్టర్‌గా ఉన్న ఆయన భార్య అన్నాబత్తుని పుష్ప, విజయవాడకు చెందిన ఐకేఎఫ్ ఫైనాన్స్ సంస్థ నుంచి రూ.3 కోట్ల రుణం తీసుకున్నారు. ఈ రుణానికి శివకుమార్ హామీదారుగా (గ్యారంటర్) ఉన్నారు. ఇందుకుగాను తెనాలిలోని 1,200 చదరపు గజాల స్థలాన్ని తనఖా పెట్టారు. అయితే, రుణం తీసుకున్న తర్వాత వాయిదాలు సక్రమంగా చెల్లించలేదు. దీంతో అసలు, వడ్డీలతో కలిపి బకాయి మొత్తం రూ.5 కోట్లు దాటింది. బకాయి వసూలు కోసం ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు తనఖా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించగా అసలు విషయం బయటపడింది. తెనాలి మున్సిపాలిటీ రికార్డుల ప్రకారం, ఆ స్థలంలో కేవలం 700 చదరపు గజాలు మాత్రమే శివకుమార్ పేరు మీద ఉందని, మిగిలిన 500 గజాలను 2012లోనే ఇతరులకు విక్రయించారని తేలింది. అప్పటికే అమ్మేసిన భూమిని కూడా తమదిగా చూపించి, మొత్తం 1,200 గజాల స్థలాన్ని తనఖా పెట్టి మోసం చేశారని ఐకేఎఫ్ ఫైనాన్స్ లీగల్ మేనేజర్ శ్రీనివాసరావు తెనాలి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నాటి ఎమ్మెల్యే హోదాను దుర్వినియోగం చేసి ఈ మోసానికి పాల్పడ్డారని, రిజిస్ట్రేషన్ కార్యాలయం స్థాయిలోనూ అవకతవకలు జరిగి ఉండవచ్చని ఆయన తన ఫిర్యాదులో అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు అన్నాబత్తుని శివకుమార్, ఆయన భార్య పుష్ప, కంపెనీ మేనేజింగ్ పార్ట్‌నర్ తూనుగుంట్ల శ్రీనివాస్‌పై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఫైనాన్స్ కంపెనీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతామని తెనాలి వన్ టౌన్ సీఐ సీహెచ్ రాంబాబు తెలిపారు.

# మంత్రివర్గ విస్తరణకు మళ్లీ బ్రేక్

హైదరాబాద్, సెప్టెంబర్ 28, తెలంగాణ రాజకీయాల్లో మంత్రివర్గ విస్తరణ అంశం ఎప్పుడూ వార్తల్లో ఉంటోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా ఇప్పటివరకూ పూర్తిస్థాయి కేబినెట్ ఏర్పడలేదు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఈ ఏడాది ఆఖరు వరకు లేదా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం లేదని తెలుస్తోంది. ప్రభుత్వంలో ఇప్పటికే రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉండగా, ఇటీవల కొండా సురేఖ ఉద్వాసనతో ఆ సంఖ్య మూడుకి చేరింది. ఖాళీలను తక్షణమే భర్తీ చేస్తారని.. దసరాలోపు విస్తరణ ఉంటుందని జోరుగా ప్రచారం జరిగింది. అయితే కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ విదేశీ పర్యటనకు వెళ్లడం.. మరోవైపు అధిష్టానం సమయం తీసుకోవాలని భావిస్తుండటంతో ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ ఉండదని అర్థమైపోయింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించే వారికి రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ప్రాంతీయ సమీకరణాలు అర్థం కావడానికి కాస్త సమయం పడుతుంది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో సామాజిక వర్గాల సమతుల్యత పాటించడం రేవంత్ సర్కార్‌కు కత్తి మీద సాములా మారింది. ఇటీవల కొండా సురేఖ నిష్క్రమణ తర్వాత, ఆ స్థానాన్ని భర్తీ చేసే క్రమంలో బీసీ వర్గాలకు చెందిన మున్నూరుకాపు, పద్మశాలి, గౌడ వర్గాలకు చెందిన ముగ్గురు మహిళలకు కీలక బాధ్యతలు అప్పగించారు. కానీ కేబినెట్ కూర్పులో ప్రాంతీయ, కుల సమీకరణాల ఒత్తిడి అధికార పార్టీపై స్పష్టంగా కనిపిస్తోంది. యాదవ సామాజిక వర్గానికి చెందిన ఒకరికి కేబినెట్‌లో చోటు దక్కాలని సుదీర్ఘకాలంగా డిమాండ్ వినిపిస్తోంది. అలాగే లంబాడాల నుంచి కచ్చితంగా ఒకరికి స్థానం దక్కే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఉమ్మడి నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వరంగల్ నుంచి మాధవరెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా ఎప్పటినుంచో కేబినెట్ సీటు కోసం ఎదురు చూస్తున్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ పేరు కూడా కొత్త టీమ్‌లో వినిపిస్తోంది. ఒకవేళ పీసీసీ అధ్యక్షుడికి మంత్రివర్గంలో చోటు ఇస్తే, ప్రస్తుత మంత్రులలో ఒకరికి ఆ బాధ్యతలు అప్పగించేలా వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటే ఆ స్థానం లక్ష్మణ్‌కుమార్‌కు దక్కవచ్చనే చర్చ కూడా జరుగుతోంది. హడావుడిగా కేబినెట్ విస్తరణ చేపట్టడం కంటే రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వరకు వేచి చూడాలని హైకమాండ్ యోచిస్తున్నట్టు సమాచారం. మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు చేస్తే.. ఎన్నికల సమయంలో అసంతృప్తి రగులుతుందనే భయం కూడా పార్టీని వెంటాడుతోంది. అందుకే అలాంటి వాటికి తావివ్వకుండా చూసేందుకే ఈ తాత్సారం జరుగుతోందని స్పష్టమవుతోంది.

# నోటీసులను లైట్ తీసుకుంటున్న రెస్టారెంట్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 28, హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో టీజీ సేఫ్ అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార భద్రతా ప్రమాణాల ఉల్లంఘనలు బయటపడ్డాయి. మొత్తం 20 సంస్థలను తనిఖీ చేయగా.. తీవ్రమైన లోపాలు గుర్తించిన 11 సంస్థల ఫుడ్ లైసెన్సులను సస్పెండ్ చేసి.. మూసేయాలని ఆదేశించారు. కొన్ని కిచెన్లలో ఎలుకలు, బొద్దింకలు, ఫంగస్ పట్టిన ఆహారం, గడువు ముగిసిన పదార్థాలు, అపరిశుభ్రమైన నిల్వ పరిస్థితులు గుర్తించారు. అయితే లైసెన్స్‌పై చర్యలు తీసుకున్నప్పటికీ కొన్ని హోటళ్లు ఇంకా ఓపెన్ చేసినట్లు అధికారులు గుర్తించారు. హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌లో ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లపై తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ ( టీజీ సేఫ్ ) అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ వంటి ప్రాంతాల్లోని 20 ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లలో టీజీ సేఫ్ ప్రత్యేక బృందాలు తనిఖీలు నిర్వహించాయి. కిచెన్‌లలో అపరిశుభ్రత, పురుగులు, ఎలుకల సంచారం, గడువు ముగిసిన ఆహార పదార్థాలు, సరిగా నిల్వ చేయని ముడిసరుకులు వంటి అనేక లోపాలను అధికారులు గుర్తించారు. తీవ్రమైన ఉల్లంఘనలకు పాల్పడినట్లు గుర్తించిన 11 హోటళ్ల ఫుడ్ లైసెన్సులను టీజీ సేఫ్ అధికారులు సస్పెండ్ చేశారు. తక్షణమే హోటళ్లలో కార్యకలాపాలు నిలిపివేసి.. మూసేయాలని ఆదేశించారు. మరో 6 హోటళ్లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు.. 3 రెస్టారెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. తనిఖీల్లో గుర్తించిన అనుమానాస్పద ఆహార పదార్థాల నుంచి శాంపిళ్లను సేకరించి పరీక్షలకు పంపినట్లు అధికారులు వెల్లడించారు. అయితే టీజీ సేఫ్ అధికారులు కఠిన ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొన్ని రెస్టారెంట్ల నిర్వాహకులు వాటిని పట్టించుకోలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరీ ముఖ్యంగా గచ్చిబౌలిలోని 'అంతేరా కిచెన్ అండ్ బార్'పై అధికారులు చర్యలు తీసుకున్న తర్వాత కూడా కార్యకలాపాలు కొనసాగినట్లు తెలుస్తోంది. లైసెన్స్‌పై చర్యలు తీసుకున్నప్పటికీ మరుసటి రోజు కూడా రెస్టారెంట్ తెరిచి ఉండటాన్ని టీజీ సేఫ్ అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నట్లు సమాచారం. ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘించిన సంస్థలకు కార్యకలాపాలు నిలిపివేయాలని ఆదేశించిన నేపథ్యంలో వాటిని అమలు చేయకపోతే తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా ప్రజలు నేరుగా వినియోగించే ఆహారానికి సంబంధించిన అంశం కావడంతో అధికారులు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ తనిఖీల్లో కొన్ని రెస్టారెంట్ల వంటగదుల్లో పరిస్థితులు అధికారులను విస్మయానికి గురిచేశాయి. హైటెక్ సిటీలోని 'మొనాస్టరీ'లో ఫంగస్ పట్టిన కూరగాయలు, కుళ్లిన గుడ్లు, సరైన లేబులింగ్ లేని ఉత్పత్తులను గుర్తించారు. గచ్చిబౌలిలోని 'శివాని ది రెస్టారెంట్ అండ్ బార్'లో మురికిగా ఉన్న కిచెన్ ఫ్లోర్‌తో పాటు పురుగులు పట్టిన ఆహార ధాన్యాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అదే ప్రాంతంలోని 'అల్ సబా' రెస్టారెంట్‌లో కిచెన్ చిమ్నీలు జిడ్డుగా ఉండటం, సిబ్బంది గుట్కా నములుతూ పనిచేయడం, సిగరెట్ బడ్స్ కనిపించడం వంటి లోపాలు గుర్తించారు. ఫ్రిజ్‌లలో ఉడికించిన ఆహారాన్ని, పచ్చి మాంసాన్ని కలిపి నిల్వ చేసినట్లు కూడా అధికారులు పేర్కొన్నారు. మాదాపూర్‌లోని 'లక్కీ మల్టీకుసిన్', 'సాయి రామ్ మెస్'లో అపరిశుభ్రమైన ఫ్రిజ్‌లు, పురుగులు పట్టిన మైదా, మినపప్పు వంటి పదార్థాలను గుర్తించి అక్కడికక్కడే తొలగించారు. గచ్చిబౌలిలోని 'ఉడుపీస్ ఉపహార్'లో మురుగునీటి డ్రెయిన్లు బ్లాక్ కావడంతో దుర్వాసన వస్తున్నట్లు గుర్తించారు. అక్కడ ఎలుకల సంచారాన్ని కూడా అధికారులు గమనించారు. హైటెక్ సిటీలోని 'కోల్ స్పార్క్'లో ఫంగస్ పట్టిన 22 కిలోల వేరుశెనగలు, 25 కిలోల మిరియాలు, 8.9 కిలోల జీడిపప్పును స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. 'కాంచీ కేఫ్'లో సీలింగ్‌పై సాలెగూళ్లు, పాడైన ముడిసరుకులు ఉన్నట్లు గుర్తించారు. ఇన్‌ఆర్బిట్ మాల్‌లోని 'అమ్ ఆహా తెలుగు కిచెన్'లో ఎలుకలు కొరికిన మయోనైజ్ ప్యాకెట్లు, ఆహార పదార్థాల్లో బొద్దింకలు ఉన్నట్లు తనిఖీల్లో బయటపడింది. అదే మాల్‌లోని 'ఫ్యూజన్ 9/ఆమ్నిషియా స్కై బార్'లో ఎలుకల విసర్జన ఆనవాళ్లు, ఫంగస్ పట్టిన క్యారెట్లను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. తీవ్రమైన ఉల్లంఘనలు కాకుండా సరిదిద్దాల్సిన లోపాలు ఉన్నట్లు గుర్తించిన ఆరు సంస్థలకు టీజీ సేఫ్ అధికారులు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. మాదాపూర్‌లోని రామేశ్వరం కేఫ్, గచ్చిబౌలిలోని ఇష్టా (విరుంత ఫుడ్స్), సాహిబ్స్ బార్బెక్యూ, పక్కా లోకల్, గచ్చిబౌలి హోటల్ షాదాబ్, షా ఘౌస్ రెస్టారెంట్లు ఈ జాబితాలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ సంస్థల్లో తీసుకున్న పారిశుధ్య చర్యలను పరిశీలించేందుకు రీ-ఇన్‌స్పెక్షన్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరిస్థితుల్లో మెరుగుదల లేకపోతే తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. టీజీ సేఫ్ స్పెషల్ టీమ్స్ నిర్వహించిన ఈ తనిఖీల్లో హోటల్ అవసా, మినర్వా గ్రాండ్, 63 డిగ్రీస్ మోడర్న్ రీజినల్ బఫే వంటి సంస్థలను కూడా పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఆహార భద్రతా ప్రమాణాలు, వంటగది పరిశుభ్రత, ముడిసరుకుల నిల్వ, ఆహార పదార్థాల గడువు, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలను తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా ఉన్న ఆహార పదార్థాల నుంచి శాంపిళ్లు సేకరించి ల్యాబ్‌లకు పంపించినట్లు అధికారులు వెల్లడించారు. వాటి పరీక్షల ఫలితాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. రెస్టారెంట్లలో ఆహారం తీసుకునే ముందు పరిశుభ్రత, ఆహార నాణ్యత, ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ వంటి అంశాలను గమనించాలని నిపుణులు హితవు పలుకుతున్నారు. ఒకవైపు అధికారులు తనిఖీలు చేసి ఉల్లంఘనలను గుర్తిస్తున్న సమయంలోనే.. మరోవైపు వారి ఆదేశాలు జారీ చేసిన సంస్థలు తిరిగి కార్యకలాపాలు కొనసాగిస్తే ప్రజారోగ్య పరంగా ఆందోళన కలిగించే పరిస్థితి ఏర్పడుతుందని చెబుతున్నారు. లైసెన్సులు సస్పెండ్ చేసిన తర్వాత కూడా నిబంధనలు ఉల్లంఘిస్తూ కార్యకలాపాలు కొనసాగించే సంస్థలపై సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయపడుతున్నారు.

# అధికారమే లక్ష్యంగా కమలం పావులు

హైదరాబాద్, సెప్టెంబర్ 27, దక్షిణాదిలో అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతున్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాజకీయాలపై ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయిలో సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసేందుకు హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకున్నది. ఇందులో భాగంగా తెలంగాణ బీజేపీ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ఐదుగురు ప్రముఖులతో కూడిన ప్రత్యేక నాయకత్వ కమాండ్ స్ట్రక్చర్‌ను తెరపైకి తెచ్చింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ప్రకటించిన ఈ సంస్థాగత మార్పులు రాజకీయ వర్గాల్లో ఆసక్తి కలిగిస్తు న్నాయి .అయిదుగురి కమాండ్ స్ట్రక్చర్‌లో రాజకీయ వ్యవహారాలు చూసేందుకు ముగ్గురు, సంస్థాగత బాధ్యతలు నిర్వర్తించేందుకు ఇద్దరు సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. రాజకీయ వ్యవహారాల వైపు నుంచి చూస్తే.. కర్ణాటకకు చెందిన ఎమ్మెల్యే అభయ్ పాటిల్, రేఖా శర్మలు కో-ఇన్‌చార్జ్‌లుగా కొనసాగుతున్నారు. ఇక తెలంగాణ ఇన్‌చార్జ్‌గా సునీల్ బన్సాల్ పైన పార్టీ అధిష్ఠానం మరోసారి నమ్మకం ఉంచి అదే స్థానంలో కొనసాగించింది. ఇక సంస్థాగత విభాగం బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించిన బీజేపీ హైకమాండ్, మధుకర్‌ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు రాష్ట్ర ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీగా నియమించింది. ఖమ్మం ప్రాంతానికి చెందిన ఆర్ఎస్ఎస్ కార్యకర్త అయిన మధుకర్ కు మధ్యప్రదేశ్ బీజేపీ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీగా పనిచేసిన అనుభవం ఉంది. ఇకపై హైదరాబాద్ కేంద్రంగా తన బాధ్యతలు నిర్వర్తించనున్నారు. అలాగే రాష్ట్ర జాయింట్ జనరల్ సెక్రటరీగా దాశరథిని నియమించారు. ఆయన వరంగల్ కేంద్రంగా పనిచేయనున్నారు. జాతీయ జనరల్ సెక్రటరీ బి.ఎల్.సంతోష్ వర్గానికి చెందిన నేతలుగా వీరికి పార్టీలో బలమైన గుర్తింపు ఉంది. తెలంగాణలో ఇటీవలి పరిణామాలు, మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో బీజేపీ ఈ సరికొత్త ప్రయోగానికి తెరలేపింది. ఒకవైపు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదగాలని చూస్తున్న కాషాయ పార్టీకి, క్షేత్రస్థాయిలో అంతర్గత సమన్వయ లోపం పెద్ద సవాలుగా మారుతోంది. ఈ నేపథ్యంలో రాజకీయ వ్యవహారాలు, సంస్థాగత పటిష్టతను వేర్వేరుగా విభజించి వేర్వేరు కేంద్రాల నుంచి పర్యవేక్షించాలని హైకమాండ్ భావించింది. రెండు తెలుగు రాష్ట్రాలపై ప్రత్యేకంగా ఫోకస్ పెడుతున్న బీజేపీ, రాబోయే ఎన్నికల నాటికి కేడర్‌లో జోష్ నింపేందుకుఈనాయకత్వపునర్వ్యవస్థీకరణ దోహదపడుతుందనిఅంచనావేస్తోంది. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న సమర్థులైన నేతలకు కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీలో క్రమశిక్షణను మరింత కఠినతరం చేయాలని చూస్తోంది. అయితే రాష్ట్ర నాయకత్వానికి, జాతీయ స్థాయి నుంచి నియమితులవుతున్న ఈ కమాండ్ స్ట్రక్చర్‌కు మధ్య సమన్వయం ఏ మేరకు కుదురుతుంది.. క్షేత్రస్థాయిలో ఇది పార్టీకి ఏ విధమైన ఫలితాలను ఇస్తుంది.. అనేది వేచి చూడాలి.

# మూడో ఉపఎన్నిక తప్పదా...

హైదరాబాద్, సెప్టెంబర్ 28, తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలలో తొలి వికెట్ కింద ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మీద అనర్హత వేటు పడింది. దీంతో దీని ఉప ఎన్నిక ఎప్పుడు ప్రకటిస్తారో అన్న ఉత్కంఠ నెలకొన్నది. నిబంధనల ప్రకారం ఖాళీ అయిన ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాలి. ఈ లెక్కన 2027 మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో ఉప ఎన్నికలు జరగవచ్చని భావిస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో స్పీకర్ ఖైరతాబాద్ సీటు ఖాళీ అయిందని ఎన్నికల సంఘానికి త్వరలో సమాచారం అందించనున్నారు. ఆ తర్వాత ఎన్నికల కమిషన్ ఉప ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తుందని తెలుస్తోంది! ఈ ఏడాది డిసెంబరులో గుజరాత్, వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చిలో గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గుజరాత్ ఎన్నికలతో పాటు, లేదా మిగతా రాష్ట్రాల ఎన్నికలతో పాటు ఖైరతాబాద్ ఎన్నిక నిర్వహిస్తారని భావిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంతో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్ విజయం సాధించారు. ఆ తర్వాత జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించాడు. ఇప్పుడు పార్టీ ఫిరాయింపుల నేపథ్యంలో ఖైరతాబాద్ ఉప ఎన్నిక రావడంతో ఎవరు గెలుస్తారు అన్న ఉత్కంఠ మొదలైంది. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఎన్నికలకు సిద్ధం అని అనర్హత వేటు పడిన దానం నాగేందర్ ప్రకటించారు. ఎన్నికలు నాకు కొత్త కాదు. ఖైరతాబాద్ నా కోట. ప్రజల మద్దతు ఉంది అని దానం అంటున్నారు. అనర్హత వేటు పడిన స్థానం, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడేళ్ల తర్వాత వస్తున్న ఎన్నిక కాబట్టి బీఆర్ఎస్ ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. 2028 ఎన్నికల్లో వచ్చేది తమ ప్రభుత్వమేనని అంటున్న బీజేపీ కూడా దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ఉప ఎన్నికల షెడ్యూల్ వెలువడితే తప్ప అభ్యర్థులు ఎవరు అన్నది తేలుతుంది.

# బస్సు బోల్తా. విద్యార్థులు క్షేమం



జోగులాంబ గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మానవపాడు మండలం బోరవెల్లి వద్ద విద్యార్థులతో వెళ్తున్న ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. బస్సు వేగంగా వెళ్తున్న సమయంలో అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాద సమయంలో బస్సులో 37 మంది విద్యార్థులు వున్నారు. అదృష్టవశాత్తూ వారంతా ఎలాంటి గాయాలు లేకుండా బయటపడ్డారు. వీరంతా తమిళనాడు సేలంలోని హోలీక్రాస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు.

# విద్యుత్ ఉద్యోగిపై కర్రతో దాడి

విద్యుత్ వినియోగదారుడు, విద్యుత్ ఉద్యోగిపై దాడి చేసిన ఘటన సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరి గింది. వివరాల్లోకి వెళితే ..సరూర్ నగర్ పోచమ్మబాగు చెందిన శివ నివా సంలో ఓ ఫేజ్ కరెంటు రాకపోవ డంతో ఆదివారం ఉదయం సంబం ధిత అధికారులకు ఫిర్యా దు చేశాడు. అదే సమయంలో విద్యుత్ అధికా రులు మరో పనులపై ఉన్న నేప థ్యంలో వీరి ఇంటి కరెంటు సరఫ రాను పునరుద్ధరించడంలో ఆలస్యం జరిగింది. దీంతో సదరు వినియోగదా రుడు ఫోన్ చేసి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదనే కోపంతో సరూర గర్ విద్యుత్ ఏఈ కార్యాలయానికి చేరుకుని ఆపరేటర్ శివ వాగ్వాదా నికి దిగాడు. ఈ సమాచారం అందు కున్న ఏఈతో పాటుగా గ్రీన్పార్కు కాలనీకి చెందిన విద్యుత్ ఉద్యోగి రాజి రెడ్డి సరూర్ నగర్ సెక్షన్ కార్యాలయా నికి చేరుకున్నారు. సమస్య ఏంటని ప్రశ్నిస్తున్న క్రమంలోనే వినియోగదా రుడు శివ తీవ్రమైన పదజాలంతో రాజిరెడ్డిని దూషించడంతో పాటు తీవ్ర ఆగ్రహానికి గురై ఓ కర్రతో రాజి రెడ్డిపై దాడి చేశాడు. దీంతో తీవ్ర గాయాలకు గురైన రాజిరెడ్డి సరూర్న గర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సరూర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు

హైదరాబాద్, సెప్టెంబర్ 28, తెలంగాణలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జీవో నెం.455, 456, 747, 92 కింద ఉన్న దరఖాస్తులను పరిశీలించి అర్హమైన కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మరోవైపు 22ం భూముల సమస్యల పరిష్కారంపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. జీవో 118, 76కు అనుగుణంగా చర్యలు చేపట్టామని, మిగిలిన సమస్యలను కూడా వేగంగా పరిష్కరిస్తామని వెల్లడించింది.రాష్ట్రంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న దరఖాస్తులను పరిశీలించి, అర్హమైన కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన విడుదల చేశారు. దశాబ్దాలుగా పరిష్కారం కాకుండా ఉన్న భూ వివాదాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వెల్లడించారు. జఒఅ పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి గతంలో జారీ చేసిన ఉత్తర్వుల అమలులో జాప్యం జరిగిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. 2016లో జీవోలు జారీ చేసినప్పటికీ అప్పట్లో వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉండిపోయాయని తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం తాజాగా మెమో నెం.48062 జారీ చేసినట్లు వెల్లడించారు. జీవో నెం.455, 456, 747, 92 కింద ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అర్హత కలిగిన ప్రతి కేసును సంబంధిత నిబంధనలు, అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల పరిశీలనలో భూమికి సంబంధించిన పత్రాలు, గతంలో జారీ చేసిన ఉత్తర్వులు, చట్టపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అర్హులైన భూ యజమానులకు నిబంధనల ప్రకారం పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.రాష్ట్రంలో భూములు 22ం నిషేధిత జాబితాలో ఉండటంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన హామీల మేరకు ఈ అంశాన్ని దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే 22ం సమస్యలకు సంబంధించి మూడు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. జీవో నెం.118, జీవో నెం.76కు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొంది. భూములు 22ం జాబితాలో ఉన్నప్పటికీ చట్టబద్ధమైన అనుమతులు కలిగిన కొన్ని ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు ఉన్న అడ్డంకులను తొలగించే చర్యలు చేపట్టినట్లు తెలిపింది. అయితే 22ం జాబితాలో ఉన్న ప్రతి భూమికి ఒకే విధమైన పరిష్కారం వర్తించదు. భూమి స్వభావం, యాజమాన్య పత్రాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, చట్టపరమైన అర్హతలను పరిశీలించిన తర్వాతే సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు అర్హులైన వ్యక్తుల సమస్యలను పరిష్కరించడం ఈ ప్రక్రియలో కీలకమని ప్రభుత్వం పేర్కొంటోంది.ఇప్పటికే తీసుకున్న నిర్ణయాలకు అదనంగా.. మిగిలిన 22ం భూ సమస్యలను కూడా వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఒక్కో కేసును పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు సూచించింది. జఒఅ, 22ం సమస్యల పరిష్కారంతో భూ యజమానులకు ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గడంతో పాటు, అర్హత ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం కానుంది. అయితే.. తాజా మెమో అమలు, దరఖాస్తుల పరిశీలన, సంబంధిత ఉత్తర్వుల ఆధారంగా కేసుల పరిష్కారం ఎలా సాగుతుందన్నది కీలకంగా మారింది.

# భార్యను రోకలి బండతో కొట్టి హత్య




హైదరాబాద్ హైదరాబాద్లోని చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధి (బాగ్లింగంపల్లి)లో దారుణం చోటుచేసుకుంది. తీవ్ర కుటుంబ కలహాల కారణంగా భార్యను భర్త రోకలి బండతో బాది దారుణంగా హతమార్చాడు. మృతురాలు తేజస్వి (28) భర్త ,కుప్పల నరేందర్ ఆర్టీసీ క్రాస్రోడ్స్‌ని ఒక హోటల్ పని చేస్తున్నాడు. ఈ దంపతులు సుమారు 4 నెలల క్రితమే బాగ్లింగంపల్లికి వచ్చారు. వీరికి 5 ఏళ్ల కుమారుడు (లోహిత్) ఉన్నాడు. ఆదివారం ఉదయం దంపతుల మధ్య కుటుంబ విషయమై తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆవేశంతో రగిలిపోయిన నరేందర్.. ఇంట్లోని రోకలి బండతో భార్య తలపై బలంగా బాదాడు. తలకు తీవ్ర గాయమై రక్తస్రావం కావడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న చిక్కడపల్లి ఇన్స్పెక్టర్ ఎల్. మధుబాబు బృందం ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేశారు.

# ఘన సన్మాన కార్యక్రమం



బద్వేల్ మండల ప్రజా పరిషత్ సభ్యులు, జిల్లా ప్రజా పరిషత్ సభ్యులు సర్పంచుల పదవీకాలం పూర్తయిన సందర్భంగా, బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో గల రాఘవేంద్ర గ్రాండ్ నందు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బద్వేల్ మున్సిపాలిటీ వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు సుందరరామిరెడ్డి అధ్యక్షుతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గౌరవ శాసన సభ్యురాలు శ్రీమతి డా. దాసరి సుధమ్మ , బద్వేల్ నియోజకవర్గ పరిశీలకులు,మాజీ ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లి మల్లికార్జున రెడ్డి , బద్వేల్ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి కూడా మాజీ చైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కడప అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు సింగసాని గురుమోహన్ , బద్వేల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ గోపాలస్వామి ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సింగసాని శివయ్య , బద్వేల్ కౌన్సిలర్లు బి.రమణ , ఆవుల శ్రీనివాసులు , రజిని ,. రామచంద్ర రెడ్డి , మన్యం సాంబశివ రెడ్డి శివ కోటి రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు ఇటీవల పదవీ విరమణ పొందిన సర్పంచులకు, ఎంపీటీసీ సభ్యులకు, జడ్పిటిసి సభ్యులకు సభాముఖంగా అభినందనలు తెలియజేయడం జరిగినది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి , కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు, పార్టీ సూచించిన ప్రతి అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు.పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేస్తూ, జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చేసే వరకు అవిశ్రాంతంగా పోరాడాలని నాయకులు పేర్కొన్నారు.అనంతరం ఇటీవల పదవీకాలం పూర్తి చేసుకున్న జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు సర్పంచులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అభిమానులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాడిపై వేటు తప్పదా...

హైదరాబాద్, సెప్టెంబర్ 28, పాడి కౌశిక్‌రెడ్డిపై అసెంబ్లీ ద్వారానే అనర్హత వేటు వేయించే యోచనలో కాంగ్రెస్ పార్టీ ఉందని బీఆర్ ఎస్ నాయకులు బహిరంగ వ్యాఖ్యలే చేస్తున్నారు. ఇదే జరిగితే.. ఖైరతాబాద్‌తో పాటు హుజూరాబాద్కు కూడా ఒకే సారి ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉందని అంచనా అంటున్నారు. అయితే.. దీనిని కాంగ్రెస్ పార్టీ కక్షపూరిత చర్య అని బీఆర్ ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. కాదు.. సభను అగౌరవపరి చిన వారిపై చర్యలు తీసుకుంటు న్నామని కాంగ్రెస్ చెబుతోంది. మొత్తంగా ఇప్పుడు పాడి చుట్టూ రాజకీయం మరోసారి రాజుకుంది.

ఏడాది బడ్జెట్ సమావేశాల సమయంలో పాడి కౌశిక్ రెడ్డి సభలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీఆర్ ఎస్ నుంచి గెలిచి.. కాంగ్రెస్‌కు మద్దతుగా మారిన మాజీ మంత్రి కడియం శ్రీహరి ప్రసంగిస్తున్న సమయంలో ఆయనను అడ్డుకోవడంతోపాటు.. "నువ్వు" అని ఏకవచనంతో సంబోధించారు. అంతేకాదు.. దుర్భాషలాడారన్నది కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణ. అంతేకాదు.. తనను కాల్చేస్తానని కౌశిక్ రెడ్డి బెదిరించినట్టు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కడియం ఆరోపిస్తున్నారు. దీంతో వ్యవహారం ముదిరిపోయి.. అసెంబ్లీ ఎథిక్స్ కమిటీకి ఈ విషయాన్ని రిఫర్ చేశారు. ప్రస్తుతం ఈ కమిటీ తీవ్రంగా శోధిస్తోంది. పాడిపై వచ్చిన ఆరోపణలు, ఆయన హావభావాలను వీడియోల రూపంలో కూడా పరిశీలన చేస్తోంది. కాగా.. ఇంతలోనే దానం వ్యవహారం ఒక కొలిక్కి వచ్చింది. దీంతో ఇప్పుడు పాడి విషయం మరింత సీరియస్ అయింది. ఎథిక్స్ కమిటీ తీసుకునే నిర్ణయం అత్యంత ముఖ్యంగా మారడంతో పాడిపై వేటు వేయించడమో.. లేక రాజీనామాకు సిఫారసు చేయడమో ఖాయమని అంటున్నారు ఎథిక్స్ కమిటీ అనేది రాజ్యాంగ బద్ధమైన కమిటీ కావడం, దీనికి స్పీకర్ అనుమతి ఉండడంతో ఈ కమిటీ నిర్ణయాన్నికోర్టుల్లో సవాల్ చేసేందుకు అవకాశం లేదని అంటున్నారు. పాడి అనర్హుడు కావడమో.. రాజీనామా చేయడమో తప్పదు. దీంతో హుజూరాబాద్‌కు కూడా ఉప ఎన్నిక తీసుకురావాలన్నది కాంగ్రెస్ ప్లాన్‌గా చెబుతున్నారు. దీనిని అడ్డుకునేందుకు బీఆర్ ఎస్ నాయకులు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా.. తను వివరణ ఇచ్చేందుకు ఆరు వారాలు గడువు ఇవ్వాలంటూ..పాడి కోరి మూడు వారాలైంది. దీంతో మరో రెండు వారాల్లోనే ఆయనపై నిర్ణయం వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది

# 2029 ఎన్నికల్లోగా మంగళగిరిలో ప్రతి గడపకు తాగునీటి కనెక్షన్

**భూగర్భ డ్రైనేజి, అండర్ గ్రౌండ్ గ్యాస్ కనెక్షన్ కూడా పూర్తి చేస్తాం**

**వచ్చే ఏడాది వంద పడకల ఆసుపత్రి ప్రారంభిస్తాం**

**మంగళగిరి నుంచే ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం పోటీ మొదలైంది**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి**

**మూడో విడత పట్టాల పంపిణీలో మంత్రి నారా లోకేష్**

**మన ఇల్లు ? మన లోకేష్ కార్యక్రమంలో 372మందికి శాశ్వత పట్టాలు**

తాడేపల్లి: మంగళగిరిలో 2029 ఎన్నికల లోపు ప్రతి గడపకి తాగునీటి కనెక్షన్, అండర్ గ్రౌండ్ గ్యాస్ కనెక్షన్, భూగర్భ డ్రైనేజి పూర్తిచేసే బాధ్యత నేను తీసుకుంటా, ఆనాడు ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉన్నానని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తాడేపల్లి మండలం కుంచనపల్లి శ్రీశ్రీనివాస కన్వెన్షన్స్ లో మన ఇల్లు ? మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా మంత్రి లోకేష్ చేతుల మీదుగా 372మందికి శాశ్వత పట్టాలు, పిఎంఎవై మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మంగళగిరిలో 100 పడకల ఆసుపత్రి ఇక్కడ ప్రజల దశాబ్ధాల కల. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎవ్వరూ ఊహించని రీతిలో రాష్ట్రంలోనే తొలిసారిగా ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. వచ్చే సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఆసుపత్రి పనులు పూర్తి చేసి ప్రజలకి అంకితం చేసే బాధ్యత మేం తీసుకుంటాం. మహానాడు కట్టకి రిటైనింగ్ వాల్, భూగర్భ డ్రైనేజి, తాగునీటి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం కావాలని ఎన్నికల సమయంలో అడిగారు. వాటిని ప్రణాళికా బద్ధంగా చేపట్టి, పూర్తి చేస్తాం. అత్యధిక మెజారిటీ నా బాధ్యత పెంచిందినేను మంగళగిరిలో పుట్టకపోయినా 2019లో మంగళగిరి నా సొంత ఊరుగా భావించి ఇక్కడ ఎమ్మెల్యేగా పోటీచేశా. ఇక్కడ ప్రజలను అర్థం చేసుకునేలోపే ఎన్నికలు అయిపోయాయి, 5300 ఓట్ల తేడాతో నేను ఆనాడు ఓడిపోయా. ఆ ఓటమి నాలో కసి పెంచింది. ఐదు సంవత్సరాలు కష్టపడి మీ మనసు గెలుచుకొని ఇక్కడనుంచే శాసనసభ్యుడిగా అసెంబ్లీకి వెళ్లాలని నిర్ణయించుకున్నా. ఎన్నికల ప్రచారంలో ఎన్ని ఓట్లతో నేను 2019లో ఓడిపోయానో, దానిపక్కన ఒక్క సున్నా పెట్టి ఆ మెజారిటీతో నన్ను గెలిపించాలని కోరా. మీరు నన్ను ఎంత ఎక్కువ మెజారిటీతో గెలిపిస్తే అంత బలం వస్తుంది, చంద్రబాబు, పవనన్నతో పోరాడి నిధులు తెస్తానని ఆనాడు హామీ ఇచ్చా. మీ ఆశీస్సులతో ఆంధ్రరాష్ట్ర చరిత్రలోనే టాప్-3 మెజారిటీతో విజయం సాధించా. నేను 53వేల మెజారిటీ అడిగితే, 92వేల ఓట్ల ఆధిక్యతతో నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించారు. మీరిచ్చిన మెజారిటీతో నా బాధ్యత పెరిగింది. ఆనాటి నుంచి అహర్నిశలు మంగళగిరి ప్రజల గురించే ఆలోచిస్తున్నా.

రూ.2వేల కోట్ల ఆస్తి పంపిణీ చేశాం

2019 ఎన్నికల సమయంలో అనేకమంది నాయకులు మంగళగిరి ప్రజల ఇంటిపట్టాల సమస్యపై హామీ ఇవ్వాలని నన్ను కోరారు. ఆనాడు సమస్య అర్థం కాకపోవడంతో నేను హామీ ఇవ్వలేకపోయా. గత ఎన్నికల్లో గడపగడపకు వచ్చినపుడు దశాబ్దాలుగా ఇక్కడే జీవిస్తున్న వారితో మాట్లాడాక సమస్య అర్థమైంది. సొంత ఇల్లు ఒక ఎమోషన్. కుటుంబమంతా చెమటోడ్చి కష్టపడి ఇల్లు కట్టుకున్నారు. అధికారులు, రాజకీయ నాయకులు ఆ ఇల్లు మీది కాదు, రేపు మాపో ఇక్కడ నుంచి వెళ్లిపోవాలని ప్రతిక్షణం భయపెట్టే పరిస్థితి ఆనాడు ఉండేది. దానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే ఆనాడు నేను హామీ ఇచ్చారు. మూడోవిడత సుమారు 400 మందికి శాశ్వత పట్టాలు కల్పిస్తున్నది మీ కూటమి ప్రభుత్వం. బట్టలు పెట్టి పసుపు,కుంకుమలతో పట్టాలు ఇస్తానని ఆనాడు ఇచ్చిన హామీ ఈరోజు నిలబెట్టుకుంటున్నా. మొదటి విడతలో 3,002, రెండోవిడతలో 2,670, మూడోవిడతలో 388 పట్టాలు కలిపి మొత్తం సుమారు రూ.2వేల కోట్ల విలువ ఆస్తికి ప్రజలకు శాశ్వత హక్కులు కల్పించింది ప్రజాప్రభుత్వం.రాష్ట్రానికి దిక్సూచిగా మంగళగిరి

మోడల్‌మంగళగిరి మొదటిపెట్టిన ప్రక్రియ ఈరోజు యావత్ రాష్ట్రవ్యాప్తంగా అమలవుతోంది. మంగళగిరిలో పట్టాల సమస్యను నేను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినపుడు ఆంధ్రప్రదేశ్ లో ఈ సమస్య ఎక్కడున్నా పరిష్కరించాల్సి ఉందని ఆయన నాతో చెప్పారు. అధికారులు, నాయకుల కనీసం ఒక్క గ్లాసు మంచినీరు కూడా తీసుకోకుండా ఇళ్లకు వెళ్లి వివరాలు తీసుకున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు మేమంతా ఒక పట్టుదల, కమిట్ మెంట్ తో పనిచేస్తున్నాం. మంగళగిరిలో వేసిన పునాది ఆంధ్ర రాష్ట్రానికి దిక్సూచిగా మారింది. ఇటీవల విశాఖపట్నంలో 29వేల పట్టాలను ప్రజాప్రభుత్వం ప్రజలకు అందించింది. త్వరలో విజయవాడలో కూడా మరో 24వేలమందికి అందించబోతోంది. ఇది గౌరవ ముఖ్యమంత్రి గారికి పేదల పట్ల ఉన్న కమిట్ మెంట్.

# సీఐ అహ్మద్ అలీ కుటుంబాన్ని పరామర్శించిన విజయవాడ సీపీ..



ఏలూరు జిల్లా గోపన్నపాలెంలోని సీఐ అహ్మద్ అలీ ఇంటికి విజయవాడ పోలీస్ కమిషనర్ చేరుకుని నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరపున, పోలీస్ శాఖ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు..

విజయవాడ సీపీతో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు నేడు గోపన్నపాలెం చేరుకుని అహ్మద్ అలీ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరిగేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు..

# నకిలీ లాభాల వల.. రూ.3.73 కోట్లకు టోకరా!

## (సీహెచ్. ప్రతాప్)

రూ.20 వేలతో మొదలైన పెట్టుబడి.. చివరకు రూ.3.73 కోట్ల నష్టంగా మారింది! అధిక లాభాల ఆశ చూపిన సైబర్ నేరగాళ్లు హైదరాబాద్‌కు చెందిన 40 ఏళ్ల ప్రైవేటు ఉద్యోగిని నకిలీ ఆన్‌లైన్ పెట్టుబడి పథకంలోకి దించి భారీగా మోసగించారు. దాదాపు తొమ్మిది నెలల వ్యవధిలో ఆయన 1,107 లావాదేవీల ద్వారా రూ.3,73,66,634 బదిలీ చేశారు. వెబ్‌సైట్ మూతపడిన తర్వాతే తాను మోసపోయినట్లు గుర్తించారు.

హస్తినాపురం అగ్రికల్చర్ కాలనీకి చెందిన బాధితుడికి గత ఏడాది డిసెంబరులో సామాజిక మాధ్యమం ద్వారా పెట్టుబడులకు సంబంధించిన ఓ లింక్ వచ్చింది. దాన్ని తెరిచిన అనంతరం 'జోషి' పేరుతో ఓ వ్యక్తి ఫోన్ చేసి ఆన్‌లైన్ స్టాక్ మార్కెట్ పెట్టుబడులతో ఆరు నుంచి ఎనిమిది నెలల్లో భారీ లాభాలు వస్తాయని నమ్మించాడు. అతడి సూచనలతో ఓ వెబ్‌సైట్‌లో ఖాతా తెరిచిన బాధితుడు 2026 జనవరి 4న రూ.20 వేలతో తొలి పెట్టుబడి పెట్టారు.

వెబ్‌సైట్‌లో పెట్టుబడి మొత్తంతోపాటు బోనస్‌లు, లాభాలు పెరుగుతున్నట్లు కనిపించడంతో ఆయన మరింత డబ్బు పెట్టడం ప్రారంభించారు. నేరగాళ్లు సూచించిన వివిధ బ్యాంకు ఖాతాలకు తన వద్ద ఉన్న పలు ఖాతాల నుంచి నగదు బదిలీ చేశారు. ఇలా తొమ్మిది నెలల్లో 1,107 లావాదేవీలు జరిగాయి.

పెట్టుబడి మొత్తం భారీగా పెరిగిన తర్వాత డబ్బును వెనక్కి తీసుకునేందుకు ప్రయత్నించారు. అయితే గడువు ముగియకముందే నగదు ఉపసంహరించుకుంటే బోనస్‌లో గణనీయమైన మొత్తాన్ని కోల్పోతారని వెబ్‌సైట్‌లోని చాట్‌బాట్ ద్వారా సమాచారం ఇచ్చారు. దీంతో మరికొంతకాలం వేచి చూశారు.

చివరకు సెప్టెంబర్ 17న వెబ్‌సైట్ పనిచేయడం నిలిచిపోయింది. దీంతో అనుమానం వచ్చిన బాధితుడు తాను భారీ మోసానికి గురైనట్లు గుర్తించి సెప్టెంబర్ 21న జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదు పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. తెలంగాణ సైబర్ భద్రతా విభాగం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. నగదు ఏయే ఖాతాలకు వెళ్లింది, వాటి వెనుక ఉన్న వ్యక్తులు ఎవరు, నకిలీ వెబ్‌సైట్‌ను ఎవరు నిర్వహించారనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది.

తెరపై కనిపించే లాభాలు నిజమైనవని నమ్మితే నష్టం తప్పదు. అధిక రాబడి హామీ ఇచ్చే పెట్టుబడులపై అప్రమత్తత లేకపోతే.. జీవితకాల సంపాదనే సైబర్ నేరగాళ్ల చేతుల్లో ఆవిరయ్యే ప్రమాదం ఉంది.

# నాగోల్ లో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర సమావేశం



రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర సమావేశం నాగోల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైద్రాబాద్ జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ సెక్రటరీ వి. లక్ష్మణ్ నాయక్ పర్యవేక్షణలో బాల భటులు పాల్గొని ముఖ్య అతిథికి గాడ్ ఆఫ్ హానర్ తో స్కార్ఫ్ వేసి గౌరవ వందనం తో స్వాగతం పలికారు , ఈ కార్యక్రమములో సెంట్ థెరీసా బాలికల పాఠశాల గైడ్ కెప్టెన్ , అనిత , జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్, వి. రాములు నాయక్, ప్రభుత్వ పాఠశాల , అమీర్ పేట విద్యార్థులు పాల్గొన్నారుSTU TS నాయకులు రామ్ సుబ్బారావు, షద్రక్ , రమేష్ , మల్లికార్జున్ రెడ్డి , శౌరీ,కృష్ణా రెడ్డి మరియు B. మధు అమీర్పేట మండలం నుండి పాల్గొన్నారు.

### రద్దు చేసిన చట్టాన్ని ఇప్పుడు వాడుతున్నారు

హైదరాబాద్ పార్లమెంట్ రద్దు చేసిన బ్రిటిష్ యాక్ట్–1922తో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మా మీద కేసులు నమోదు చేస్తుందని బీఆర్ఎస్ నేత క్రిశాంక్ అన్నారు. నా ఇంటి తాళాలు పగలగొట్టి, కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురి చేసి, నా కూతురును పరీక్ష రాయడానికి వెళ్లనివ్వకుండా 50 మంది పోలీసులు హల్చల్ చేశారు. రద్దు చేసిన బ్రిటిష్ చట్టాన్ని ఇప్పుడు వాడడం అంటే లా అండ్ ఆర్డర్ ఫెయిల్ అయినట్లేనని అన్నారు.రూ.650 కోట్ల కుంభకోణంలో మంత్రి పొంగులేటి ఇంటిపై ఈడీ రైడ్స్ చేసి రెండేళ్లు అయినా ఎందుకు చర్యలు తీసుకోలేదు.. దీని మీద రేవంత్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి కదా అని అన్నారు.

# పితృ దేవతల పండుగ..విశిష్టత




హైద్రాబాద్ సెప్టెంబర్ 28: ప్రతి సంవత్సరం భాద్రపదంలో వచ్చే మహాలయ పక్షాలకు హిందువుల సంస్కృతి–ఆచారాలలో విశిష్టమైన స్థానమున్నది. స్మృతి కౌస్తుభంలో ఈ విశేషమైన పితృ పక్షం భాద్రపద బహుళ పాడ్యమి నుంచి ఆశ్వయుజ పాడ్యమితో 15 రోజులు ముగుస్తుందని చెప్పబడింది. ఇది వేదకాలం నుంచి కొనసాగుతున్న సదాచారం. మనలో చాలా మంది గయా శ్రాద్ధం పెట్టాం కదా అని వార్షిక తద్దినాలు పెట్టడం మానేస్తున్నారు. అది శాస్త్ర సమ్మతం కాని విషయమని గ్రహించాలి. ఏటా తద్దినం పెట్టడం వలన పితరుల ఆశీర్వాద బలం వలన జాతకుని అయుష్షు పెరుగుతుందని చాలా మందికి తెలియదు. అందుకే వారి కోసం కాకున్నా కర్త తన ఆరోగ్య–ఆయుష్షుల కోసమైనా వార్షిక శ్రాద్ధాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మానరాదు. వార్షిక శ్రాద్ధము పెట్టని కర్తకి, అతడి సంతానానికి ఆయుష్షు–ఆరోగ్యము రెండూ సరిగా ఉండవు.

సాధారణమైన శ్రాద్ధదినానికి వీటికి ఎంతో వ్యత్యాసం ఉన్నది.

సాధారణ శ్రాద్ధములో మూడు తరాలకి చెందిన పితృవులకి మాత్రమే శ్రాద్ధభోజనం దక్కుతుంది కానీ మహాలయ పక్షాల లో చేసే శ్రాద్ధ కర్మవలన కర్తకి అతడి భార్యకు సంబంధించిన ఏడు తరాల పితురులు మాత్రమే కాక, కర్త ––అతడి భార్య తాలూకు గతించిన గురువు లకు, బీరకాయ పీచు సంబంధం కలిగిన పితరులకు, అనాధ మరణం పొందిన కర్తకి సంబంధం లేని పితరులకు సైతం శ్రాద్ధ 'కావ్యము' పితరులకు ఇచ్చే పిండాన్నమును గవ్యము అంటారు, దేవతలకు ఇచ్చే వాటిని 'కావ్యము' అని అంటారు, అందుతుంది. కనుకనే కొంచం శ్రమ అయినా మహాలయపక్షాలలో శ్రాద్ధకర్మను చేసి తీరాలి అని శాస్త్రం కట్టడి చేస్తోంది.

ఒకప్పుడు అమృతమథనం జరగక పూర్వం ఒక భాద్రపద బహుళ పాడ్యమి నాడు మొదలైన దేవాసుర యుద్ధంలో అనేక మంది దేవతలు మరణిం చారు. ఈ యుద్ధంలో దేవతల తరపునుంచి అనేక మంది ఋషులు, పుంగవులూ కూడా పాల్గొని ప్రాణాలు విడిచారు. కృష్ణపక్ష అమావాస్య నాటికి ఆ యుద్ధం ముగిసి అసురులు విజేతలుగా నిలిచారు. యతులు, ఋషులు, దేవతలు మరణించిన ఈ పదిహేను రోజుల పక్షము యుద్ధపు దినాలను అప్పట్లో యతి మహాలయమని, శస్త్రహత మహాలయమని పిలిచారు. నాటి నుంచి మహాలయపక్షము ఒక ఆచారంగా, యుగ ప్రారంభం–యుగాంతము మధ్య జరిపే 'షణ్ణవతి' అనబడే 96 రకాల శ్రాద్ధ కర్మ దినాలలో ఒకటిగా చేర్చ బడటం జరిగింది. ఆ విధంగా మహాలయ పక్షపు కర్మలు మన నైమిత్తిక కర్మలలో ఒక ప్రధాన భాగమైనాయి.

పితృవులు మన మనోజ్ఞాపకాలలోనే కాక మన భూ–కాలం లో కూడా సంచరిస్తారు. వివాహం చేసుకొని సంతానవంతులు అయ్యేది కూడా పితృవుల ఋణం తీర్చుకోడానికే!

మనుస్మృతి అధ్యాయం ఒకటి, శ్లోకం 66 ఇలా అన్నది.

"పిత్రే రాత్రాహానిమాసః, ప్రవిభాగస్తు పక్షయోః కర్మచేష్టా స్వహాః, కృష్ణః, శుక్లస్వప్నాయ శర్వరీ"...

అంటే కృష్ణ పక్షము వారికి పగలు, శుక్ల పక్షము రాత్రి, వారికి ఇష్టమైన తిథి అమావాస్య ఎందుకయ్యింది అంటే అది వారికీ పనులు చేసుకునే పగటికాలం మాత్రమే కాదు సూర్య చంద్రులు కలిసే తిథి కూడా. అంటే సూర్యుడైన పర మాత్మ– చంద్రుడైన జీవాత్మలు ఏకం అయ్యే తిథి. అంటే కర్త తన మనసును జీవాత్మ చనిపోయిన పితరుని శ్రాద్ధ దినానికి ముందు రోజు నుంచే తలుస్తూ ఉండాలని, పితృవుల లోకంలో శుక్లపక్షంలో సూర్యుని కాంతి సోకదు కనుక అది వారికీ రాత్రి. దీనికి భిన్నంగా కృష్ణపక్షంలోని 15 రోజులూ ఆ లోకం లో సూర్యుని వెలుగు ప్రసరిస్తుంది. ఇలాంటి మరిన్ని ఆసక్తికరమైన విషయాలు తెలుసుకోవాలంటే ఫేస్బుక్ పై డైలీ విష్ పేజీని ఫాలో అవ్వండి... అమావాస్య లోని మన పగలు 12 గంటల సమయం పితృవుల లోకంలో మధ్యాన్నమ్ అపర్ణాహం. కనుక శ్రాద్ధం అపర్ణాహం వచ్చిన తరువాతనే భోక్తలకి భోజనం వడ్డిస్తారు.

పితరులు ఎక్కడ నివశిస్తారు?...

"ఉదన్వతీ ద్యౌరవమా, పీలుమతీతి మధ్యమా?ఉ? తృతీయా హాప్రద్యౌరితి, యస్యాం పితరే ఆసతే"

–అధర్వణవేదం, 18–2–2 అధర్వణవేదం 18–2–2 మంత్రం ప్రకారం భూమిపై భాగం మూడు విభాగాలుగా ఉంది. ఇందులో మొదటి భాగం 'ఉదన్వతి' అంటే వర్షాలు కురిపించే మేఘాలు ఉండే భాగం. రెండోవది 'పీలుమతి' అంటే సూర్యుని కిరణాలలోని 'ఫోటా నులు' మాత్రమే ఉండే భాగం. ఇది పసుపు రంగులో ఉండ టానికి కారణం ఫోటానుల రంగు పసుపు కావడమే. ఇక్కడ జల రేణువుల ఆనవాళ్లు మచ్చుకైనా ఉండవు. దీనిపైన ఉండే భాగం పేరు 'ప్రద్యో'. ఇది తెల్లని నక్షత్ర కాంతి కలిగిన తేజో మండలం. ఇందులోనే మన పితరులు నివశిస్తుంటారు. ఇందుకు అధర్వణ వేదంలోని 'విధూర్ధ్వభాగే పితరోవసంతి' అనే వాక్యం ప్రామాణికముగా నిలుస్తోంది.

"యే శతం మనుష్యాణామానందా:సఏకః, పిత్రూణాం జితలోకలోకానామానందః"

–బృహదారణ్యకోపనిషత్లోని 4–3–33 మంత్రం.

అంటే మనం వందసార్లు ఆనందిస్తే పితరులకు అది ఒక ఆనందంతో సమానం. ఇందులో 'జితలోక' అంటే చంద్రుని కంటే పైన ఉండే భాగమని అర్థం. అంటే తారా మండలము పితరులు ఉండే స్థానం అని ఈ ఉపనిషత్ స్పష్టం చేస్తోంది.

భోక్తలుగా విప్రులే ఎందుకు?

దేవతా యజ్ఞంలో కానీ, పితృదేవత తంతులో కానీ కేవలం బ్రాహ్మణుల ద్వారా మాత్రమే హవ్య–కావ్యములు అనే ఆహా రాన్ని స్వీకరిస్తారు. ఇందుకు ప్రామాణికం మనకి మనుస్మృతి, అధ్యాయము–1, శ్లోకం 95లో కనిపిస్తోంది.

అది ఇలా అంటోంది–

"యస్యాస్యేన సదాశ్నన్తి,హవ్యాని త్రిదివౌకసః కవ్యానిదైవ పితరః, కిం భూత మధికం తతః"

–అధర్వణ వేదం4–34–8 /9–5–19మంత్రాలు సైతం దీనిని బలపరుస్తున్నాయి. అసలు భోక్తలు తాము భుజించిన శ్రాద్ధ భోజనాన్ని ఏ విధంగా మన పితరులకు చేరవేస్తారు అన్నదే ఇక్కడ అసలైన శాస్త్రీయ మైన సందేహం. బ్రాహ్మణుల జీర్ణకోశంలోని వైశ్వానర అగ్ని ఎవరో కాదు సాక్షాత్ ఆ అగ్ని దేవుడైన హవ్యవాహనుడే.

ప్రతి ఏటా తద్దినం పెట్టాలి...

మాసిక–సంవత్సరీక, జల తిల తర్పణాదులతో పితరులకు తనకి భౌతికమైన సంబంధం తీరిందంటాము, కానీ వారితో మన ఆత్మిక సంబంధం ఇంకా కొనసాగుతున్నందున ఏటా శ్రాద్ధ క్రియ జరపాల్సిందే, మహాలయ పక్షములలో వారిని గుర్తు చేసుకోవలసిందే అంటోంది శ్రాద్ధకల్పం అనే గ్రంథం. నాడీ గ్రంథాలలో గురుగ్రహం జీవుడిగా చెప్పారు. శని భగవా నుని ఆయుష్కారకునిగా కూడా పేర్కొన్నారు.కర్త యొక్క ప్రపితామహుడు ముత్తాత–ఆదిత్య రూపీ శాశ్వత మైన మోక్షాన్ని పొందలేడు. ఈ కారణంగా ఏటా తద్దినాలు పెడుతూ ఉండవలసినదే. మనలో చాలా మంది గయా శ్రాద్ధం పెట్టాం కదా అని వార్షిక తద్దినాలు పెట్టడం మానేస్తున్నారు. అది శాస్త్ర సమ్మతం కాని విషయమని గ్రహించాలి. ఏటా తద్దినం పెట్టడం వలన పితరుల ఆశీర్వాద బలం వలన జాత కుని ఆయుష్షు పెరుగుతుందని చాలా మందికి తెలియదు. అందుకే వారి కోసం కాకున్నా కర్త తన ఆరోగ్య–ఆయుష్షుల కోసమైనా వార్షిక శ్రాద్ధాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మానరాదు. వార్షిక శ్రాద్ధము పెట్టని కర్తకి, అతడి సంతానానికి ఆయుష్షు–ఆరోగ్యము రెండూ సరిగా ఉండవు.

కాకికి – పితరులకి సంబంధం?...

శని భగవానుడు వాయు–భూ తత్వాలకి ప్రతీక మకరం–భూ తత్వమూ/ కుంభం– వాయు తత్వము. అసలు సహజంగానే శని వాయుగుణ ప్రధానుడు. వృద్ధులైన పితరులకి కారకుడు. పితరులు వాయు స్వరూపులు.

ఈ కారణంగా కాకి భుజించే కాకి పిండము అత్యంత వేగంగా పితరులను చేరుతుంది. కాకికి పిండం పెట్టడం అనేది పంచ మహాయజ్ఞాలలో ఒకటైన భూతబలి కిందకు కూడా వస్తుంది.

# లక్ష 55 వేలకు లడ్డును దక్కించుకున్న డాక్టర్ నిఖిల్



హైద్రాబాద్ (కూకట్పల్లి): కూకట్పల్లిలోని బాలాజీ నగర్ కాలనీలో ఎక్స్ ఫ్లోజన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను 1,55,555/– రూపాయలకు వేలం పాటలో కూకట్పల్లి బాలాజీ నగర్ కాలనీకి చెందిన డాక్టర్ నిఖిల్ సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నిఖిల్ మాట్లాడుతూ ప్రజలు, యువతతో సంబంధాలను పెంపొందించడం ప్రజా విశ్వాసాన్ని చూరగొనడం ప్రజల మధ్య యువత మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఫ్లోజన్ యూత్ కమిటీ సభ్యులు నీరజ్, వినీల్, సాయి శ్రీనివాస్, అఖిల్, శివ, ప్రణవ్, అరుణ్ మొదలగు యువత మరియు ప్రొఫెసర్ లిల్లీ మేరి, మహాలక్ష్మి, పావని, అనిత, సునీత రాజేశ్వరి, మాధవి, దుర్గ తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# విద్యార్థుల భవితకు బాసటగా ఎమ్మెల్యే అమిలినేని కళ్యాణదుర్గం వీధుల్లో సైకిళ్ల సైన్యం!

కరణం చిక్కప్ప పాఠశాల మైదానంలో 1500 మందికి ఉచిత సైకిళ్ల పంపిణీ ఖత్వ హాయంలో మనం చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ ప్రజల దగ్గరకి వెళ్లి ఓటు అడిగే హక్కు మనకు ఉందని, ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంగా కలిసికట్టుగా ముందుకు వెళ్లి ప్రతి ఒక్క అభ్యర్థి గెలుపు కోసం కృషిచేసి గెలిపించుకొని, 2029లో కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిగా చేసుకొని కోడూరు గడ్డ వైఎసిపి అడ్డాగా మరొక్కసారి నిరూపించుకుందామని అన్నారు. కూటమి నాయకులు గ్రామాల్లోకి వెళితే వాళ్లని తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఏవైనా సూచనలు సలహాలు ఉంటే మాకు తెలియజేస్తే అందరం కూర్చుని సమిష్టిగా మాట్లాడుకొని ముందుకు వెళదామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పంజం వేణుగోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సిహెచ్. రమేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండల నాగేంద్ర, జిల్లా కో ఆప్షన్ సభ్యులు అన్వర్ భాష, జడ్పిటిసి రత్నమ్మ, ఎక్స్ ఎంపీపీ కనుపర్తి ఈశ్వరయ్య, మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గునిశెట్టి రమేష్, ముస్లిం మైనార్టీ స్టేట్ సెక్రటరీ ముజీబ్, రాఘవరాజు పురం మాజీ శివాలయం చైర్మన్ రవిచంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామ రాజు, జిల్లా యూత్ సెక్రటరీ దమ్ము రఘు, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ రాజా పాల్గొన్నారు

## నీట మునిగిన కాకినాడ ప్రొక్లెయిన్పై పరిశీలించిన అధికారులు

కాకినాడగాడేరు డ్రైయిన్ పొంగడంతో కాకినాడ నీట మునిగింది. మూడు రోజులుగా నీటి ముంపులోనే ప్రజలు వుండిపోయారు. కాకినాడ నగరంలో ముంపులో ఉన్న ఇందిరమ్మ కాలనీలో కమిషనర్, తహసీల్దార్, ఇతర అధికారులు బాధితుల వద్దకు జేసీబీపై వెళ్లారు. 48, 49 డివిజన్లు ఇంకా నీటిలోనే వుండిపోయాయి.

# ఘనంగా కోటి పార్థివలింగార్చన మహోత్సవం...



లింగాల ఘనపూర్ 28: లింగాల ఘనపూర్ మండలం కళ్లెం గ్రామంలో స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయములో జిల్లెల్ల శ్రీవాణి , మహిళా మండలి ఆధ్వర్యంలో కోటి పార్థివలింగార్చన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మహిళా భక్తులు శాస్త్రోక్తంగా దీపారాధన, కలశస్థాపన, గణపతి పూజ, గౌరీపూజ, నవగ్రహ ఆరాధన నిర్వహించారు.

అనంతరం భక్తులు పుట్టమన్నుతో 108 పార్థివ లింగాలను స్వయంగా తయారు చేసిపంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, భస్మార్చన, పుష్పార్చన, బిల్వార్చనలతో విశేష పూజలు జరిపించారు. కార్యక్రమంలో పూజాదికాలు నిర్వహించిన బాసర అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ మాట్లాడుతు.. బాసర క్షేత్రంలోని ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయం ఈశాన్య భాగంలో కోటి పార్థివలింగ స్తూపాన్ని నిర్మించామని తెలిపారు.

భక్తులు తయారు చేసిన ఈ శివలింగాలను ఆ స్తూపంలో నిక్షిప్తం చేయనున్నట్లు పేర్కొన్నారు. పార్థివ లింగాల తయారీకి ఆసక్తి గల మహిళా బృందాలు 9948332032 నంబరును సంప్రదిస్తే ఉచితంగా పుట్టమన్నును అందజేసి పూజాదికాలు చేయిస్తామని వెల్లడించారు. మరియు ఈ బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయ విస్తీర్ణత కు గాను స్థలము కొనగోలు చేస్తున్నామని , 5116 ఒక గజం, దాతలు భూదానంగా ఇవ్వవచ్చని కోరగా కళ్లెం గ్రామస్తులు శారద ,మహేశ్వరి ,శైలజ, రాణి , హైమ, దుర్గాభవాని, లక్ష్మీ, రజిత , కావ్య, ఎఉమాదేవి, తదితరులు భూదానం కి సహకరిస్తామని వాగ్దానం చేసినారు

ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు, ఘణపురం మండల గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ప్రపంచంలో 'ఐటీ చట్టం" అంటే ఏమిటి?

## భారత సుదర్శన్, సీనియర్ జర్నలిస్ట్ & విశ్లేషకులు



హైద్రాబాద్ సెప్టెంబర్ 28:ఈ రోజుల్లో ఉదయం లేచిన క్షణం నుండి రాత్రి పడుకునే వరకు మన జీవితం స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్, డిజిటల్ లావాదేవీలతోనే ముడిపడి ఉంది. టీ కొట్టు దగ్గర ఇచ్చే ఐదు రూపాయల నుంచి, ఆన్‌లైన్ షాపింగ్, బ్యాంకింగ్, సోషల్ మీడియా వరకు ప్రతీదానికీ డిజిటల్ మాధ్యమాలపైనే ఆధారపడుతున్నాం. సాంకేతికత మన జీవితాలను ఎంత సులభతరం చేసిందో, అంతేస్థాయిలో కొత్త రకం ముప్పులను, ప్రమాదాలను కూడా మన ముంగిట్లోకి తెచ్చిపెట్టింది. నిన్నటివరకు దొంగతనం అంటే ఇంట్లోకి చొరబడి నగలు, డబ్బులు ఎత్తుకెళ్లడం. కానీ నేడు, మనం ఇంట్లో ప్రశాంతంగా కూర్చున్నా సరే, చేతిలో ఉన్న ఫోన్ ద్వారానే మన అకౌంట్లు ఖాళీఅయిపోతున్నాయి

?ఇలాంటి డిజిటల్ యుగంలో మనల్ని కాపాడేందుకు ప్రత్యేకమైన ఐటీ చట్టాలు, రక్షణ వ్యవస్థలు ఉన్నప్పటికీ... మెజారిటీ ప్రజల్లో వీటిపై సరైన అవగాహన లేకపోవడమే సైబర్ నేరగాళ్లకు పెద్ద ఆయుధంగా మారుతోంది.

?ఈ రోజుల్లో జరుగుతున్న సైబర్ నేరాలను గమనిస్తే, అవన్నీ కేవలం సాంకేతిక లోపాల వల్ల జరగడం లేదు; మనుషుల అమాయకత్వాన్ని, భయాన్ని, ఆశను ఆసరాగా చేసుకుని జరుగుతున్నాయి. బ్యాంకు ప్రతినిధులమని చెప్పి ఓటీపీలు అడగడం, పార్సెల్ వచ్చిందని చెప్పి లింకులు పంపడం, తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తామని ఆశచూపి డేటాను దొంగిలించడం, సోషల్ మీడియాలో పరిచయాలు పెంచుకుని బ్లాక్‌మెయిల్ చేయడం... ఇలా రోజుకో కొత్త రూపంలో నేరగాళ్లు దాడి చేస్తున్నారు. ఇక్కడ మనం గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయమేమిటంటే---డిజిటల్ ప్రపంచంలో ఎవరూ కూడా సంపూర్ణ రక్షణలో లేరు. ఒక్క చిన్న అజాగ్రత్త మన ఆస్తిని, గౌరవాన్ని ప్రమాదంలో పడేస్తుంది.

?మన దేశంలో డిజిటల్ ప్రపంచాన్ని క్రమబద్ధీకరించడానికి, ఆన్‌లైన్ లావాదేవీలకు చట్టబద్ధత కల్పించడానికి, సైబర్ నేరాల నుండి పౌరులకు రక్షణ ఇవ్వడానికి ప్రత్యేకమైన శాసనాలు ఉన్నాయి. ఆన్‌లైన్ మోసాలు, హ్యాకింగ్, గోప్యతా భంగం, సోషల్ మీడియా వేధింపులు వంటి చర్యలు తీవ్రమైన నేరాల కిందకే వస్తాయి. అయితే, చాలామంది బాధితులు "మనకేం తెలుస్తుందిలే?", "పోలీసుల చుట్టూ తిరగాలా?" అనే భయంతో లేదా అవగాహన లేమితో సైలెంట్‌గా ఉండిపోతున్నారు. ఇది నేరగాళ్లకు మరింత బలాన్నిస్తోంది.

?ఏదైనా సైబర్ మోసం జరిగినప్పుడు కాలయాపన చేయకుండా వెంటనే స్పందించడం చాలా అవసరం. మోసం జరిగిన తొలి కొన్ని గంటలు అత్యంత కీలకమైనవి. బ్యాంక్ ఖాతాలు ఖాళీ అయినా, ఆన్‌లైన్ వేధింపులకు గురైనా భయపడకుండా సరైన వేదికలపై ఫిర్యాదు చేయాలి. ఆధారం లేకుండా ఏ లింక్‌పైనా క్లిక్ చేయకపోవడం, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోకపోవడం, డిజిటల్ భద్రతా నియమాలను పాటించడం వల్ల సగం సమస్యలను నివారించవచ్చు.

?సాంకేతికతను వాడటం ఎంత ముఖ్యమో... దాని సరిహద్దులు, దాగి ఉన్న ప్రమాదాలు, మనకున్న రక్షణల గురించి స్పృహ కలిగి ఉండటం అంతకంటే ముఖ్యం. సాంకేతికతను సరైన రీతిలో వినియోగిస్తూ, అప్రమత్తతతో వ్యవహరించినప్పుడే డిజిటల్ ప్రపంచంలో మనం సురక్షితంగా ఉండగలము.

?అసలు ఈ ఐటీ చట్టం ఎలా పుట్టుకొచ్చిందో తెలుసుకోవడం కూడా ఎంతో ఆసక్తికరం. 1990ల చివర్లో ఇంటర్నెట్ యుగం వేగంగా విస్తరిస్తున్న సమయంలో, ఐక్యరాజ్యసమితి (UNCITRAL) ఇ-కామర్స్ కోసం ప్రపంచవ్యాప్తంగా ఒక నమూనా చట్టాన్ని సూచించింది. దాని ఆధారంగానే, డిజిటల్ లావాదేవీలకు, ఇ-సంతకాలకు చట్టబద్ధత కల్పిస్తూ భారత పార్లమెంట్ 2000 మే నెలలో 'ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్'ను ఆమోదించింది. అప్పటివరకు కేవలం కాగితాల మీద సంతకాలకే పరిమితమైన మన చట్టపరమైన వ్యవస్థ, ఆ క్షణం నుంచే డిజిటల్ యుగంలోకి అడుగుపెట్టింది. కాలక్రమేణా సాంకేతికత మారినట్లే, ఈ చట్టంలోనూ అనేక కీలక మార్పులు వచ్చాయి. మరి ఆ విశేషాలు, నేటి సమాజంలో జరుగుతున్న వింతైన సైబర్ నేరాల వెనుక ఉన్న చట్టపరమైన అంశాలను రాబోయే వ్యాసాలలో ఒక్కొక్కటిగా విశ్లేషించుకుందాం!

# వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గా సాయి



వికారాబాద్ సెప్టెంబర్ 28:జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఎన్నికల అధికారి శ్రీనివాస్ తెలిపారు. ముందుగా 15 మంది మేనేజింగ్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఇందులో సాయి చౌదరి, గంటా దాలినాయుడు, డాక్టర్ సత్యనారాయణ గౌడ్, సుధాకర్ రెడ్డి, లిల్లీ మేరి,వర్ధిని, శ్రీహరి, యమ్ బసవరాజ్, వేణుగోపాల్, జి బసవేశ్వర్, చిప్ప బసవరాజ్, కరణం లక్ష్మీ కాంతారావు, దోమ వెంకటేష్, పి ధర్మయ్య, బలిజ రమేష్ ఉన్నారు వీరందరూ కలిసి జిల్లా చైర్మన్ గా సాయి చౌదరిని, వైస్ చైర్మన్ గా గంటా దాలినాయుడు, జిల్లా జనరల్ సెక్రెటరీ గా డాక్టర్ సత్యనారాయణ గౌడ్, కోశాధికారిగా సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బలిజ రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

# ప్రజావాణికి ఆరు అర్జీలు

## సమస్యల పరిష్కారానికి చర్యలు



రామాయంపేట మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 6 అర్జీలు అందినట్లు మండల ఎంపీడీవో షాజీలోద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించి 1 ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 2 పోలీస్ శాఖకు సంబందించి 1 ఆర్టీసీకి సంబంధించి 1 రైల్వే అండర్‌పాస్‌కు సంబంధించి 1 అర్జీ వచ్చినట్లు తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపించి ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అయన సూచించారు

# ఆటలు మన శరీరాన్ని ఆరోగ్యంగా మనసును ఉత్సాహంగా ఉంచుతాయ

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కలకొండ రవీందర్ రెడ్డి



కోహెడ సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కోహెడలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఎఎఫ జిఎఫ్ అండర్ 19 వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మరియు ఎస్జీఎఫ్ జిల్లా కన్వీనర్ కలకొండ రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ. ఆటలు కేవలం సమయం గడపడానికి మాత్రమే కాదని, ఇవి మన శరీరాన్ని ఆరోగ్యంగా, మనసును ఉత్సాహంగా ఉంచుతాయి. ఆటల ద్వారా మనలో ఐకమత్యం, నాయకత్వ లక్షణాలు, మరియు క్రమశిక్షణ పెరుగుతాయని,గెలుపు ఓటముల కంటే మనం ప్రదర్శించే క్రీడా స్ఫూర్తి చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బందెల సుజాత- బాలకిషన్ హాజరై ఆమె మాట్లాడుతూ. జిల్లా స్థాయి క్రీడలు మన ప్రాంతంలో జరగడం ఆనందదాయకమని క్రీడా స్ఫూర్తిని అందరూ పాటించి రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయికి ఎంపిక కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ అండర్ 19 ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏం.సమ్మయ్య, ఉమ్మడి జిల్లా నుండి వివిధ కళాశాలలో పిడిలు, ఇన్చార్జిలు, అధ్యాపకులు, క్రీడాకారులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలి



**సిద్దిపేట ప్రజాబలం ప్రతనిధి:** సిద్దిపేట గ్రామాలు మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఈ మధ్య కురిసిన వర్షాల వలన దోమలు వృద్ధి చెంది డెంగి కేసులు పెరిగే అవకాశం ఉన్నందున గ్రామాలు మరియు మున్సిపాలిటీలలో యాంటీ లార్వా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యటించి డ్రైడే కార్యక్రమాల సక్రమంగా జరిగేలా చూడాలని అన్నారు. చేయూత పింఛన్ల మంజూరు సంబంధించి ప్రతి మండలంలో 5 నుండి 10% అప్లికేషన్లను ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని అన్నారు. ఈనెల నేడు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు జిల్లాలో సమావేశం నిర్వహించనున్న అందుకు సంబంధించిన పూర్తి సమాచారంతో అధికారులు హాజరుకావాలని అన్నారు. అక్టోబర్ 1నుండి జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వారి ధాన్యాన్ని సేకరించినందుకు ముందస్తుగా అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమశాతం కొలిచే యంత్రాలు,తూకం యంత్రాలు,తాలు తీసే యంత్రాలు సిద్ధం చేసుకోవాలని,టార్పాలిన్లు, గన్ని బ్యాగులు, త్రాగునీరు, షెడ్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే త్వరలో సిద్దిపేట జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమం ఉంటది కాబట్టి అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ భవ్య, వివిధ శాఖల జిల్లా అధికారుల తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ భూములను కబ్జాదారుల నుంచి కాపాడండి

### - కొంగర కుర్దు గ్రామ రైతుల విజ్ఞప్తి

నకిలీ దస్తావేజులు సృష్టించి వ్యవసాయ భూములను రైతుల నుంచి బలవంతంగా లాక్కుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని పచ్చని పొలాలను పరిరక్షించాలని కొంగర కుర్దు గ్రామ రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతులు భూపాల్ రెడ్డి, పన్నాల యాది రెడ్డి, సమ్మి రెడ్డి కృష్ణా రెడ్డిలు మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కొంగర కుర్దు గ్రామంలోని 32 సర్వే నెంబర్ల పరిధిలో గల వ్యవసాయ భూములను గత 35 సంవత్సరాలుగా తాము వ్యవసాయం చేసుకుంటున్నట్లు తెలిపారు. కాగా గత రెండు నెలలుగా కొందరు భూ కబ్జాదారులు బినామీ పేర్లతో నకిలీ ఓ ఆర్ సి లను సృష్టించి కబ్జాకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఈ విషయంపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్, కందుకూరు ఆర్డీవో, మహేశ్వరం ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. కబ్జాదారులతో స్థానిక రెవెన్యూ అధికారులు, పోలీసులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు కుమ్మక్కై పచ్చని పొలాలను కబ్జాదారుల హస్తగతం చేస్తున్నారని ఆరోపించారు. అధికారుల అండదండలతో రాత్రికి రాత్రే వ్యవసాయ పొలాల్లోకి అక్రమంగా చొరబడుతున్న కబ్జాదారులు పొలాలను నాశనం చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి కబ్జాదారుల ఆగడాలను అరికట్టడంతో పాటు తమకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# పేదల పెన్నిధి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలే మా బలం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 28(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం కొత్లాపూర్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శ్రీ చామల లక్ష్మి మాధవరెడ్డి , రేషన్ డీలర్ శ్రీ రాణి మల్లికార్జున్ , వార్డు మెంబర్లు రంజుల్ ఏసయ్య , యువ నాయకుడు శీలపల్లి నవీన్ ,కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ చాకలి భాగ్యమ్మ, శివరాజ్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు నీలి ప్రభు, విష్ణు వర్ధన్ రెడ్డి , దిగవాల్ లింగప్ప, తదితరులు పాల్గొన్నారు..

ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ యువ నాయకుడునవీన్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు మరియు ఏ ఒక్కరికి ఇల్లు ఇయ్యలేదు ఏ ఒక్కరికి కరెంటు బిల్లు మాఫీ ఇవ్వలేదుఅని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే లక్షల రేషన్ కార్డులు పేదలకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందేఅని స్మార్ట్ కార్డు పంపిణీ సందర్భంలో తెలిపారు.

# చక్నవాడిలో తెలంగాణ ఖటిక్ సమాజ్ ఆధ్వర్యంలో రెండు రోజుల ప్రజాసేవా శిబిరం



హైదరాబాద్ : ఆరే-ఖటిక (ఖటిక్) సంఘం, ఆరే ఖటిక సూర్యవంశీ సంఘం, చక్నవాడి, గోషామహల్ సహకారంతో 29 మరియు 30 సెప్టెంబర్ 2026 తేదీలలో ఎ.కె. భవన్, చందన్‌వాడి (చక్నవాడి), గోషామహల్, హైదరాబాద్లో రెండు రోజుల ప్రజాసేవా శిబిరాన్ని నిర్వహించనుంది. రెండు రోజులూ ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు శిబిరం కొనసాగుతుంది.

ఈ కార్యక్రమం తెలంగాణ ఖటిక్ సమాజ్ ప్రగతి సమ్మేళన్ -- 0.2లో భాగంగా నిర్వహించబడుతోంది. సమాజ సభ్యులు మరియు సాధారణ ప్రజలకు అవసరమైన అనేక సేవలను ఒకే ప్రదేశంలో అందుబాటులోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని సంఘం నాయకులు తెలిపారు.

సంబంధిత శాఖలు మరియు అధీకృత సంస్థల లభ్యత, అనుమతులకు లోబడి ఆధార్ సేవలు, మీ-సేవ సేవలు, ఓటర్ ఐడీ సేవలు, ఆరోగ్య పరీక్షలు/ఆరోగ్య అవగాహన, LIC సేవలు, కోటక్ మహీంద్రా బ్యాంక్ ఖాతా ప్రారంభం మరియు బ్యాంకింగ్ మార్గదర్శకత్వం, ఆర్థిక అక్షరాస్యత, హోమ్ లోన్ మార్గదర్శకత్వం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన మరియు ఇతర ఉపయోగకరమైన ప్రజాసేవలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఇంతకుముందు 05-09-2026 మరియు 06-09-2026 తేదీలలో జియాగూడ, హైదరాబాద్లో హైదరాబాద్ సిటీ ఆరే-ఖటిక (ఖటిక్) సంఘం ఆధ్వర్యంలో రెండు రోజుల ప్రజాసేవా శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో సమాజ సభ్యులతో పాటు సాధారణ ప్రజలకు కూడా పలు ప్రజా సేవలు అందించబడ్డాయి.చక్నవాడిలో నిర్వహించ నున్న ఈ శిబిరం ద్వారా ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు మరియు వివిధ కార్యాలయాలను వ్యక్తిగతంగా సంప్రదించడంలో ఇబ్బందులు ఎదుర్కొనే వారికి ప్రయోజనం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు.చక్నవాడి, గోషామహల్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా. జితేందర్ రావు జన్మదిన వేడుకలు




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 28 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టి.వై.జె.ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు డా. తనుగుల జితేందర్ రావు, జన్మదిన వేడుకలు ఈరోజు సోమవారం కాప్రాలోని టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా జర్నలిస్టులు, యూనియన్ ప్రతినిధులు డా. జితేందర్ రావును గజమాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి కేక్ కట్ చేయించారు,జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన అభివృద్ధి కోసం డా. జితేందర్ రావు, చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. టి.వై.జె.ఎఫ్ అభివృద్ధికి, జర్నలిస్టుల ఐక్యతకు మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈసందర్భంగా టి.వై.జె.ఎఫ్




ఛాంబర్స్ కమిటీ చైర్మన్ పి.వి. ప్రభాకర్ రావు, తనకు అందిస్తున్న సహకారానికి డా. జితేందర్ రావు, కృతజ్ఞతలు తెలిపారు, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు,కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్, కోశాధికారి ఎల్. మమత, ఎగ్జిక్యూటివ్ సభ్యులు జగత్ కృష్ణ, షేక్ దస్తగిరి, మహమ్మద్ షకీల్ లడ్డు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, జాయింట్ సెక్రెటరీ భాగ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ తలారి ప్రకాశ్, జిల్లా ప్రతినిధులు నాగరాజు, ఈ.రాజు, మహేందర్, చంద్రకళ,తదితరులు పాల్గొన్నారు....

# ఫీల్డ్ డయాగ్నొస్టిక్ విసిట్ కార్యక్రమం

చాగలమర్రి మండలంలోని శెట్టివీడు మరియు గొడిగనూరు గ్రామాలలోని పొలాలను నంద్యాల ప్రాంతీయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు నీలిమ , రాఘవేంద్ర మరియు ఆళ్లగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ శేఖర్ స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ ఆధ్వర్యంలో " ఫీల్డ్ డయాగ్నొస్టిక్ విసిట్" కార్యక్రమంలో భాగంగా మినుము, మొక్కజొన్న, వరి మరియు వేరుశనగ పంటలను పరిశీలించడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో మినుము పంటలో రసం పీల్చే పురుగులు ఆశించకుండా ఇమిడాక్లోప్రిడ్ లేదా అక్టారా పురుగు మందును పిచికారి చేసుకోవాలని ఫలితంగా వైరస్ తెగులు వ్యాప్తి చెందకుండా ఉంటుందని తెలిపారు. అదే విధంగా వరి పంటలో నీటిని ప్రతీ వారం లేదా 15 రోజులకు ఒకసారి పూర్తిగా తీసివేసి పొలం ఆరిన తరువాత మళ్ళీ నీరు ఇవ్వాలని దీని ద్వారా సుడి దోమ వ్యాప్తిని తగ్గించవచ్చు అని తెలిపారు. వర్షాధార వేరుశనగ లేదా మినుము పంట సాగు చేసే రైతులు పంట బెట్ట పరిస్థితి ఎదురైనపుడు పొటాషియం నైట్రేట్ 10గ్రా లీ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. రైతులు సమగ్ర సస్య రక్షణ చర్యల ద్వారా సాగు చేయడం వలన నేల ఆరోగ్యం కాపాడటమే కాకుండా పెట్టుబడి తగ్గి మంచి నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. ఒ లు మంజుల మరియు రేవతి మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు ఉపేంద్ర, దేవేంద్ర మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు త్వరగా పరిష్కరించాలి

## కలెక్టర్ మను చౌదరి

## ప్రజావాణికి 111 అర్జీలు

మేడ్చల్ మల్కాజ్‌గిరి, సెప్టెంబరు 28:మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.



జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ



మొత్తం 111 అర్జీలు అందజేశారు. భూ సమస్యలు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, వ్యక్తిగత సమస్యలు, వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వినతులను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

అర్జీదారులతో కలెక్టర్ మను చౌదరి స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి అర్జీని నిర్దేశిత కాలపరిమితిలోగా పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.

### విద్యార్థుల కళా ప్రతిభకు ప్రశంసలు

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మల్కాజ్‌గిరిలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ ఫైన్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము స్వయంగా రూపొందించిన పెయింటింగ్స్‌ను ప్రదర్శించారు.

జిల్లా కలెక్టర్ మను చౌదరి పోర్ట్రెయిట్‌తో పాటు రైజింగ్ తెలంగాణ ఇతివృత్తంతో రూపొందించిన చిత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. విద్యార్థుల కళా ప్రతిభను కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ డి. విజయేందర్‌రెడ్డి అభినందించారు. యువతలోని సృజనాత్మకతను ప్రోత్సహించాలని, భవిష్యత్తులో వారు మరింత ప్రతిభావంతులైన కళాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

# పట్లూర్ గ్రామ సర్పంచ్ పరశురాం, కట్టిపాడు తాండ లోస్మార్ట్ కార్డులు పంపిణీ



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 28 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూరు గ్రామ సర్పంచ్ పరుశురాం ఆధ్వర్యంలో పట్లూరు గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన కట్టేపాడు తండాలో గ్రామ పెద్దల సమక్షంలో మహిళ సోదరులు వార్డు మెంబర్ గోవర్ధన్ సమక్షంలో స్మార్ట్ కార్డ్ పంపిణీ చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ పరశురాం తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నో ఏళ్ల నుండి నోచుకోలేని కొత్తవారికి రేషన్ కార్డు రావడం ఇందిరమ్మ ఇల్లు రావడం ఉచిత కరెంటు బిల్లు ఇవ్వడం ఇలా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కొక్కటిగా కార్యక్రమం అన్ని కూడా సజావుగా ప్రజల్లోకి పెద్దలు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలన్నీ నిర్వహించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ పరుశురాం తెలిపారు

# కంకర పోశారు మరిచారు అరిచేతుల్లో ప్రజల ప్రాణాలు

## నత్త నడుకన పనులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 28 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా** :అందోల్ మండలం సంగుపేట,నుండి యస్, ఇటిక్యాల, వరకు రోడ్డు మీద కంకర పోశారు మర్చిపోయారు. ఇటిక్యాలముదిమాణిక్యం,పోతిరెడ్డిపల్లి, సంగుపేట్, గ్రామ ప్రజలు జోగిపేట,కు వెళ్లి రావాలంటే వాళ్ళ ప్రాణాలు అరి చేతిలో పెట్టుకొని వస్తున్నారు, ఎందుకంటే కంకర పోశారు కాంట్రాక్టర్ మర్చిపోయారు. ఆరోడ్డుపైన ద్విచక్ర వాహనాలు తమ గ్రామాలకు వచ్చి వెళ్లేటప్పుడు చాలామంది కంకరలో రోడ్డులో పడిపోయారు. ఇంత జరిగిన కాంట్రాక్టర్ ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నాడో తెలియడం లేదు. పేరుకు మాత్రం రోడ్ అవుతుందని మాటలే కానీ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తెలుసుకో లేక పోతున్నారు.. ఎలాగైనా తొందరగా రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డు వేయాలని గ్రామ ప్రజలు వారి ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. ఈ గ్రామాల గర్భిణీలు హాస్పిటల్ వెళ్లాలంటే చాలా ఇబ్బంది బాధపడుతున్నారని అంటున్నారు. ఈ గ్రామాలకు రోడ్డు శాంక్షన్ అయింది అని సంబరపడుతున్న చుట్టుపక్కల గ్రామాలు ఇప్పుడు మాత్రం నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ కంకర పోసిన నుండి చాలామంది ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు ఈ రోడ్డుపైన బోర్ల చాలా పడ్డాయి. ఎలాగైనా తొందరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని చుట్టూ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు....

### అక్కన్నపేటలో రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

రామాయంపేట మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ శివారులో సోమవారం తెల్లవారుజామున విషాద ఘటన చోటుచేసుకుంది.అక్కన్నపేట రైల్వే ట్రాక్ పక్కన కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైలు కిందపడి ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు కామారెడ్డి రైల్వే ఎస్సై లింబాద్రి తెలిపారు.ఈ ఘటనలో మృతి చెందిన వ్యక్తి వివరాలు ఇంకా తెలియరాలేదని పేర్కొన్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తరలిస్తున్నట్లు వెల్లడించారు.మృతుడిని ఎవరైనా గుర్తించినట్లయితే వెంటనే కామారెడ్డి రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని తెలియపరచారు

# ఆరోగ్య సేవల్లో అలసత్వం వద్దు

## విధుల్లో నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు..

## డీఎంహెచ్ఓ డా. కె. ఆనంద్ హెచ్చరిక

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం సెప్టెంబర్ 28:** జిల్లాలో ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ఆనంద్ సూచించారు. జిల్లా స్థాయి ఆరోగ్య కార్యక్రమాల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ కార్యక్రమాల పురోగతిని ఆయన సమీక్షించారు. ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, వివిధ ఆరోగ్య కార్యక్రమాల అధికారులు పాల్గొన్నారు.



బస్తీ, పల్లె దవాఖానాల్లో వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని డా. ఆనంద్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు, సిబ్బంది విధుల నిర్వహణను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విధుల సమయపాలనపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత సమయాల్లో ప్రజలకు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

తల్లి, శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

మాతా, శిశు ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలని డీఎంహెచ్ఓ సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సంబంధించిన ఆరోగ్య వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి, నవీకరించాలని ఆదేశించారు. బాలికలకు హెచ్‌పీవీ టీకాలు పూర్తి స్థాయిలో అందేలా విద్యాశాఖతో సమన్వయం చేసుకుని అర్హులైన విద్యార్థులకు టీకాలు వేయించాలని సూచించారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన టీకాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

టీబీ, కుష్ఠుపై నిఘా పెంచాలి

క్షయ వ్యాధి నియంత్రణ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని డా. ఆనంద్ సూచించారు. అనుమానితులను గుర్తించడం, పరీక్షలు నిర్వహించడం, వ్యాధి నిర్ధారణ అయిన వారికి చికిత్స అందించడం, చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. డీబీటీ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని చెప్పారు. అనుమానిత కేసులను త్వరగా గుర్తించి పరీక్షలు నిర్వహించడం, నిర్ధారణ అయిన వారికి నిరంతర చికిత్స అందించడం, వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించడంపై దృష్టి సారించాలని ఆదేశించారు.

వ్యాధులపై నిరంతర నిఘా

జిల్లాలో వ్యాధుల పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. వివిధ అంటువ్యాధులపై నిరంతర నిఘా ఉంచి, అనుమానిత కేసులను సకాలంలో గుర్తించి వివరాలను వెంటనే నమోదు చేయాలని సూచించారు. అవసరమైన నియంత్రణ చర్యలను వేగంగా చేపట్టాలని ఆదేశించారు.

అసాంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమాన్ని ఉపకేంద్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. అధిక రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధులను ముందుగానే గుర్తించడం, పరీక్షలు, చికిత్స, తదుపరి పర్యవేక్షణలో నిర్లక్ష్యం లేకుండా క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవల్లో నిర్లక్ష్యాన్ని సహించబోమని డా. ఆనంద్ స్పష్టం చేశారు. విధుల పట్ల అలసత్వం వహించే అధికారులు, సిబ్బందిపై నిబంధనల ప్రకారం శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆరోగ్య సేవల విషయంలో నిర్లక్ష్యానికి సంబంధించిన సమాచారం అందితే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లాలో సిబ్బంది కొరతను త్వరలో అధిగమించేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ప్రజలకు వైద్య సేవలకు అంతరాయం కలగకుండా అవసరమైన మానవ వనరులను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఖాళీ పోస్టులను త్వరలో భర్తీ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు.

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు నిరంతరం అందేలా సమయపాలన, బాధ్యత, నాణ్యత, ప్రజలకు అందుబాటులో ఉండే సేవలకు ప్రాధాన్యం ఇస్తూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డా. ఆనంద్ సూచించారు.

# కలెక్టరేట్‌లో కిసాన్ మేళా

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం సెప్టెంబర్ 28:** జిల్లాలోని రైతులకు వ్యవసాయ సాంకేతికత, ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ అనుబంధ రంగాలపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 30న మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో కిసాన్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి కె. చంద్రకళ తెలిపారు. 'ఆత్మ' (అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ) ఆధ్వర్యంలో తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

కిసాన్ మేళాలో వ్యవసాయంతో పాటు ఉద్యానవన, పట్టు, మత్స్య తదితర అనుబంధ శాఖలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, విశ్వవిద్యాలయాలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్ల సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు. ఆయా రంగాలకు సంబంధించిన సాంకేతికత, ఉత్పత్తులు, సేవలను రైతులకు పరిచయం చేయనున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రభుత్వ, ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించనున్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో అందుబాటులో ఉన్న అవకాశాలపై సూచనలు ఇవ్వనున్నారు.

కిసాన్ మేళాలో జిల్లా కలెక్టర్, 'ఆత్మ' చైర్మన్, ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుమోహన్‌తో పాటు జిల్లా ప్రజాప్రతినిధులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. వ్యవసాయ శాఖకు చెందిన అధికారులు, ఏఓలు, ఏఈఓలు, అనుబంధ శాఖల అధికారులు, ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరుకానున్నారు.

జిల్లాలోని రైతులు పెద్ద సంఖ్యలో కిసాన్ మేళాకు హాజరై వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు అందించే సూచనలు, స్టాళ్ల ద్వారా లభించే సమాచారాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి కె. చంద్రకళ కోరారు.

# విద్యుత్ సౌదాలో మహా నిరసన సభ

## పదోన్నతుల్లో అన్యాయాలను

## అరికట్టాలని డిమాండ్

పదోన్నతుల్లో జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలని కోరుతూ ఖైరతాబాద్ లోని విద్యుత్ ప్రధాన కార్యాలయం విద్యుత్ సౌదాలో సోమవారం మహా నిరసన సభ ను నిర్వహించారు. రాష్ట్రంలో నలుమూలల నుంచి సుమారు 800 మంది ఉద్యోగులు నిరసన సభలో పాల్గొని అన్యాయాలను సరిచేయాలని ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘంఅధ్యక్షుడు డి.శ్యామ్ మనోహర్, సెక్రెటరీ జనరల్ రమేష్ మేడి, కార్యనిర్వాహక అధ్యక్షుడు కొమ్ము చంద్రయ్య మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎండీ ప్రభాకర్ రావు తీసుకొచ్చిన 954 టీఓ ఓ తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క ఉద్యోగికి అన్యాయం జరగకుండా పాత విధానాన్నే అమలు చేయాలని ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్నామని అన్నారు. ఈ సమస్య ను అప్పటి పిసిసి రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్కులకు సైతం విన్నవించినట్లు తెలిపారు. ప్రభుత్వంలో కొచ్చినా తమ సమస్య పరిష్కారానికి నోచుకోకపోవడం విచారకరమని అన్నారు.

ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్గలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను సారి చెయ్యాలని కోరారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి న్యాయబద్ధంగా పదోన్నతులు, అవకాశాలు రావాలన్నదే మా ఆకాంక్ష అని తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే శాంతియుత పద్ధతిలో నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం -

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 28 ( ప్రజాబలం ప్రతినిధి )** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఐ డి ఓ సి లో వస్త్ర పరిశ్రమ ప్రతినిధులతో నిర్వహించిన కీలక సమావేశంలో పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, ప్రభుత్వ విప్‌లు విజయ రమణారావు, వేముల వీరేశం, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌లతో కలిసి ఆయన పాల్గొన్నారు.









సమావేశంలో పవర్‌లూమ్ రంగం ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితులు, ఉపాధి అవకాశాలు, యార్న్ సఫలత మరియు మార్కెటింగ్ సదుపాయాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సిరిసిల్ల నేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు సంబంధించి రూ. 300 కోట్లకు పైగా పాత బకాయిలను ప్రభుత్వం ఇప్పటికే చెల్లించింది.జిల్లాలోని 132 మ్యాక్స్ ఎంఎసిఎస్ సంఘాలకు ఈ ఏడాది 6.33 కోట్ల మీటర్ల 'ఇందిరా మహిళా శక్తి' చీరల ఆర్డర్లతో పాటు, దాదాపు 37 లక్షల మీటర్ల స్కూల్ యూనిఫాం ఆర్డర్లను కేటాయించారు.నూలు కొనుగోలులో ఇబ్బందులు లేకుండా రూ. 50 కోట్లతో యార్న్ బ్యాంక్‌ను ఏర్పాటు చేసి, క్రెడిట్ సదుపాయంపై పరిశ్రమకు అందిస్తున్నట్లు వెల్లడించారు.కామన్ ఫెసిలిటీ సెంటర్ సి ఎఫ్ సి తో పాటు ఇతర అవసరమైన వసతుల కల్పన అంశాలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ మాట్లాడుతూ, స్థానిక ప్రతినిధులు సమావేశంలో లేవనెత్తిన అన్ని సమస్యలపై సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. కార్మికుల భవిష్యత్తుపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే మరిన్ని సానుకూల నిర్ణయాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ అధికారులు ఎన్. వెంకటేశ్వర్ రావు, ఇందుమతి, సంతోష్ మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం కుట్రలను తిప్పికొడతాం: కాంగ్రెస్ శ్రేణుల మండిపాటు

## ఈసీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం.




**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 28 (ప్రజాబలం ప్రతినిధి)**దేశంలోని ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టేందుకు బిజెపి నగ్నంగా కుట్రలు పన్నుతోందని కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. కేంద్రంలోని నరేంద్ర మోదీ, అమిత్ షాలకు తొత్తుగా మారి ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది.

రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన ప్రదర్శన చేపట్టాయి.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషనర్ తన ఒంటెద్దు పోకడలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ దేశవ్యాప్తంగా దాదాపు 13 వేల కోట్ల ఓటర్ల పేర్లను తొలగించారని తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం ఈ అక్రమాలను బహిర్గతం చేస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

ప్రతిపక్షాలను, ప్రాంతీయ పార్టీలను విచ్ఛిన్నం చేసేందుకు మోదీ సర్కార్ పన్నుతున్న కుట్రలను ప్రజల సాయంతో తిప్పికొడతామని హెచ్చరించారు.

జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, నాయకులు కత్తెర దేవదాస్, చల్ల హరికృష్ణ, ఆకునూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో ఘనంగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 19 ఏళ్ల సినీ ప్రస్థాన వేడుకలు

ఆళ్లగడ్డ తెలుగు చలనచిత్ర పరిశ్రమలో గ్లోబల్ స్టార్‌గా ఎదిగి, కోట్లాది మంది అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి విజయవంతంగా 19 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆళ్లగడ్డ మెగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో సోమవారం నాడు పట్టణంలోని రామలక్ష్మి థియేటర్ నందు ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లా స్పోక్ పర్సన్ షేక్ మాబూ భాష మాట్లాడుతూ చిరుత సినిమాతో మాస్ హీరోగా ప్రయాణం మొదలుపెట్టి, 'మగధీర'తో బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసి, రంగస్థలం తో నటుడిగా నూటికి నూరు మార్కులు తెచ్చుకుని చివరకు ఆర్ఆర్ఆర్ చిత్రంతో ఆస్కార్ వేదికపై ప్రపంచవ్యాప్తంగా మన తెలుగు సినిమా కీర్తిని సగర్వంగా నిలబెట్టిన ఘనత రామ్ చరణ్ కేవలం సినిమాలే కాకుండా, అనేక సామాజిక సేవా కార్యక్రమాలతో యువతకు ఆదర్శంగా నిలుస్తున్న మన రామ్ చరణ్ గారి 19 ఏళ్ల ప్రస్థాన వేడుకను ఆళ్లగడ్డలోని మెగా అభిమానులందరం కలిసి జరుపుకోవడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆళ్ళగడ్డ నియోజకవర్గ మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్ పసుల నరేంద్ర, రామ్ శెట్టి వెంకటసుబ్బయ్య ,దూదేకుల బాబు, గుర్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాస్ రివీల్ చేసిన 'రోమియో జూలియట్' మూవీ స్టోరీ గ్లింప్స్



హర్షిత్, విశాఖ ధిమాన్ జంటగా నటిస్తున్న యూత్‌ఫుల్ జెన్‌జెడ్ లవ్ డ్రామా 'రోమియో జూలియట్'. భార్గవ్ మాచర్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో వైవా హర్ష, సిరి హనుమంత్, ప్రసాద్ బెహరా, ప్రభాస్ శ్రీను, అజయ్ ఘోష్, అజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నవ రస ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సందీప్ ఎన్, వెంకటేశ్వరరావు చల్లగుల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గడ్డం రాకేష్ రెడ్డి, రుద్రదేవ్ మాడిరెడ్డి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

సాధారణంగా తెలుగు సినిమాలు ఫస్ట్ షో పడే వరకు కథను, కథలోని కీలక అంశాలను సీక్రెట్‌గా ఉంచుతాయి. అయితే 'రోమియో జూలియట్' మేకర్స్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించారు. సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు దాదాపు నాలుగు వారాల ముందే.. ఈరోజు చిత్రంలోని స్టోరీ రివీల్ వీడియోను విడుదల చేశారు. అక్టోబర్ 23, 2026న థియేటర్లలోకి రానున్న ఈ సినిమా కథలోని కోర్ పాయింట్‌ను ముందుగానే ప్రేక్షకులకు పరిచయం చేయడం టాలీవుడ్‌లో అరుదైన ప్రయత్నంగా చెప్పొచ్చు. తమ కంటెంట్, డిఫరెంట్ నెరేటివ్‌పై టీమ్‌కు ఉన్న నమ్మకాన్ని ఈ నిర్ణయం ప్రతిబింబిస్తోంది.

మరో ప్రత్యేకత ఏమిటంటే.. వరల్డ్ రెబల్స్ డే సందర్భంగా, రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజునే 'రోమియో జూలియట్' థియేటర్లలోకి రానుంది. ప్రభాస్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఈ స్టోరీ రివీల్ గ్లింప్స్‌ను విడుదల చేసి.. చిత్ర బృందానికి బెస్ట్ విషెస్ తెలిపారు.

గ్లింప్స్ విషయానికి వస్తే.. ఇందులో హీరో ఒక లోకల్ గన్ డీలర్‌ను కలసి ఓ ఆయుధాన్ని కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తాడు. ఓ అమ్మాయిని చంపాలనే ఉద్దేశంతో ఆ ఆయుధాన్ని కొనుగోలు చేయాలని చూస్తాడు. అక్కడి నుంచి కథ మోడరన్ రిలేషన్స్ చుట్టూ తిరిగే కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది. వన్ నైట్ స్టాండ్, హుక్‌అప్, ఫ్లింగ్, బెంచింగ్, సిట్యుయేషన్‌షిప్, బాయ్ బెస్టీ వంటి నేటి రిలేషన్‌షిప్ టెర్మ్స్‌ను హీరో వివరించే విధానం ఆసక్తికరంగా ఉంది. దీంతో 'రోమియో జూలియట్' ఒక సాధారణ లవ్ స్టోరీ కాదనే విషయం స్పష్టమవుతోంది.

ప్రస్తుత జెన్‌జెడ్ తరం ప్రేమను, రిలేషన్‌షిప్స్‌ను, గొడవలు, బ్రేకప్స్‌ను ఎలా చూస్తోంది? సిట్యుయేషన్‌షిప్స్, సోషల్ మీడియా, పబ్లిక్ బ్రేకప్స్, మారుతున్న రిలేషన్‌షిప్ అంశాలు కథలో కీలకంగా ఉండనున్నాయి. ముఖ్యంగా 18 నుంచి 25 ఏళ్ల వయసున్న యువతను టార్గెట్ చేస్తూ.. వాళ్లకు తెలిసిన భాష, రిలేషన్‌షిప్ డైనమిక్స్‌తో కథను తెరకెక్కించినట్లు గ్లింప్స్ చూస్తే అర్థమవుతోంది.

బోల్డ్ ప్రిమైజ్, కాంటెంపరరీ ట్రీట్‌మెంట్‌తో విడుదలైన ఈ స్టోరీ రివీల్ గ్లింప్స్ ఇప్పటికే ఆన్‌లైన్‌లో ఆసక్తిని పెంచుతోంది. జెన్‌జెడ్ రిలేషన్‌షిప్స్‌ను డిఫరెంట్ యాంగిల్‌లో చూపించే ప్రయత్నంగా 'రోమియో జూలియట్' ఆసక్తిని రేకెత్తిస్తోంది.

'రోమియో జూలియట్'కు భార్గవ్ మాచర్ల, ప్రశాంత్ రాఘుతి కథ అందించారు. గోపి సుందర్ సంగీతం సమకూరుస్తున్నారు. అభిరాజ్ నాయర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, యువ కిరణ్ ఎడిటింగ్. కార్తా ప్రొడక్షన్స్ ధీరజ్ పొనుగోటి, ప్రకీర్తి ఉప్పలపాటి ప్రొడక్షన్ డిజైన్.

తారాగణం: హర్షిత్, విశాఖ ధీమాన్, వైవా హర్ష, సిరి హనుమంత్, ప్రసాద్ బెహరా, ప్రభాస్ శీను, అజయ్ ఘోష్, అజయ్

# చిన్న సినిమాలను తొక్కిపెడితే ఊరుకోం : డైరెక్టర్ షిరాజ్ మెహదీ

### సినీ ఇండస్ట్రీలో మాఫియా రాజ్యమేలుతోంది
### అడుగడుగునా మోసం, దగా ఉంది
### ఎలాగైనా సినిమాను త్వరలో రీరిలీజ్ చేస్తాను



తెలుగు చిత్ర పరిశ్రమలో చిన్న సినిమాల పట్ల వివక్ష తీవ్రస్థాయికి చేరిందని, కష్టపడి నిర్మించిన చిత్రాలకు థియేటర్లు ఇవ్వకుండా ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లను నాశనం చేస్తున్నారని 'ఓ అందాల రాక్షసీ' మూవీ మేకర్, హీరో షిరాజ్ మెహదీ తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరి సహకారంతో, మంచి సాంకేతిక నిపుణులతో ఒక అద్భుతమైన చిత్రాన్ని నిర్మించానని, అయితే ఈ సినిమాను సరిగ్గా థియేటర్లలో విడుదల చేస్తే రికార్డులు బద్దలవుతాయని ధీమా వ్యక్తం చేశారు. సినిమా థియేటర్ల కేటాయింపులో ఎదురవుతున్న అన్యాయంపై ఇప్పటికే 40 కి పైగా ప్రెస్ మీట్లు, 50 ఇంటర్వ్యూలు ఇచ్చినట్లు తెలిపారు.

×"క్యూబ్, యుఎఫ్ఒలు దోపిడీ చేస్తున్నాయి"×

సెన్సార్ నిబంధనలు, ఏడీసీసీ ప్రాసెస్ పేరుతో చిన్న నిర్మాతల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని షిరాజ్ ఆరోపించారు. క్యూబ్, యుఎఫ్ఒ డిజిటల్ ప్రొవైడర్లు వారానికి రూ. 2,000 లో చేసే పనికి ప్రతి థియేటర్ నుండి రూ. 10 వేల నుండి ?12 వేల వరకు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ విధానం వల్ల చిన్న నిర్మాతలు కోలుకోలేని విధంగా నష్టపోతున్నారని తెలిపారు.

×ఫిల్మ్ ఛాంబర్ తీరుపై మండిపాటు×

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ చిన్న ప్రొడ్యూసర్లకు, డైరెక్టర్లకు అండగా నిలవకపోగా, నల్లుల లాగా నలిపేస్తోందని ధ్వజమెత్తారు. ఐనాక్స్, పివిఆర్, ఏషియన్ ఫిల్మ్స్ వంటి ప్రముఖ మల్టీప్లెక్స్ కాంప్లెక్స్‌లు మొదట థియేటర్లు ఇస్తామని చెప్పి, చివర్లో హ్యాండ్ ఇచ్చారని, దీనిపై చట్టపరంగా నోటీసులు ఇచ్చామని, హైకోర్టు నుండి సమన్లు కూడా వెళ్లాయని పేర్కొన్నారు.

×సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి×

సినిమా పరిశ్రమలో సాగుతున్న ఈ మాఫియా పోకడలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని, చిన్న సినిమాలకు తగిన రక్షణ కల్పించాలని వేడుకున్నారు. పరిశ్రమలో పనిచేసే డ్రైవర్లు, మేకప్ ఆర్టిస్టులు, టెక్నీషియన్లు, జూనియర్ ఆర్టిస్టుల సంక్షేమం కోసం హెల్త్ ఇన్సూరెన్స్ వంటి చర్యలు తీసుకోవాలని కోరారు. తనకు బెదిరింపులు వచ్చినా, ప్రాణాలు పోయినా సరే చిన్న సినిమాల హక్కుల కోసం తన పోరాటం ఆగదని, 100 ప్రెస్ మీట్లు, ర్యాలీలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. అంతిమంగా ఈ యుద్ధంలో విజయం సాధించి తీరుతానని, త్వరలోనే ప్రేక్షకుల ముందుకు 'ఓ అందాల రాక్షసీ' చిత్రాన్ని తీసుకొస్తానని ఆయన స్పష్టం చేశారు.

'ఓ అందాల రాక్షసీ' చిత్రానికి థియేటర్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరుగుతోందని, పరిశ్రమలోని పెద్దల వైఖరి వల్ల చిన్న సినిమాలు, చిన్న నిర్మాతలు దారుణంగా దెబ్బతింటున్నారని పలువురు సినీ, న్యాయ, రక్షణ రంగాల ప్రముఖులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న చిత్ర పరిశ్రమను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

×చిన్న ప్రొడ్యూసర్లను బలితీసుకుంటున్నారు: ప్రొడ్యూసర్ అహ్మద్×

సమావేశంలో ప్రొడ్యూసర్ అహ్మద్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. "పరిశ్రమలో చిన్న సినిమాలకు, చిన్న ప్రొడ్యూసర్లకు కనీస గౌరవం, అవకాశాలు దక్కడం లేదు. ఎంతో శ్రమించి, కోట్ల రూపాయలు వెచ్చించి తీసిన సినిమాలను థియేటర్లు ఇవ్వకుండా తొక్కిపెడుతూ ప్రొడ్యూసర్లను పూర్తిగా చంపేస్తున్నారు. ఈ రకమైన దోపిడీ వ్యవస్థ మారకపోతే చిన్న నిర్మాతలు తీవ్రంగా నష్టపోతారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

×మంచి సినిమాను బతికించండి: జబర్దస్త్ పార్థు×

జబర్దస్త్ పార్థు మాట్లాడుతూ.. "కంటెంట్ ఉన్న ఇంత మంచి సినిమాకు థియేటర్లు ఇవ్వకపోవడం నిజంగా విచారకరం. కష్టపడి తీసిన ఇలాంటి మంచి సినిమాలను ప్రేక్షకుల ముందుకు రాకుండా అడ్డుకోకండి. పరిశ్రమ నిలబడాలంటే ఇలాంటి చిన్న సినిమాలను ప్రోత్సహించి బతికించాలి" అని కోరారు.

ఫిలిం ఛాంబర్ స్పందించాలి.. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి: రిటైర్డ్ ఐఅఖ లక్ష్మణ్

రిటైర్డ్ ఐఅఖ లక్ష్మణ్ మాట్లాడుతూ.. "ఒక చిన్న సినిమాను తొక్కిపేస్తే దాని వెనుక ఉన్న ఎన్నో కుటుంబాలు రోడ్డున పడతాయి. 'ఓ అందాల రాక్షసీ' సినిమా చాలా బాగుంది. ఇలాంటి చిత్రాలకు ఫిల్మ్ ఛాంబర్ పెద్దలు పూర్తిస్థాయిలో సపోర్ట్ చేయాలి. ఈ సమస్యలన్నింటినీ అందరూ కలిసికట్టుగా ప్లాట్‌ఫామ్‌పైకి వచ్చి సినిమాటోగ్రఫీ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాలని సూచిస్తున్నాను" అని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న శైలజ కూడా చిత్రబృందానికి తన పూర్తి మద్దతు తెలిపారు.

×ఇండస్ట్రీలో 80% మాఫియా ఉంది.. అవగాహన లేకుండా రావద్దు: హైకోర్టు అడ్వకేట్, ప్రొడ్యూసర్ ఆర్.వి. రెడ్డి×

హైకోర్టు అడ్వకేట్, ప్రొడ్యూసర్ ఆర్.వి. రెడ్డి ఇండస్ట్రీలోని లోసుగులను, తన అనుభవాలను వివరిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సినీ పెద్దలు డబ్బులు తీసుకుని 200 థియేటర్లు ఇస్తామని చెప్పి కేవలం 60 థియేటర్లలోనే విడుదల చేయడంతో మేం రూ. 10 కోట్లు నష్టపోయాం. ఇండస్ట్రీ గురించి పూర్తిగా తెలుసుకోకుండా గుడ్డిగా రావడం మా లాంటి వారి తప్పే. కొత్తగా వచ్చే ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లు ఇండస్ట్రీ పరిస్థితులు తెలుసుకోకుండా బ్లైండ్‌గా రాకండి."

"ఈరోజు సినీ పరిశ్రమలో 80% మాఫియా ఏలుతోంది. కష్టపడి సంపాదించిన సొమ్మును దోచుకుంటున్నారు. అసలు ఇండస్ట్రీలో ఏం జరుగుతోంది? సినిమాకు ఎందుకు పెట్టుబడి పెడుతున్నారు? అనేది ముందుగా తెలుసుకోండి. ఈ రోజుల్లో రూ. 50 లక్షలు, కోటి రూపాయలతో సినిమా తీస్తామని చెప్పి చాలామంది మభ్యపెడతారు. కానీ థియేటర్లలో పెద్ద సినిమాగా రాణించాలంటే కనీసం ?50 కోట్లు లేనిదే కుదరని పరిస్థితి ఏర్పడింది. డైరెక్షన్, ప్రొడక్షన్, మెయిన్‌గా డిస్ట్రిబ్యూషన్ దగ్గరే అసలు ప్రాబ్లమ్ వస్తుంది. మనకు ఇండస్ట్రీ బేసిక్స్ తెలియకపోవడం వల్లే ఇదంతా జరుగుతోంది. అయితే కొత్త డైరెక్టర్లు మోసం చేయాలనుకోరు, వారు ఎలాగైనా ఎదగాలని కష్టపడతారు. కాబట్టి ప్రొడ్యూసర్లు ఇండస్ట్రీ మార్కెట్‌పై అవగాహన పెంచుకుని అడుగులు వేయాలి" అని ఆర్.వి. రెడ్డి హితవు పలికారు.

# తత్వం' మూవీలో నటించడం లక్కీగా ఫీలవుతున్నా : హీరోయిన్ దష్విక



కొత్త కథలు, వినూత్నమైన కథలకు తెలుగు ప్రేక్షకుల్లో మంచి ఆదరణ ఉంటుంది. సినిమా చూస్తున్నంత సేపు వాళ్లని ఎంగేజ్ చేయగలిగితే ఆ సినిమా చిన్నదైనా పెద్ద విజయాన్ని అందిస్తారు. ముఖ్యంగా మర్డర్ మిస్టరీ జానర్ సినిమాల్లో ఉండే ఉత్కంఠ, స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటుంది. ఇప్పుడు ఇదే కోవలో ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ కలిగించే అంశాలతో రాబోతున్న చిత్రం 'తత్వం'. దినేష్ తేజ్, దష్విక.కె హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో శీమకుర్తి వంశీ కృష్ణ , శ్వేత పసుపులేటీ ఈ చిత్రాన్ని నిర్మించారు. అక్టోబర్ 2న చిత్రం థ్రియేటికల్ విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా సోమవారం కథానాయిక దష్విక.కె. పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి.

మీ నేపథ్యం?

నా పేరు దష్విక.కె .నా స్వస్థలం వైజాగ్. ఇది నా తొలిసినిమా.. సినిమా హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వాలనే ప్రయత్నంలో ఉన్న టైమ్‌లో ఈ సినిమా అవకావం వచ్చింది. తత్వం.. అడిషన్స్ చేసి సెలక్ట్ చేశారు. గతంలో నేను హీరో విజయ్ దేవరకొండతో కలిసి ఓ వాణిజ్య ప్రకటనలో నటించాను.

తత్వంతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వడం ఎలా అనిపిస్తుంది?

ఫస్ట్ ప్రాజెక్ట్‌లోనే ఓ హీరోయిన్‌కు నటనకు స్కోప్ ఉన్న పాత్ర దొరకడం లక్కీగా ఫీలవుతున్నాను. నాకు ఈ మూవీలో కథ వినగానే ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఎమోషన్ ఉన్న పాత్ర ఇది.

ట్రైలర్ చూస్తే మీ పాత్రలో నెగెటివ్ షేడ్స్ కనిపిస్తున్నాయి?

నా పాత్రలో గ్రే షేడ్స్ ఉంటుంది. బట్ అందరికి నచ్చే పాత్ర అది. ఇంతకు మించి ఇప్పుడు రివీల్ చేయకూడదు.

తత్వం చిత్రంలో మీ పాత్ర ఎలా ఉంటుంది?

సాఫ్ట్ కైండ్ ఆఫ్ గర్ల్.. హీరోకు సపోర్ట్‌కు ఉండే పాత్ర. కిల్లర్‌ను అన్వేషణలో హీరోకు సపోర్ట్ చేస్తూ ఉంటే పాజిటివ్‌గా ఉండే పాత్ర నాది

తత్వం సినిమా ఎలా ఉండబోతుంది.

జనరల్‌గా మలయాలంలో ఇలాంటి స్టోరీలు వస్తుంటాయి. తెలుగులో కూడా ఇలాంటి కథతో సినిమా రావడం ఆనందంగా అనిపించింది. బోరింగ్‌గా ఉండదు. ఇదిమర్డర్ మిస్టరీ సస్పెన్స్.. ఎక్కడా ఎలాంటి పాయింటోలు ఉండాలో అవి ఉంటాయి. పర్సనల్‌గా నేను కూడా షై కాబట్టి ఈ సినిమాలో నా పాత్ర హెల్ప్ అయ్యింది. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో కథ కొనసాగుతుంది.

హీరోయిన్ అవ్వాలని ఎందుకు అనుకున్నారు.

చిన్నప్పటి నుంచి నాకు యాక్టింగ్ ఇష్టం. మూడో తరగతిలోనే నేను నటిని అవుతానని మా టీచర్‌కు చెప్పాను. సినిమా, మోడలింగ్ అంటే ఇష్టం. అమ్మ నాన్న కోరిక మేరకు స్టడీస్ కంప్లీట్ అయిన తరువాత సినిమాలోకి అడుగుపెట్టాను. ఇప్పుడు అమ్మ నాన్న సపోర్ట్ ఉంది.యాక్టింగ్ ట్రైనింగ్ మహతి బిక్షు దగ్గర తీసుకున్నాను.

సినిమాల్లోకి వచ్చే ముందు సినిమా ఇండస్ట్రీ గురించి చెప్పిన మాటలు విని భయపడ్డారా?

వచ్చే ముందు భయపడ్డాను. టెన్షన్ పెడ్డాను. అయితే ఏదైనా మనం మేనేజ్ చేస్తూ ఏ ఫీల్డ్‌లోనైనా ఎదగాలి అని అర్థమయింది.. నా విషయంలో అంతా కూలింగ్ గోయింగ్‌లా జరిగింది. బయట అనుకున్నంతా బ్యాడ్ ఏమీ లేదు

హీరో దినేష్ తేజ్ గురించి?

దినేష్ వెరీ సపోర్టింగ్. యాక్షన్ సీక్వెన్సీలో నాకు బాగా సపోర్ట్ చేశారు. ఆయన పాత్ర ఈ సినిమాలో బాగుంటుంది.

దర్శకుడు అర్జున్ కోలా గురించి?

దర్శకుడు అర్జున్ కోలా చాలా సైలెంట్.. ఓ స్టాఫ్టవేర్ జాబ్ చేస్తున్నాడు. మూడు నెలలు లీవ్ తీసుకుని ఈ సినిమా చేశాడని తెలిసి ఆశ్చర్యపోయాను. చాలా క్లారిటి ఉన్న దర్శకుడు

ఈ సినిమాలో ఇంకా హైలైట్‌గా ఏమిటి?

కథ, కథనాలతో పాటు చేతన భరద్వాజ్ సంగీతం ఆర్ఆర్ హైలైట్‌గా ఉంటుంది.

తత్వం టైటిల్‌కు సినిమాలో జస్టిఫికేషన్ ఉంటుందా?

చాలా డిఫరెంట్ టైటిల్. మొదట్లో జనాలకు నచ్చుతుందో లేదో అని అందరం భయపడ్డాను. కానీ అందరి నుంచి మంచి పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ వచ్చింది. టైటిల్‌లాగా సినిమా కూడా ఖచ్చితంగా డిఫరెంట్ గా ఉంది అని అక్టోబర్ 2 తరువాత అందరూ అంటారు.

మీకు ఎలాంట సినిమాలు చేయాలంటే ఇష్టం?

అన్ని తరహా పాత్రలు ముఖ్యంగా లవ్‌స్టోరీస్ చేయాలని ఉంది.నటనకు ఆస్కారమున్న పాత్రలను ఎంపిక చేసుకుంటాను.

మీ తదుపరి చిత్రాలు?

నవంబరులో తమిళ సినిమా ప్రారంభమవుతుంది. తెలుగులో కూడా కొన్ని ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయి.

# హైదరాబాద్‌లో ఎఫ్‌పీటీఏ 65వ జాతీయ వార్షిక సదస్సు

హైదరాబాద్‌లో ఫెడరేషన్ ఆఫ్ పేపర్ ట్రేడర్స్ అసోసియేషన్స్ (ఎఫ్‌పీటీఏ) 65వ జాతీయ వార్షిక సదస్సుకు శ్రీకారం చుట్టారు. బంజారాహిల్స్‌లోని తాజ్ దక్కన్‌లో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అక్టోబర్ 2 నుంచి 5 వరకు నోవాటెల్ హెచ్‌ఐసీసీలో జరిగే ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా వెయ్యి మందికి పైగా పేపర్ వ్యాపారులు, తయారీదారులు, పారిశ్రామిక ప్రముఖులు హాజరుకానున్నారు. పేపర్ పరిశ్రమ అభివృద్ధి, ఎంఎస్‌ఎంఈలకు వర్కింగ్ క్యాపిటల్, నోట్‌బుక్స్‌పై జీఎస్టీ సరళీకరణ, రీసైకిల్డ్ పేపర్ వినియోగం వంటి కీలక అంశాలపై సదస్సులో చర్చించనున్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com